VISALAANDHRA VIJAYAWADA PHONE No. 374

70|5|5

* * * 8 పేజీలు 13 నయాపైసలు రిజిషరు నెం. 302 A

విశాలాంధ్ర పత్రిక

చందా వివరాలు

		ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరం	...	28.00	...	30.00
ఆరు మాసాలు	...	14.00	...	15.00
మూడు మాసాలు	...	7.00	...	7.75
ఒక మాసం	...	2.40	...	2.60

విశాలాంధ్ర

విజయవాడ | 15 9 1963 • ఆదివారం | సంపుటి 13 సంచిక 170


స్త్రీలఅభిమానిత అలంకారమునకు వలయు
బెంగుళూరు
బెనారస్
ధర్మవరం
ఆరణి
కంచి
పట్టుచీరలకు
అజంతా సిల్కు స్టోర్సు
గవర్నరుపేట విజయవాడ 2.

ప్రభుత్వవిధానాలుమారకపోతే త్వరలో దేశవ్యాపితకార్యాచరణ

2లక్షలమంది ప్రదర్శకులు హాజరైనసభలో కమ్యూనిస్టుపార్టీఅధ్యక్షులు శ్రీడాంగేహెచ్చరిక

నవంబరు-డిసెంబరు నెలల్లో పన్నులవ్యతిరేక ఉద్యమం అవసరం కావచ్చునని ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

ప్రభుత్వం తన ప్రజావ్యతిరేక విధానాలు మార్చుకోవాలని కోరేందుకు మేము ఇక్కడికి వచ్చాము. ప్రభుత్వంతో యుద్ధం చేయటానికి రాలేదు. ప్రభుత్వం తన అంతరంగిక విధానాలు మార్చుకోవాలని నోటీసు ఇవ్వడానికే మేము వచ్చాము. నిర్దిష్టమైన ఫలితాలు రాకపోతే, మేము మళ్ళీవస్తాం.

ఇది ప్రారంభం మాత్రమే. నవంబరు డిసెంబరు నెలలనాటికి ఫలితాలు కలుగకపోతే దేశవ్యాపితంగా పన్నులకు, అధికధరలకు వ్యతిరేకంగా, బోనస్ తదితర కోర్కెలకొరకు ఉద్యమం ప్రారంభమవుతుంది. దేశమంతటా సమ్మెలు జరుగుతాయని కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే, మహావిజ్ఞాపన పత్ర సమర్పణకై పార్లమెంటు ఎదుట నేటి సాయంత్రం సమావేశమైన రెండు లక్షలకు పైగా ఉన్న ప్రదర్శకుల నుద్దేశించి ప్రసంగిస్తూ అన్నారు.

వీరుగాక మరొక లక్షమంది ప్రజలు ప్రేక్షకులుగా ఈ బహిరంగ సభ ప్రాంతంలో చేరి ఉన్నారు శ్రీ డాంగే ఒకటిన్నర గంటలకు పైగా ప్రసంగించారు.

శ్రీ డాంగే తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"నేడు జరిగిన ఈ మహాప్రదర్శన కనీవిని ఎరుగనిది. దేశంలో కమ్యూనిస్టు పార్టీ దాదాపు లేకుండా పోయిందని, అది చాలా చిన్నదని, దానికి అనుచర వర్గం లేదని, అది చీలిపోయిందని కొందరు ప్రచారం చేస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీ ఈ దేశానికి సంబంధించినది కాదని కూడా కొందరంటున్నారు. అలాంటి వారంతా వచ్చి ఈ ప్రదర్శనను చూడాలని నేను కోరుతున్నాను.

"ఈ మహా ప్రదర్శనలో అన్ని ప్రాంతాలవారు, అన్ని కులాలవారు, అన్ని రాష్ట్రాలవారు పాల్గొన్నారు. కుల, మత విభేదాలిక్కడ కానరావు. [illegible] తరణలో ప్రజలు సాధించిన ఐక్యత ఇది చిహ్నం. జాతీయ ఐక్యత, అంతర్జాతీయ మైత్రి రెండూ ఈ మహా ప్రవాహంలో ఏకమైనాయి.

"మేము దేశభక్తులం. ప్రపంచ శాంతి [illegible] బలపరుస్తున్నాం. అంతర్జాతీయంగా శాంతి సౌహార్దాల కొరకు కృషి చేస్తున్నాం.

సోవియట్ సాయం

"మేము సోవియట్ యూనియన్ [illegible] హితులమని కొందరు అంటున్నారు. అవును అందులో దాపరికమేమీ లేదు. మన దేశ స్వాతంత్ర్య పోరాట కాలంలో సోవియట్ యూనియన్ తదితర సోషలిస్టు దేశాలు మనకు సాయం చేశాయి. ఈ పునర్నిర్మాణ కాలంలో సోవియట్ యూనియన్ భిలాయిని ఇచ్చింది, [illegible] పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడింది. మనదేశ పారిశ్రామికాభివృద్ధి సామ్రాజ్యవాదులతో తోడ్పడటంలేదు. వారి [illegible] భారతదేశం మార్కెటుగా ఉపయోగపడాలనే సామ్రాజ్యవాదుల కోర్కె.

"సోవియట్ భారతదేశానికి మిత్రదేశం కనుక మన రక్షణ కృషికికూడా సోవియట్ తోడ్పడుతున్నది. చైనా భారతదేశం పట్ల అనుసరిస్తున్న వైఖరి, సోషలిస్టు దేశాలు తీసుకోవలసిన వైఖరి కాదని సోవియట్ భావిస్తున్నదనటానికి ఇది తార్కాణం.

"ఈ మహా ప్రదర్శనను వ్యతిరేకించటానికి కొద్దిమంది ప్రయత్నించారు. వారు పైపేరుగాలను [illegible] పార్లమెంటులో కూడా కొందరు పన్నులను వ్యతిరేకిస్తున్నారు. [illegible] కృష్ణమాచారిగారి రాజీనామాను వారు కోరుతున్నారు. పన్నులను కూడా వారు వ్యతిరేకిస్తున్నట్టు మాకు విజయం.

"వీరితో మాకుగల విభేదాలేమిటో చెపుతాను. కృపలానిప్రధానిగాను, మసానిరక్షణమంత్రిగాను ఉండటం మాకు ఇష్టంలేదు. ఏమంటే వారు దేశాన్ని వెన్వెంటనే అమెరికాకు అమ్మివేస్తారు. దేశ రక్షణ, అరిక పాటవం రెండూ అభివృద్ధి కావాలని మేము కోరుతున్నాం.

ప్రజల ఐక్యత, సంఘీభావం అనే మహాస్రవంతిలో అభివ్యక్తి కోదగినంత [illegible] మేము ముందుకు తీసుకుపోతాం.

దేశంలో వారు [illegible] పొందినా, [illegible] ఉన్నా, సహించము. [illegible] మనమే దీనిని రక్షించు

(మిగతా 2 వ పేజీలో)

విదేశస్థులకు పూరి విగ్రహాల అమ్మకం

భువనేశ్వర్, సెప్టెంబరు 13

ఈమధ్య పూరీ జగన్నాథ దేవాలయం నుండి ఆరు రాతివిగ్రహాలను తీసి [illegible] కలకత్తాలో విదేశీయులకు అమ్మిన విషయం నేడు ఒరిస్సా శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రస్తావనకు వచ్చింది. ఈ విగ్రహాలు మధ్య యుగాల నాటి [illegible] శిల్పానికి చక్కటి నిదర్శనమని వర్ణించబడుతున్నాయి.

అయితే, ఈ విగ్రహాలు జగన్నాథ దేవాలయానికి చెందినవి కావని, పూరీ రాజా శ్రీ [illegible] స్వంత ఆస్తి అని ఒరిస్సా సాంస్కృతిక వ్యవహారాల ఉపమంత్రి శాసనసభలో అన్నారు.

స్వయంవరం



ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి కన్యకై అర్రులు చాస్తున్న వరులు

—శంకర్ వీక్లీ సౌజన్యంతో

హైవేస వర్క్ ఛార్జ్‌డ పనివారి వేతనాలు

పి డబ్ల్యు డి పనివారి జీతాలకు సమానంగా పునర్నిర్ణయం

హైదరాబాదు, సెప్టెంబరు 14

ఆంధ్రప్రదేశ్ హైవేస్‌లో పనిచేస్తున్న వర్క్ ఛార్జ్‌డ్ మజ్దూర్ జీతాల స్కేళ్ళను పునర్నిర్ణయించుతూ ఆంధ్ర మంత్రివర్గం నేడొక నిర్ణయం చేసింది.

ఈనిర్ణయం ప్రకారం వారి వేతనాలు ఇతర పి డబ్ల్యు డి. కార్మికులతో సమానంగా వుంటాయి.

మొత్తం 7000 మంది మజ్దూర్లకు, ఇతర శ్రేణులకు చెందిన 2000 మంది కార్మికులకు ఈ నిర్ణయం వలన లాభం చేకూరుతుంది.

మొత్తం గా 8½ లక్షలు కార్మికులకు అదనంగా లభిస్తాయి.

నికోసియా సమావేశంలో చైనా పరాజయం

నికోసియా, సెప్టెంబరు 13

సైప్రస్ రాజధాని నికోసియాలో నాలుగు రోజులుగా జరిగిన ఆఫ్రో-ఆసియా సంఘీభావ సంస్థ కార్యవర్గ సమావేశం ఈ రోజు ఉదయం సమాప్తమయింది. ప్రస్తుతానికి భారత ప్రాతినిధ్యం ఉన్న అంతర్జాతీయ సంస్థ ఇదొక్కటే. అయినంటే ఈ సంస్థ సమావేశంలో [illegible] ఎత్తుగడల్లో చైనా పరాజయం పొందింది అని పి. టి. ఐ. వార్తాసంస్థ విలేకరి విల్ఫ్రెడ్ లాజరస్ రాస్తున్నారు.

ఆయన ఇలా రాశారు:

ఈ సమావేశం [illegible] జరిగిన మాస్కో ఒప్పందంపై చర్చ సుదీర్ఘంగా సాగింది. [illegible] ప్రతినిధులు [illegible] చైనా వారి వైఖరి [illegible] "[illegible]" [illegible] అంతా సోవియట్ వైఖరి పూర్తిగా బలపరచ ప్రారంభించారు.

ఒక సందర్భంలో చైనా ప్రతినిధి [illegible] మాట్లాడటానికి లేచగానే, [illegible] ఆఫ్రికా దేశాల ప్రతినిధులు "[illegible]" అని అరిచి, [illegible] మాట్లాడకుండా వారిని చేశారు.

భారత దేశం తరఫున పాల్గొన్న అధికార ప్రతినిధి [illegible] మాస్కో ఒడంబడిక పై [illegible] తీర్మానం బలపరి చింది.

మాస్కో ఒడంబడికను "[illegible]" దానిపై సంతకాలు చేసిన ఆఫ్రికా దేశాల ప్రభుత్వాలను "తెలివి తక్కువ [illegible]" అని చైనా ప్రతినిధి పేర్కొనడం ఎంత మాత్రం సరికాదని ఒక ఆఫ్రికా ప్రతినిధి ఖండించారు.

భారత దేశం [illegible] రాజీ తీర్మానానికి కూడా చైనా వారు [illegible] కొన్ని సవరణలు ప్రతిపాదించబోయారు. కానివాటి [illegible]

(మిగతా 7 వ పేజీలో)

భారతరాజధానిలో బ్రహ్మాండమైన అరుణపతాక జైత్రయాత్ర

ఇంతటి అపూర్వమైన ప్రజాప్రదర్శన ఢిల్లీలో ఎన్నడూ జరగలేదని పరిశీలకుల వ్యాఖ్య

[విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి]

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

అరుణపతాకం భారత రాజధానిలో జైత్ర యాత్ర చేసింది. అక్రమ పన్నుల భారానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన దేశ వ్యాపితంగా మూడు నెలలపాటు సాగిన ఉద్యమం చక్కగా ఫలించింది. ఇంతటి బ్రహ్మాండమైన ఊరేగింపు ప్రదర్శనను న్యూఢిల్లీ ఇంతకు ముందెన్నడూ ఎరుగదు. రెండు లక్షల మందికిపైగా ఊరేగింపులో పాల్గొంటే దాదాపు మరోలక్షమంది ఢిల్లీ నగర వీధుల్లో బారు తీరి నిలబడి తిలకించారు అని విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి నిఖిల్ చక్రవర్తి ఢిల్లీ మహాయాత్రను గురించి అభివర్ణించారు.

పార్లమెంటు భవనం ఎదుటగల ఇర్విన్ రోడ్ [illegible] ఏర్పాటు చేయబడిన అరుణ వేదిక పైకి కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే వచ్చి ప్రసంగించేటప్పటికి పార్లమెంటు వీధి [illegible] బ్యాంకు, ఆలిండియా రేడియో భవనం వరకూ లక్షలాది ప్రజలు విస్తరించి ఒక మహాసముద్రంలాగా కనిపించింది. ఇంకా అప్పటికీ కన్నాట్ సర్కస్ నుండి ప్రదర్శకులు వస్తూనే వున్నారు.

"[illegible] కృంగిపోతున్న కామత్, హెచ్. వి. కామత్ లాంటి కమ్యూనిస్టు వ్యతిరేకులు లోక్‌సభలో ఏదో విధ్వంసకర ఎత్తుగడ వేయడానికి ప్రయత్నించారు. కాని వారి ఆశలు అడియాసలయ్యాయి. [illegible] పతాకాలను చేబట్టి నిలబడిన రెండు లక్షలమంది ప్రజలు సభకు వచ్చిన [illegible] కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న అనేకమంది ఉద్యోగులు కూడా వున్నారు.

ప్రదర్శనల రాజకీయ ప్రభావం

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన జరిగిన ఈ చారిత్రాత్మకమైన అరుణ పతాకాల ప్రదర్శనకు గల రాజకీయ ప్రభావం ఎలావుంటుందని ఇటు అధికార [illegible] కూడా తీవ్రంగా చర్చించడం ప్రారంభించారు.

మనదేశ రాజకీయాల్లో కమ్యూనిస్టులకు ఇంక ఎలాంటి ప్రాబల్యం లేకుండా పోయిందని బలంగా ప్రచారం చేస్తున్న అభివృద్ధి నిరోధకులు బ్రహ్మాండమైన సమీకరణ [illegible] మాసి [illegible] కల్లోలం [illegible] ఆశ్చర్యం పొందారు. [illegible] అధ్యక్షుడు [illegible] గొంతు [illegible] పత్రికలతో [illegible] ఉత్సాహం పడ్డారు.

తమ పార్టీ మహత్తరశక్తి రాజధానిలో ప్రదర్శనం కావడం స్వయంగా తమ కండ్లతో వీక్షించిన కమ్యూనిస్టు [illegible] 13 వ తేదీన భారత రాజధానిలో జరిగిన బ్రహ్మాండమైన ప్రదర్శన మన [illegible] ఒక ప్రముఖ ఘట్టంగా చిరకాలం అందరూ జ్ఞాపకం వుంచుకొంటారు.

ఈ ఊరేగింపును చూసిన కొందరు ప్రేక్షకులు కమ్యూనిస్టుపార్టీ శక్తిని చూసి ఆశ్చర్యపడ్డారు. ఊరేగింపు [illegible] రామలీల మైదానంలో వుండగా ముందుభాగం పార్లమెంటు భవనానికి చేరుకున్నది. రామలీలా మైదానంనుండి పార్లమెంటు భవనానికి ఊరేగింపు [illegible] మైళ్లు దూరం వుంది. [illegible] కార్మికులు ఊరేగింపులో [illegible] పాల్గొంటే, [illegible] పరిశీలించు [illegible] తీసుకుంటూ [illegible] నినాదాలు చేసి అప్పటికి [illegible] ఊరేగింపులో [illegible]

దానికి మొదటినుండి [illegible] అధిక [illegible] ఎంత [illegible] నిరసించు [illegible] కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన పార్లమెంటు

(మిగతా 2 వ పేజీలో)

ఆంధ్రలో పలుచోట్ల మహావిజ్ఞాపన సభలు

విజయవాడ, సెప్టెంబరు 13

పార్లమెంటుకు కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు మహావిజ్ఞాపన సమర్పించిన సందర్భంలో నిన్న ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్లప్రదర్శనలు, సభలు జరిగాయి. ధరలను అదుపు చేయడం, పన్నుల తగ్గింపు బ్యాంకుల, విదేశ వ్యాపార జాతీయకరణ మొదలగు యావద్దేశ సమస్యలపైనేగాక స్థానిక సమస్యలకు సంబంధించిన కోర్కెలను కూడా పొందుపరచిన విజ్ఞాపన పత్రాలు కొన్నిచోట్ల స్థానిక అధికారులకు ప్రజా ప్రతినిధులు అందజేశారు.

విజయవాడ పట్టణ కమ్యూనిస్టు సమితి, ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యాన నేటి సాయంత్రం అధిక ధరలను, అనేక పన్నులను, నిర్బంధ పొదుపు పథకానికి నిరసనగా 3 వేల మందితో ఊరేగింపు, అనంతరం [illegible] బహిరంగ సభ జరిగాయి. పార్లమెంటుకు మహావిజ్ఞప్తి పత్రం సమర్పిస్తున్న సందర్భంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు.

ఖమ్మంలో 5000 మంది ప్రజల ప్రదర్శన

ఖమ్మం, సెప్టెంబరు 14

అదనపు శిస్తు [illegible], అత్యవసర పరిస్థితిని [illegible] రద్దు చేయాలని కోరుతూ, ఖమ్మం జిల్లాలోని 130 గ్రామాలలో 40 వేల మంది ప్రజల సంతకాలతో చేసిన విజ్ఞాపన పత్రాలను నిన్న జిల్లా కలెక్టర్ కు శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారి నాయకత్వాన అందజేశారు.

అంతకు ముందు స్థానిక లక్ష్మీటాకీసు నుండి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ మహమ్మద్ రజబ్ అలీ అధ్యక్షతను అనేక గ్రామాలనుండి వచ్చిన 5000 మంది ప్రజలతో గొప్ప సభ జరిగింది.

మధ్యాహ్నం మూడు గంటలకు ఈ ప్రజానీకం "నిర్బంధ పొదుపు రద్దు చేయాలి." "అత్యవసర పరిస్థితి రద్దు కావాలి" "కమ్యూనిస్టు నాయకులను విడుదల చేయాలి" "బంజర్లను పేదలకు పంచాలి" మున్నగు నినాదాలతో ఊరేగింపుగా [illegible] సాగారు. శ్రీ సుందరయ్యగారు ఊరేగింపు అగ్రభాగంలోవుండి నాయకత్వం వహించారు.

తర్వాత వారు కలెక్టర్ బంగళాను చేరుకొన్నారు. అక్కడ శ్రీ సుందరయ్యగారి నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం వెళ్ళి 40 వేల సంతకాలుగల ఆ విజ్ఞాపన పత్రాలను కలెక్టర్ అందజేశారు. నేడు అధిక పన్నుల భారంగా, నిర్బంధ పొదుపు, తదితర ప్రభుత్వ విధానాలవల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను కలెక్టర్ కు ప్రతినిధివర్గం నివేదించింది.

ప్రతినిధివర్గంలో యింకా శ్రీయుతులు కె. ఎల్. నరసింహారావు, ఎం.ఎల్.ఏ., బోడేపూడి వెంకటేశ్వరరావు, మహమ్మద్ రజబ్ అలీ, రాయల వీరయ్య, వాసిరెడ్డి వెంకటపతి, శాఖమూరి సీతారామయ్యగార్లు వున్నారు.

కలెక్టరు ప్రజలవద్దనుండి వచ్చిన ఈ విజ్ఞాపన పత్రాల లోని కోర్కెలను ప్రభుత్వానికి నివేదించుతామన్నారు. తాను వాటి సానుకూలతను [illegible] చేస్తామని అన్నారు.

ఈ సభ జయ జయ ధ్వానాలతో ముగిసింది. (వి. ప.)

గుడివాడలో 8 వేలమందితో సభ

మహావిజ్ఞాపనోద్యమ సందర్భంగా నేడు గుడివాడలో పెద్ద ప్రదర్శనం, బహిరంగ సభ జరిగాయి. అదనపు శిస్తులను తగ్గించాలని బంజర్లను [illegible] 60 గ్రామాలనుండి వచ్చిన [illegible] కలెక్టర్ [illegible] ఊరేగింపు

(మిగతా 7 వ పేజీలో)

వైద్య విద్యార్థి మృతి పట్ల పాట్నాలో సానుభూతి సమ్మె

పాట్నా, సెప్టెంబరు 13

ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం వలన 11వ తేదీన పాట్నా జనరల్ ఆస్పత్రిలో మరణించిన వైద్య విద్యార్థి పట్ల సానుభూతిగా పాట్నా, కళాశాలలకు చెందిన విద్యార్థులు నేడు సమ్మె చేశారు. పాట్నా నగర కళాశాల విద్యార్థులు నిన్నటి నుండి తరగతులకు హాజరు కాలేదు.

ఈ ఘటనపై న్యాయ విచారణ జరపాలని సెప్టెంబరు 16 వ తేదీన ప్రభుత్వం ఒక ప్రకటన చేయనున్నది.

విద్యార్థి మరణంపై న్యాయవిచారణ జరిపించవలసినదిగా [illegible] సమ్మె చేస్తున్న విద్యార్థులు పట్టణం లోని ప్రధాన మార్గాలగుండా ప్రదర్శన జరిపారు.

వైద్య కళాశాల విద్యార్థులు [illegible] కళాశాలలో సమావేశమై విద్యార్థి మరణం పట్ల సంతాపం [illegible]. సభలో ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు కూడా [illegible].

మంత్రి ఎ. సి. సుబ్బారెడ్డి సెప్టెంబరు 11 వ తేదీన విజయవాడ సందర్శించుతారు

ప్రాథమికోపాధ్యాయులకు ఓటింగుహక్కు

లోక్‌సభలో రాజ్యాంగానికి అనధికారబిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

రాష్ట్రశాసన మండలులకు జరిగే ఎన్నికలలో ఓటింగు హక్కును ప్రాథమికోపాధ్యాయులకు కూడా ఇవ్వాలనే అనధికార రాజ్యాంగ సవరణబిల్లును శ్రీ [illegible] నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

సెకండరీ స్కూళ్ల ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ [illegible] ఇప్పుడున్న రాజ్యాంగంలోని 171 వ నిబంధనక్రింద అవకాశం ఉంది.

దొంగ వ్యాపారంపై బంగారు నిబంధనల ప్రభావం

ఏ విధంగా ఉన్నదీ చెప్పడం కష్టమని శ్రీ టి. టి. కె. ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

బంగారం కంట్రోలు నిబంధనలవలన దేశంలోకి దొంగ బంగారం రాక తగ్గినదీ లేనిదీ తెలియచేయడం కష్టమని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు తమ మంత్రిత్వశాఖ పార్లమెంటరీ సలహా సంఘంలో చెప్పినట్లు తెలియుచున్నది. దొంగబంగారం వ్యాపారం అంతా ఎక్కువయ్యే; వుండవచ్చు. ఎందువలననంటే దొంగ వ్యాపారస్తులకు, దొంగ వ్యాపారానికి కొత్తమార్గాలు దొరికాయి.

నేడు జరిగిన కమిటీ సమావేశంలో బంగారు కంట్రోలు, ధరల విధానం, జీవిత బీమా పెట్టుబడులు, పంచవర్ష ప్రణాళికలు [illegible] ఇవ్వడం, [illegible] చర్చించబడ్డాయి.

బంగారు కంట్రోలు నిబంధనలు ఏ విధంగా పని చేస్తున్నది తెలియచేసే నివేదిక అధికారుల కమిటీ [illegible] తయారు చేస్తున్నదని శ్రీ కృష్ణమాచారి తెలియ చేశారు.

ఆ నివేదిక అందిన తర్వాత పెద్దగా మార్పులు అవసరమేమో [illegible] పార్లమెంటులో ఒక ప్రకటన చేయనున్నానని ఆయన అన్నారు.

బంగారు కంట్రోలు నిబంధనల రద్దుచేసే నిర్ణయం కేంద్ర ఎక్సైజ్ అధి

(మిగతా 7 వ పేజీలో)

(మూ లోకం)

"మనమంతా అయితే యాభై ఐదు సంవత్సరాలకే రిటైరు అవాలట, మన మంత్రులు మాత్రం యావజ్జీవితం పదవులలో వుండాలట, ఇదెక్కడి న్యాయమండి ?"

ఫలితాలు లభించేవరకు ఉద్యమం కొనసాగింపు

ఢిల్లీ బహిరంగ సభలో శ్రీ డాంగే ప్రసంగం

(1వ పేజీ తరువాయి)

ఉంటాం. మనమే దీనిని అభివృద్ధి చేసుకుంటాం" అని శ్రీ డాంగే ప్రకటించారు.

డాంగే ప్రసంగం మధ్యలో తరచు ప్రజలు బ్రహ్మాండమైన హర్షధ్వానాలు చేశారు.

శ్రీ డాంగే తన ప్రసంగం కొనసాగిస్తూ ఇలా అన్నారు:

"మనం తటస్థ విధానం విస్మరించాలని కోరటం లేదు, దేశంలో అభివృద్ధి నిరోధక శక్తులు, కుట్రపూరిత శక్తులు పెరగటానికి తోడ్పడుతున్నాయి.

ప్రాంతీయతత్వం మతవిభేదాలవంటి అల్పమైన అడ్డుగోడలను అధిగమించి ప్రజలు ఎలా ఐక్యం కాగలరో ఈ ప్రదర్శన నిరూపిస్తుంది. ప్రజల ఐక్యతే దేశాన్ని పాకిస్థాన్ నుండిగాని, చైనా నుండిగాని రక్షించగలదు. [illegible] పాకిస్థాన్, సోషలిజం, కమ్యూనిజం [illegible] చైనా [illegible] శక్తినంతా వినియోగించి దేశాన్ని రక్షిస్తాం.

"మనలను రక్షించే హేతువుతో ఇతరుల సైనికుల్ని మాత్రం ఇక్కడకు రానివ్వము" అని శ్రీ డాంగే స్పష్టం చేశారు.

మహా విజ్ఞాపనోద్యమ లక్ష్యాలను వివరిస్తూ శ్రీ డాంగే ఇలా అన్నారు:

ప్రభుత్వ విధానంలో మార్పు రావాలని కోరేందుకు మేము ఇక్కడకు వచ్చాం. మేము ఈ మార్పును సాధించి తీరుతాం. అయితే ఈ మార్పు బలప్రయోగం ద్వారా రావాలని మేము కోరటంలేదు. దేశ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంటరి ప్రజాస్వామ్యవ్యవస్థ ఈ మహా ప్రదర్శనను, ఈ మహా అసమ్మతిని గుర్తించాలని కోరుతున్నాను.

"మాలో పెద్ద ఆశావాదులు అనుకున్న దానికంటె కూడా ఈ ప్రదర్శన మించిపోయింది. ఈ ప్రదర్శనకు కావలసిన [illegible] మేము చేయలేకపోయాము. ఎన్నో కష్టాలుపడి, ఇంతదూరం ప్రయాణం చేసి వీరంతా వచ్చారు. వీరందరికి సౌకర్యాలు కల్పించుటలో తోడ్పడిన ఢిల్లీ నగర పౌరుల సంస్థవారికి, ఇతర స్నేహితులకు కృతజ్ఞత తెలియజేస్తున్నాను." అని శ్రీ డాంగే అన్నారు.

ప్ర. సో. పార్టీ వైఖరి

నిన్నటి పార్లమెంటులో ప్ర.సో. పార్టీ సభ్యుడు శ్రీ [illegible] ప్రతిపాదించిన ఒక తీర్మానం విషయమై ప్రస్తావిస్తూ శ్రీ డాంగే ఇలా అన్నారు:

"చైనా వారు ఎర్రజెండాల ఫోటోలు తీసుకున్నందుకు శ్రీ [illegible] తన తీర్మానంలో అభ్యంతరం చెప్పారు. అందులో తప్పేముందో నాకు బోధపడటంలేదు. నెహ్రూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారత ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని చిత్రించటానికి వారీ ఫోటోలను ఉపయోగించుకున్నట్లయితే, చైనావారికి సరియైన సమాధానం మేము ఇవ్వగలము" అని డాంగే అన్నారు.

శ్రీ డాంగే ఇంకా ఇలా అన్నారు: "ఒకకోటి [illegible] సంతకాలు గల పత్రాలను పార్లమెంటుకు సమర్పించాము కాని సంతకాలు చేసిన పత్రాలు ఇంకా మాకు చేరుతూనే ఉన్నాయి!

అణ్వస్త్ర పాక్షిక నిషేధం

నిన్నటి అంతర్జాతీయ పరిస్థితిపై ప్రసంగిస్తూ శ్రీ డాంగే ఇలా అన్నారు:

"అగ్రరాజ్యాలు, విజ్ఞతతో అణ్వస్త్ర పాక్షిక నిషేధ ఒప్పందంపై సంతకాలు చేశాయి. శాంతి స్థాపనలో ఇదొక ముందడుగు. క్యూబాపై అమెరికా దిగ్బంధం విధించినప్పుడు కరిబియన్ ప్రాంతంలో పెద్దసంక్షోభం ఏర్పడ్డది. ఆనాడు సోవియట్ యూనియన్ తీసుకున్న సరైన చర్యలవల్ల ఆ ఉద్రిక్తత తగ్గింది.

"అణ్వస్త్ర పాక్షిక నిషేధ ఒప్పందాన్ని చైనా ఆమోదించకపోవటం విచారకరం ఆందోళనకరం కూడా. ఈ ఒప్పందం ఒక మోసమని చైనా వారంటున్నారు. [illegible] వాతావరణాన్ని విషపూరితం చేస్తున్న అణ్వస్త్ర పరీక్షలను నిషేధించే ఏ చర్యలనైనా చైనా వ్యతిరేకిస్తుందని [illegible] బాధ్యత మనకున్నదని శ్రీ డాంగే సభికులనుద్దేశించి ప్రశ్నించారు.

శ్రీ డాంగే ప్రశ్నకు సమాధానంగా లక్షలాది సభికులు తమ చేతులను పైకెత్తి ఆమోదాన్ని తెలియజేశారు.

"అణ్వస్త్ర పాక్షిక నిషేధ ఒప్పందాన్ని, భారత-చైనా సరిహద్దు వివాదంపై కొలంబో రాజ్యాల ప్రతిపాదనలను కెంటకి ఆమోదించాలని చైనావారికి మనం విజ్ఞప్తి చేస్తున్నాము. భారతదేశంతో సరిహద్దు సమస్యపై ఒప్పందానికి రావాలని వారిని కోరుతున్నాము. ప్రపంచంలో శాంతిని సుస్థిరం చేసే చర్యలను తీసుకోవలసిందిగా వారిని కోరుతున్నాము" అని శ్రీ డాంగే అన్నారు.

తిరిగి అంతరంగిక పరిస్థితులపై మాట్లాడుతూ డాంగే ఇలా అన్నారు:

"దేశం స్వాతంత్ర్యం పొందకముందు, స్వాతంత్ర్యం పొందిన తర్వాత కూడా, పెట్టుబడిదారులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి, కార్మికులు, ప్రజలు ఎన్నో సౌకర్యాలు పొందారు. ఎవరి దయాదాక్షిణ్యాల వల్లనో ఈ సౌకర్యాలు లభించలేదు. ప్రజలు పోరాటాలు చేసి ఈ సౌకర్యాలు సాధించుకున్నారు.

"భారత ప్రజల పురోగతికి సోషలిజమే శరణ్యం. సోషలిజాన్ని కాంగ్రెసు కూడా వాగ్దానం చేసింది. మేము కోరేదల్లా ఆ వాగ్దానాన్ని ఆచరణలో పెట్టమని మాత్రమే.

"మేము ఈమాట అనగానే, చైనా దురాక్రమణ అనే దివ్యాస్త్రాన్ని ఇందుకు పోటీగా ప్రభుత్వం మాపైకి విసురుతుంది.

అందుకే మేమిలా సమాధానం చెబుతున్నాము. 'మేము దేశాన్ని రక్షిస్తాము. తటస్థ విధానాన్ని కాపాడతాము కాని మా జీవన ప్రమాణాలను, పని పరిస్థితులను మాత్రం తగ్గించవద్దు అలా జరగకపోతే మాత్రం మేము ఎదురుతిరిగి పోరాడతాం.'

"మేము ఏ పరిస్థితులలోనూ విదేశీ సేనలను మన దేశంలోకి రానివ్వము. మనం ఇతర దేశాల సహాయం తీసుకోవచ్చు కాని మా సహాయం ద్వారా విదేశీ సేనలు మన దేశంలో తిష్ఠ వేయటానికి అంగీకరించకూడదు. ఈ మధ్య వైమానిక విన్యాసాలు, వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందాలలో ఈ ప్రమాదమున్నది. ఈ ఒప్పందాలలో [illegible] కాని అభివృద్ధినిరోధక శక్తులు ఏ విధంగా చొచ్చుకురాగలవో ఈ ఒప్పందాలు [illegible].

"నెహ్రూ ప్రభుత్వం అనుసరిస్తున్న తటస్థ వైదేశిక నీతి, పార్లమెంటరి విధానమూ, సరైనవని మా అభిప్రాయం. కాని ఇతర విధానాలు మాత్రం సరైనవికావు. ప్రజల కోర్కెలకు వ్యతిరేకంగా నెహ్రూ నిలబడినట్లయితే మేము నెహ్రూను కూడా వ్యతిరేకిస్తాము" అని డాంగే అన్నారు.

దేశరక్షణ కృషి

చైనా దాడి సమయంలో [illegible] కార్మికులు దేశరక్షణకై చేసిన త్యాగాలను విపులంగా తెలియజేసి శ్రీ డాంగే ఇలా అన్నారు:

"తమ పైబడిన ప్రతి బాధ్యతను ప్రజానీకం నెరవేర్చింది. కాని యుద్ధవిరమణ జరిగిన తర్వాత కొన్ని పరిస్థితులు మారినవి. ఆ పరిస్థితులు పెట్టుబడిదారులు అనుకూలంగా తీసుకోసాగారు.

ప్రజల జీవిత పరిస్థితులు [illegible]. దోపిడీ హెచ్చింది. అసమ్మతి బడ్జెటు ప్రతిపాదనలు వచ్చాయి. కాంగ్రెసువారే [illegible] పార్లమెంట్లో పెద్ద పోరాటం. [illegible]

ఇందుకు ప్రధాని నెహ్రూగారు కూడా కొంతవరకు బాధ్యత వహించవలసి ఉంటుంది. ఈ పరిస్థితి సవరించేందుకు, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను మార్చేందుకు మేము మహావిజ్ఞాపనను తలపెట్టాం.

కొందరు "తెలివైనవారు" ఈ మా ప్రయత్నాన్ని మొదట్లో ఎగతాళి చేశారు. కాని క్రమంగా ఈ ఉద్యమ భావం తనపని సాగించింది. కామరాజ్ పథకం వచ్చింది. మంత్రులు ఒక్కొక్కరే పదవులనుంచి కిందికి దొర్లిపోసాగారు.

అంతవరకూ మంచిదే. కాని అది చాలదు. ఇంకా చాలా జరగాలి. ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తి జ్వాలలను, మంత్రులందరూ, పెట్టుబడిదారుల ప్రతినిధులందరూ గమనించాలని మేము కోరుతున్నాము. వారు తమ విధానాలను మార్చుకోవాలి.

'ఆర్థిక మంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి, బంగారం కంట్రోలు ఉత్తర్వును ఉపసంహరించుకోవటం అవసరం. దేశరక్షణ అభివృద్ధి కార్యక్రమాలకు మేము ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తున్నాము." అని శ్రీ డాంగే అన్నారు.

నిన్నటి మహావిజ్ఞాపన కోర్కెలను శ్రీ డాంగే విపులంగా వివరించి ఇలా అన్నారు:

"మేము సూచించిన మార్గాలే తగిన మార్గాలు. పెట్టుబడిదారీ వ్యవస్థకంటే సోషలిస్టు వ్యవస్థ ఉన్నతమైంది.

"[illegible] వైఖరిని మాని, మన దేశంలో అమెరికా [illegible] స్నేహహస్తాలు సిద్ధంగా ఉండవలసి ఉంటుంది అని ఆయన అన్నారు.

డిటెన్యూల విడుదల

"కమ్యూనిస్టు డిటెన్యూలను ప్రభుత్వం విడుదల చేయాలి. లేక విచారణ అయినా జరిపించాలి" అని శ్రీ డాంగే అన్నారు.

రాజకీయ ఖైదీల విడుదల కోర్కెను మహావిజ్ఞాపనలో ఎందుకు చేర్చలేదు అనే అంశంపై మాట్లాడుతూ శ్రీ డాంగే ఇలా అన్నారు:

"మహా విజ్ఞాపనపై సంతకాలు చేసిన వారందరూ కమ్యూనిస్టులు కారు. పన్నుల భారాన్ని వ్యతిరేకించుట మాత్రమే వారు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన్ని ఆమోదించారు.

"రాజకీయ ఖైదీల విడుదల కోర్కెను కూడా వారు అంగీకరిస్తారనుకోవటం పొరపాటు. ఆ కోర్కెను చేర్చుంటే మహావిజ్ఞాపన పత్రం విస్తృతి తగ్గి ఉండేది."

చివరిలో తన ప్రసంగాన్ని ముగిస్తూ శ్రీ డాంగే ఇలా అన్నారు.

మంత్రులు పదవులలో ఉండగా, ఆ మంత్రుల బంధువులు సంపాదించిన ఆస్తులను ప్రభుత్వం జాతీయం చేయాలి. ఆ ధనాన్ని అభివృద్ధిపథకాలకు వినియోగించాలి. మంత్రిపదవుల దుర్వినియోగం వల్లనే ఈ బంధువులు ధనం సంపాదించారు. కనుక ఆ ధనం తిరిగి ప్రభుత్వానికి చేరటం అవసరం. తమ బంధువులు మంత్రులు కానప్పుడు వారెలా ఉన్నారో తిరిగి ఆ స్థితికి వారిని పంపించాలని శ్రీ డాంగే అన్నారు.

సోవియట్, అమెరికాదేశాలు రక్షణ కృషికి చేస్తున్న సాయంలో గల తేడాను వివరిస్తూ శ్రీ డాంగే ఇలా అన్నారు:

"అమెరికావారు తమ పెత్తనం కావాలని నిరంతరం షరతులు పెడతారు, సోవియట్ అందుకు విరుద్ధంగా మనం మనకాళ్ళపై నిలబడేందుకు సాయం చేస్తున్నది. సోవియట్ నిర్మిస్తున్న మిగ్ ఫ్యాక్టరీ ఇందుకో తార్కాణం. ఈ ఫ్యాక్టరీ ఏ రాష్ట్రంలో ఏర్పడాలి అని కాంగ్రెసు నాయకులు దెబ్బలాడుకుంటున్నారు. ఈ రకమైన కీచులాటలు హాస్యాస్పదమైనవి. మన రక్షణకృషికి ఆటంకం కలిగిస్తున్నాయి" అని అన్నారు.

పార్టీసభ్యుల కర్తవ్యం

నిన్నటి కమ్యూనిస్టు పార్టీ సభ్యుల సభలో శ్రీ డాంగే ఇలా అన్నారు: "ఈ రెండు లక్షల మంది ప్రదర్శకులలో అందరూ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు కారని నాకు తెలుసు. [illegible] కమ్యూనిస్టులైతే ఉంటారని [illegible]. కమ్యూనిస్టు పార్టీలో [illegible] సభ్యులుగా చేర్పించాలని పార్టీ సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రదర్శకులు తమ తమ ప్రాంతాలకు వెళ్ళిన తరువాత మహాపథ సందేశాన్ని ప్రజలందరకూ అందించాలి, ఈ పోరాట సాంప్రదాయాన్ని ఇంకా ముందుకు తీసుకుపోవాలని కోరుతున్నాను. [illegible] పార్టీ సభ్యత్వం రెండు లక్షలు అవుతుందని ఆశిస్తున్నాను" అని శ్రీ డాంగే తన ప్రసంగం హర్షధ్వానాల మధ్య ముగించారు.

చట్టబద్ధ ప్రపంచ నిర్మాణానికి మాస్కో ఒప్పందం పునాది

'సెనేట్'కు కెన్నెడీ సందేశం

వాషింగ్టన్, సెప్టెంబరు 12

చట్టబద్ధ ప్రపంచ నిర్మాణానికి అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒప్పందం ప్రధానమైన పునాది అని అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ అమెరికా ఎగువ శాసనసభకు ఒక సందేశం పంపుతూ అన్నారు.

అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒప్పందాన్ని ఆమోదించవలసిందిగా ఆయన ఆ సందేశంలో కోరారు.

వాతావరణంలోనూ, నీటిలో అణ్వస్త్ర పరీక్షలను జరిపే అవకాశం లేనందువల్ల మన పిల్లలు అణుధూళిలేని గాలిని పీల్చగలుగుతారని ఆయన అన్నారు.

ఒప్పందాన్ని ఆమోదించవద్దని రిపబ్లికన్ ప్రతినిధి

క్యూబానుండి తన సైనిక పటాలాలను, ప్రస్థానాలను సోవియట్ ఉపసంహరించుకోకపోతే అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒప్పందాన్ని 'సెనేట్' ఆమోదించరాదని ప్రముఖ రిపబ్లికన్ సెనెటర్ గోల్డ్ వాటర్ కోరారు.

బంగారు కంట్రోలు ఉత్తర్వును రద్దు చేయాలి

ఏలూరు, సెప్టెంబరు 12

బంగారు కంట్రోలు ఉత్తర్వు [illegible] లోక్‌సభలో ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి [illegible] బంగారు కంట్రోలు ఉత్తర్వు స్వర్ణకారుల ఆకలి బాధతోను ఆత్మహత్యలతోను, సత్యాగ్రహాలతోను అమలు జరుగుతూందని, అందుచేత ఈ ఉత్తర్వును రద్దుచేయాలని ఢిల్లీకి [illegible] ఆంధ్ర ప్రదేశ్ బంగారు పనివారల మహాసభ కార్యదర్శి శ్రీ వల్లి సోమశేఖర్ నేడు ఒక ప్రకటన చేశారు.

కాశ్మీర్ సమస్య:

ఐరాస సమావేశంలో చర్చకు రాకపోవచ్చు

న్యూయార్క్ పత్రికా గోష్ఠిలో విజయలక్ష్మి పండిట్ ప్రకటన

న్యూయార్క్, సెప్టెంబరు 13

ఐరాస సర్వప్రతినిధి సమావేశంలో ప్రస్తుతం కాశ్మీర్ సమస్య చర్చకు రాదని తాననుకొంటున్నానని, అయితే అది చర్చకు వస్తే భారతదేశం అందుకు తయారుగా వుందని, ఐరాసలో భారత ప్రతినిధివర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నిన్నిక్కడ అన్నారు.

పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు:

"పాకిస్థాన్‌తో స్నేహ సంబంధాలు పునరుద్ధరించుకోవటంకోసం చేసిన కృషిలో భారతదేశం పాకిస్థాన్ కోర్కెలలో ఒకదాని తరువాత ఒకటి కొంతకు కొంత అంగీకరిస్తూవచ్చాము. ఇక మేము ఏమాత్రమూ వాటిని అంగీకరించలేని దశ వచ్చింది.

ఐరాసలో చైనా సభ్యత్వ సమస్యపై ప్రస్తావిస్తూ, చైనాకు ఐరాసలో స్థానం ఇవ్వటానికి నేటికీ భారతదేశం [illegible], ఈ సమస్యకు భారత, చైనా వివాదానికి ఎటువంటి సంబంధమూ లేదని అన్నారు.

ఇంకా ఇలా అన్నారు:

"మాస్కో అణ్వస్త్ర పరీక్షలపాక్షిక ఒప్పందాన్ని వచ్చే ఐరాస సర్వసభ్య సమావేశం ఆమోదించగలదని, ఈ పరీక్షలను సంపూర్ణంగా నిషేధిస్తూ ఒడంబడిక చేసుకోవాలని ప్రపంచ రాజ్యాలను కోరుతూ తీర్మానించగలదని ఆశిస్తున్నాను.

ఆఫ్రికాఖండాన్ని ఆందోళన పరుస్తున్న సమస్యలను, ముఖ్యంగా అంగోలా తదితర పోర్చుగీసు వలస సమస్యను, దక్షిణాఫ్రికా జాతి వివక్ష సమస్యను ఈ సమావేశం పరిష్కరించగలదని ఆశిస్తున్నాను.

భారత మంత్రివర్గం మార్పులు

భారత మంత్రివర్గంలో ఇటీవల జరిగిన మార్పులు అతివాదం వైపుకు [illegible] ప్రశ్నలు దేనిని [illegible], అమెరికన్లకు గాంధీ తత్వంతో [illegible] కాంగ్రెసు నాయకుల [illegible] నీతికి మంత్రుల రాజీనామా [illegible] అన్నారు.

"[illegible] అతివాద భావాలుగల [illegible] మంత్రివర్గం నుండి [illegible] మంత్రివర్గం కొంత మితవాదం వైపుకే [illegible], మంత్రివర్గంలోను [illegible] అతివాదం [illegible] అని తన వ్యక్తిగత అభిప్రాయమని అన్నారు.

కల్తీమందులు తయారుచేసేవారు ప్రజాశత్రువులు

వారిపై కఠినచర్యతీసుకోవాలని లోక్‌సభలో డిమాండ్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

కల్తీమందులు తయారుచేసేవారిపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలని నేడు లోక్‌సభలో ప్రసంగించిన అన్ని పక్షాలవారు డిమాండ్ చేశారు.

మందులు, అలంకార వస్తువుల సవరణ బిల్లుపై చర్చ సందర్భంలో వారు ఈ డిమాండ్ చేశారు.

[illegible] (కమ్యూ) మాట్లాడుతూ, [illegible] వ్యాపారస్థులను శిక్షించవలసిందేనని, ఎందుకంటే ఆ వస్తువుల కల్తీ [illegible]. అందువల్ల ఆ మందులను తయారుచేసే వారిని తీవ్రంగా శిక్షించాలన్నారు.

శ్రీ యశ్‌పాల్‌సింగ్ (స్వ) మాట్లాడుతూ కల్తీ మందులు తయారుచేసేవారు ప్రజాశత్రువులు, అటువంటివారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

శ్రీ అమర్‌సింగ్ (కాం) ప్రసంగిస్తూ మందుల కల్తీ చేస్తున్నవారిపై శిక్షల్ని ఎక్కువ చేయటానికి తన ఆమోదాన్ని తెలియజేశారు. ఇప్పటివున్న శిక్షలు కల్తీని నిరోధించలేకపోతున్నాయని [illegible] అన్నారు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జి (ఇం), ప్రసంగిస్తూ, అర్హతలేనివారు గ్రామీణ ప్రాంతంలో పెన్సిలిన్, ఆలాంటి యితర మందులను [illegible] మందుల ధరలు ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చూడాలన్నారు.

శ్రీ ముకుంద హుకుంసింగ్, శ్యాంలాల్ శరాఫ్, వాల్మీకి, మహావీర నాయక్, ఓంకార లాల్ బెర్వా గార్లు కూడా చర్చలో పాల్గొన్నారు.

చర్చ పూర్తికాకుండానే [illegible].

[illegible] ఆఫీసుల్లో [illegible] సమావేశం [illegible] ఢిల్లీలో జరిగింది.

దేశ రక్షణ పరిస్థితి

జాతీయ రక్షణ సమితిలో చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

జాతీయ రక్షణ సమితి 9వ సమావేశం ప్రధాని నెహ్రూ అధ్యక్షతన నేటి మధ్యాహ్నం యిక్కడ విజ్ఞాన భవన్‌లో ప్రారంభమైంది.

జూలై 20వ తేదీన జరిగిన సమావేశం తర్వాత పరిస్థితులలో వచ్చిన మార్పులను శ్రీ నెహ్రూ వివరించినట్లు అధికార ప్రకటనద్వారా తెలుస్తోంది.

పాక్షిక అణు పరీక్ష నిషేధ ఒడంబడిక, ఐరాస సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్లు, చైనా [illegible] సంతకాలు [illegible] వివరించారు.

శ్రీ నెహ్రూ పరిస్థితులను వర్ణించిన తరువాత, సైనిక, వైమానిక, [illegible] అధికారులను, నిర్మాణ కార్యక్రమం [illegible] రక్షణ [illegible] తెలియజేశారు.

పాంకేతిక శాఖలలో అర్హులైన పదవులలో [illegible] అన్ని శాఖల్లోను ఉద్యోగులకు సాధారణ [illegible] కృషి [illegible] ప్రధాన అధికారి తెలియజేశారు. [illegible] లేబరు, పాంకేతిక, యితర [illegible] శిక్షణ [illegible] అన్నారు.

అత్యవసర కమిషన్లలో చేర్చుకొనే వయః పరిమితి 30 సంవత్సరాల నుంచి 31 సంవత్సరాలకు తగ్గించాలన్నారు. ఈ నిబంధన 1964 జనవరి 1వ తేదీ నుండి అమలులోకి వస్తుందన్నారు. పాంకేతిక కమిషన్లలో [illegible] నిరాయుధ [illegible] తెలియజేశారు. సైనిక ఆరోగ్య [illegible] ప్రధాన అధికారి తెలియజేశారు.

ఆకాశంలోనూ, భూమిమీద యుద్ధ శిక్షణ [illegible] ప్రధాన అధికారి తెలియజేశారు.

జాతీయ రక్షణ సమితి వచ్చే సమావేశాన్ని ఈ సంవత్సరాంతంలో జరపటానికి నిర్ణయించారు.

సెప్టెంబరు 13 వ విజయవాడలో మహావిజ్ఞాపన ప్రదర్శనలో పాల్గొన్న విశాలాంధ్ర కార్యాలయ సిబ్బంది

ప్రదర్శన విశేషాలు

(1వ పేజీ తరువాయి)

ధరించిన [illegible] ప్రదర్శకుల [illegible] రెండు లక్షల మందిలో స్పష్టంగా వ్యక్తమైంది.

అంతమందిలో [illegible] శ్రీ ఎ. కె. గోపాలన్ ఒక కోటి రెండున్నర లక్షల మంది సంతకాలు చేసిన మహావిజ్ఞాపన పత్రాన్ని లోక్‌సభలో స్పీకర్ కు సమర్పించారు. ఈ మహావిజ్ఞాపన పత్రానికి అండగా రెండు లక్షలమంది ప్రజలు దేశంలోని అన్ని ప్రాంతాలనుండి వచ్చారు, భారత రాజధాని యింతవరకూ ఎన్నడూ ఎరుగనంతటి బ్రహ్మాండమైన ప్రదర్శన జరిగింది. [illegible]

ఊరేగింపు రామలీలా మైదానంనుంచి [illegible] నిదానంగా కదిలి [illegible] చేరటానికి నాలుగు గంటలు పట్టింది. [illegible] ఊరేగింపు ఒక స్థలం నుండి పూర్తిగా కదలటానికి రెండు గంటలకు పైగా పట్టిందంటే ఊరేగింపు ఎంతపొడుగున్నదో ఊహించుకోవచ్చు.

ఒక్కొక్కరి చేతిలో [illegible] అంతా ఎర్రజెండాలమయం [illegible]. [illegible] ఢిల్లీ రామలీలా మైదానానికి [illegible] వాలంటీర్లు దళాలతో [illegible] ఢిల్లీ [illegible] దళాలు రామలీలా మైదానానికి [illegible].

పార్లమెంటు భవనానికి [illegible] కలిసిన పూరేగింపు [illegible] ప్రారంభం [illegible] వేలాది యాత్రికులు రామలీలా మైదానంలో [illegible]. ఉదయం 10 గంటలకు [illegible] మైదానానికి రావడానికి ప్రారంభమైంది. 12 గంటలకల్లా రామలీలా మైదానం ఎర్రజెండాలతో [illegible], [illegible] ఎర్రజెండాలతో [illegible] వాలంటీర్లతో ఒక ఎర్ర సముద్రంలా కనిపించింది. [illegible] అప్పుడే వారు బయలుదేరడం ప్రారంభమైంది.

ఊరేగింపు సరిగా మధ్యాహ్నం ఒంటిగంటకు రామలీలా మైదానం నుండి ప్రారంభమైంది. ఊరేగింపు మొదట కేంద్ర కార్మిక [illegible] కార్యవర్గ సభ్యులు, [illegible] సమితి సభ్యులు నిలబడ్డారు. [illegible] పెద్ద పెద్ద ఎర్రజెండాలు [illegible] నిలబడ్డారు.

వారికి [illegible] ఎర్ర అక్షరాలతో [illegible] ఒక పెద్ద బోర్డు [illegible] "పార్లమెంటుకు [illegible] విజ్ఞాపన" అని వ్రాసి వుంది.

ఊరేగింపు అగ్రభాగంలో ఆంధ్ర యాత్రికులు

[illegible] ఆంధ్ర యాత్రికులు నిలబడ్డారు. దాదాపు 15 లక్షల సంతకాలను సేకరించిన ఆంధ్ర ప్రదేశ్ తరఫున 8500 మందికిపైగా యాత్రికులు [illegible] పంపించింది. ఆంధ్ర యాత్రికులకు [illegible] నాయకత్వం వహించారు. ఆంధ్ర యాత్రికుల ఇరుపక్కల అటు ఇటు [illegible] కూడా పెద్ద పెద్ద ఎర్రజెండాలను పట్టుకొని నడిచారు. ఆంధ్ర దళంలో [illegible] స్త్రీలు [illegible] వున్నారు.

ఊరేగింపులో ఆంధ్ర [illegible] నడిచింది అస్సాం దళం, వారు [illegible] పట్టుకొని నడిచారు. [illegible] "[illegible]" అని వ్రాసి వుంది. ఆ తరువాత నడిచిన [illegible] కాంగ్రెసుపాలనక్రింద ప్రజలుపడుతున్న బాధలను [illegible] కార్టూన్ చిత్రాలను [illegible] నడిచారు. అనంతరం [illegible] గుజరాత్, హిమాచల ప్రదేశ్, కాశ్మీర్ [illegible] రాష్ట్రాలకు చెందిన ప్రదర్శకులు నడిచారు.

ఆ తరువాత నడిచిన కేరళ దళం ఇంగ్లీషు, హిందీ, మళయాళం భాషలలో బ్యానర్లను పట్టుకొని నడిచారు. కేరళ దళం ప్రత్యేకత ఏమంటే ఇతర దళాలవలె [illegible] "కేరళం" అనే మాట [illegible] బ్యానర్ లో వుండగా మధ్యప్రదేశ్ దళానికి శ్రీమతి [illegible] నాయకత్వం వహించారు. ఈ దళంలో కూడా [illegible] స్త్రీలు కూడా వున్నారు. [illegible] మహారాష్ట్ర దళానికి [illegible] నాయకత్వం వహించారు. ఈ దళంలోకూడా స్త్రీలు ఎక్కువగానే వున్నారు. [illegible] ఎ. ఐ. టి. యు. సి. ప్రధాన కార్యాలయం [illegible] నడిచాయి. ఆ తరువాత బీహార్, పంజాబ్ దళాలు నడిచాయి. పంజాబు దళం [illegible] స్త్రీలు [illegible] వున్నారు. [illegible] సంఖ్యలో వున్న పంజాబీ రైతు యువకులు [illegible]. నీలరంగు [illegible] "[illegible]" [illegible] ప్రత్యేకత [illegible].

ప్రదర్శకులు [illegible] చిత్రాలను [illegible] ఊరేగింపులో నడచారు. ఒక చిత్రంలో [illegible] ఒక అంగుళం [illegible] దృశ్యం వుంది.

రాజస్థాన్ దళంలో ఒక [illegible] ప్రదర్శకులకు ఉత్సాహాన్ని [illegible].

ఆ తరువాత తమిళనాడు దళం. ఎ. యస్. [illegible] నడిచింది. ఈ దళంలో యాత్రికులు [illegible] పాల్గొన్నారు. ఆ తరువాత పశ్చిమ బెంగాల్ దళం. [illegible] ఢిల్లీ దళంలో అన్ని దళాల కంటే హెచ్చుగా స్త్రీలు వున్నారు.

"మాదేశాన్ని రక్షించుకొంటాం" [illegible] "[illegible]" [illegible] కాలి [illegible] టాటా, బిర్లాలు [illegible] కొల్లగొడుతున్నారు." "మేమంతా [illegible] పోరాడుతున్నాం."

యాత్రికులు ఊరేగింపులో [illegible] నినాదాల్లో [illegible] ముఖ్యమైనవి.

ఊరేగింపు ఒక మహా ప్రవాహంలా సాగిపోతున్నంతసేపూ రోడ్లకిరుప్రక్కల [illegible] ప్రజలు నిలబడి తిలకించారు. అలా తిలకించిన వారిలో అనేకమంది [illegible] వున్నారు.

రైల్వే డబ్బు 20 లక్షలు కలప కంపెనీకి ధారాదత్తం

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ తనిఖీలో బయటపడిన ఉదంతం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

1951-58 సంవత్సరాల మధ్య రైల్వేల కవసరమైన కలపను సప్లయి చేసే విషయంలో ఒక సంస్థ అదనంగా 21.04 లక్షల రూపాయలు రైల్వే సంస్థనుండి పొందిందని 18వ రైల్వేల పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ తన నివేదికలో తెలియజేసింది.

1951-52 ఆర్థిక సంవత్సరపు ఎకౌంట్సుపై [illegible] కమిటీ తన నివేదికను ఈ నెల పార్లమెంటుకు అందజేసింది.

రైల్వేలకవసరమైన సప్లయి చేసిన కలపను సరిగా పరిశీలన జరపలేదని కమిటీ పేర్కొన్నది.

రైల్వేలకు ప్రత్యేక పోలీసు సిబ్బంది విచారణ జరిపింది, అది ఎంతవరకు లాభదాయకమో పరిశీలించడానికి సప్లయి శాఖ డైరెక్టర్ జనరల్ 3 సంవత్సరాల వ్యవధి తీసుకున్నందుకు కమిటీ విచారం వెలిబుచ్చింది.

రైల్వేల కవసరమైన [illegible] వస్తువులు సప్లయిచేసే సంస్థ [illegible] పరమావధి [illegible] చెప్పింది.

రైల్వే పరిపాలనశాఖకు, కాంట్రాక్టు సంస్థకు మధ్య వుండవలసిన సంబంధాలను గురించి ఒక నిర్దిష్టమైన అవగాహన ఉండాలని అన్నది.

రైల్వే స్థలాలు ఆక్రమించుకొన్న వారిని ఆస్థలాలనుంచి తొలగించడంలో రైల్వేశాఖ విఫలమైనట్లు కమిటీ పేర్కొన్నది. ఢిల్లీలో ఒక సంస్థ రైల్వే స్థలం ఆక్రమించుకొంటే వారిని తొలగించడానికి 20 సంవత్సరాలు పట్టిందని కమిటీ అన్నది.

వివిధ పరిస్థితులలోనూ, వ్యక్తులతోనూ చేసుకున్న ఒప్పందాలు సరిగా అమలు జరగటం లేదన్నది.

రవాణా చార్జీలను వసూలు చేయటం [illegible] ప్రత్యేక సిబ్బంది పని సంతృప్తికరంగా లేదని తెలియజేసింది.

ఒక సంస్థ రైలు రవాణాకవసరమైన కొన్ని వస్తువుల సప్లయి చేస్తానని చెప్పి, అలా చేయకుండా 10 సంవత్సరాలలో 1 లక్ష 63 వేలు తీసినట్లు కమిటీ తెలియజేసింది.

రాష్ట్రాలకు మరో రు. 50 కోట్లు కేంద్ర సహాయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

ప్రణాళిక సంఘం సిఫారసులను అనుసరించి ఈ ఆర్థిక సంవత్సరంలో మరొక రు. 50 కోట్లు రాష్ట్రాలకు సహాయం చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ నిర్ణయించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

వివిధ రాష్ట్రాలకు ఇవ్వవలసిన సహాయం గురించి ఆర్థికశాఖతో సంప్రదించి ప్రణాళికాసంఘం నిర్ణయిస్తుంది.

ఇప్పుడు అదనంగా ఇస్తున్న ఈ 50 కోట్ల రూపాయలను కలుపుకుంటే ఈ సంవత్సరం కేంద్రం రాష్ట్రాలకు ఇస్తున్న సహాయం 450 కోట్లు అవుతుంది. మొత్తం ప్రణాళికాకాలానికి రు. 1,211 కోట్లు సహాయం ఇవ్వవలసి వుంటుంది.

రాష్ట్రాలలో వ్యవసాయం, విద్యుచ్ఛక్తి పథకాలకై ఈ అదనపు సహాయం అందచేయబడుతుంది. వివిధ రాష్ట్రాలలో ఈ మధ్య పర్యటించిన ప్రణాళికా సంఘ వ్యవసాయ బృందం రు. 173 కోట్లు అదనపు కేటాయింపులు కావాలని సిఫారసు చేసింది.

డాక్టర్ రాజారావు స్మారక నిధి

విజయవాడ, సెప్టెంబరు 14

ప్రజానాట్యమండలి సంస్థాపకులుగా ప్రఖ్యాతి వహించిన డాక్టర్ రాజారావుగారి అకాల మరణానికి విచారం వెల్లడిస్తూ జాబులు వ్రాసిన మిత్రులనేకమంది రాజారావుగారి కుటుంబ సహాయార్థ నిధిని ఏర్పాటుచేయాలని కోరారు.

రాజారావుగారి కుటుంబానికి ఎలాంటి ఆర్థిక సోమతు లేదు. డాక్టరుగానూ నటకులుగానూ వారు సంపాదించినదంతా ప్రజాసేవకు, నాట్యకళకు ధారబోశారు. నేడు రాజారావుగారి భార్య, ముగ్గురు కుమారులు, కుమార్తె నిరాధారులుగా వున్నారు. వారి పోషణకు, విద్యాబోధనకు ఏర్పాటుచేయుడం మన కనీస కర్తవ్యం.

ప్రజా నాట్యమండలి సంస్థాపకులుగానూ, నటకులుగానూ రాజారావుగారు చేసిన కళాసేవను, వైద్యులుగా వారు చేసిన ప్రజాసేవను కమ్యూనిస్టుపార్టీలో వారి కృషిని గుర్తించిన మిత్రులు, అభిమానులు సహాయనిధికి విరాళాలిచ్చి తోడ్పడగలరని ఆశించుతున్నాం.

విరాళాలను ఈ క్రింది అడ్రసుకు పంపాలని కోరుతున్నాం. వాటిని పత్రికలో ప్రకటించి, మొత్తాన్ని రాజారావుగారి కుటుంబానికి అందజేయగలమని మనవి చేస్తున్నాం.

అడ్రసు:
తుమ్మల వెంకట్రామయ్య,
కన్వీనర్,
రాజారావు స్మారకనిధి
C/O విశాలాంధ్ర ఆఫీసు
మాచవరం పోస్టు, విజయవాడ-4.

ఇట్లు
సంపాదకవర్గం
"విశాలాంధ్ర"

ప్రణాళికా విధానంలో సమూలమైన మార్పు జరగాలి

కేవలం పేదరికంగురించి వాదోపవాదాలు చాలవు

మన ప్రజల్లో నూటికి అరవైమంది రోజుకు మూడణాలతో జీవిస్తున్నారని, దీనినిబట్టి మనప్రజల్లో అత్యధికభాగం ఎంత పేదరికంలో జీవిస్తున్నది శ్రీ లోహియా లోకసభలో చెప్పారు.

ప్రధాని శ్రీ నందా లోహియా ప్రకటన వాస్తవంకాదనీ, ప్రజలు అంతకు ముందుకన్నా ఎక్కువ ఆదాయంపై బ్రతుకుతున్నారనీ అన్నారు. శ్రీ నందా, ఈ రెండు అంకెలనూ ఖండించనూ లేదు, బలపరచనూ లేదు. ఆయన మాత్రం మరో లెక్క చెప్పారు. దీని ప్రకారం, మన ప్రజల్లో 60 శాతం మంది తలసరి సగటు ఖర్చు రోజుకు ఏడున్నర అణాలు.

కాని, దీనివల్ల నిర్దిష్టంగా ఏదీ తేలదు. సమాజంలో అట్టడుగునవున్న జనం, తమ ప్రాణాన్ని నిలబెట్టుకోవడానికి తాము సంపాదించేదానికన్నా ఎక్కువ సొమ్మును ఖర్చు పెడతారనేది అందరికీ తెలిసిందే. ఈ అలవాటు మూలకంగా, రుణబాధ పెరిగి పోవడమూ, భూమిలేని ప్రజలసంఖ్య పెరగడమూ, పారిశ్రామిక ఉపాధులు తగ్గిపోవడం మొదలగునవి సంభవిస్తున్నాయి.

అయినప్పటికీ, ఈ వివాదంపై వ్యాఖ్యలు సమయానికి వచ్చాయి. వాంతో మనప్రజలదుర్భరదారిద్ర్యం అందరిదృష్టికీ వచ్చింది. అసలు, సరైన ఆహారం లేకపోవడమూ, నిరుద్యోగమూ మనదేశంలో కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే ప్రబలంగానే వున్నది; సామాన్య ప్రజల ఆర్థిక పరిస్థితి దుర్భరంగావుంది.

రెండు పంచవర్ష ప్రణాళికలు పూర్తయినతర్వాత మన ప్రజల్లో అత్యధిక భాగం కాకపోతే, పోనీ ఎక్కువమంది దుస్థితి ఈ విధంగా వున్నపుడు, సామాజిక లక్ష్యాల సాధనవిషయంగురించి తప్పనిసరిగా తీవ్ర పునరాలోచనా, నూతన వైఖరీ అవసరం. అందులోనూ మూడవ ప్రణాళిక మూడవసంవత్సరంలోకి మనం ప్రవేశించి, నాల్గవ ప్రణాళికను తయారు చేస్తున్నదశలో ఇది మరింత అవసరం.

అంటే దీని అర్థం, స్వాతంత్ర్యానంతరం దేశం అభివృద్ధి పొందలేదనేది కాదు. మనదేశం ఉత్పత్తి పెరిగింది, జాతీయాదాయం పెరిగింది; కాని సామాన్య ప్రజల జీవన ప్రమాణంలో ఇప్పటిదాకా జరిగిన అభివృద్ధి జరిపేటంతగా ఈ జాతీయాదాయం పెంపొందలేదు. ప్రణాళికల ఫలితంగా లభించిన లాభాల్లో అధికభాగం మన సమాజంలో ఉన్న కొద్దిమంది ఉన్నత వర్గాలకు దక్కింది. జాతీయాదాయం పంపకం లోగడ అసమానంగా ఉన్నది. ఇప్పుడూ అంతే.

గత ప్రణాళికల దశాబ్ది కాలంలో మన కొన్ని 42 శాతం జాతీయాదాయం పెరుగుదలనూ, 16 శాతం తలసరి ఆదాయం పెరుగుదలనూ సాధించలేదని చెప్పడం సముచితం. 1960-61లో జాతీయాదాయం రు 15 వేల 5 వందల కోట్లకు చేరాలనుకుంటే రు 14 వేల 160 కోట్లకు మాత్రమే లభించింది. ఈ అంచనా ప్రకారం 1950 - 51 నుండి 1959 - 60 సంవత్సరాలమధ్య కాలంలో, జాతీయాదాయం 42.88 శాతం మాత్రమే పెరిగింది. తలసరి ఆదాయం 11.88 శాతం మాత్రమే పెరిగింది.

ఈ పెరుగుదల అయినా, అవకతవకగా జరిగింది. ఈ పెరుగుదల రాష్ట్రరాష్ట్రానికీ మారింది. ఆ తేడాకూడా ఎక్కువగానే వుంది.

అన్నింటికన్నా అత్యంత కీలక ప్రాముఖ్యాంశం ఏమంటే, ఈ తక్కువ జాతీయాదాయంలో 50 శాతాన్ని, మన ప్రజల్లో 1 శాతంగా వున్న అత్యున్నత వర్గాలవారు దక్కించుకున్నారు.

ప్రణాళికాకాల అంచనాలకూ, వాస్తవంగా సాధించిన ఫలితాలకూ మధ్య పెద్ద తేడా కూడా వుంది.

జాతీయాదాయమూ, తలసరి ఆదాయమూ గురించి ప్రస్తుత ధరల ప్రకారం, ప్రాథమిక అంచనాలను బట్టి, 1961-62 సంవత్సరంలో జాతీయాదాయం రు. 14 వేల 630 కోట్లు 1948-49 ధరలనుబట్టి ఆ ఆదాయం రు. 13 వేల 20 కోట్లు. పెరుగుదల 2.1 శాతం మాత్రమే. 1948-49 ధరల ప్రకారం. తలసరి ఆదాయం 1960-61లో రు293.7ఉంటే 61-62లో రు 293.4 కు పడిపోయింది. ప్రణాళికా అంచనా ఏమో, యావత్తు ప్రణాళికా కాలంలో 25 శాతం కావాలని.

ఈ తరుగుదలకు చెప్పిన ఒక కారణం జనాభా పెరుగుదల. 1961లో జనాభా 43 కోట్ల 90 లక్షలకు పెరిగిందని; 1975-76 నాటికి, తలసరి ఆదాయం రెట్టింపవుతుందనీ, జనాభా ఏమో 62 కోట్ల 50 లక్షలవుతుందనీ అంచనా. 1970-71 నాటికి జాతీయాదాయం రెట్టింపవుతుందని అంచనా. ఈఅంచనా గత అంచనామీద [illegible].

కాని, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి ప్రకారం, అనుకున్న కాలం దీర్ఘకాలమైనప్పటికీ, ఆ అంచనా నెరవేరదు.

అందువలన, ద్వితీయ ప్రణాళికపై చర్చ సాగుతున్న సందర్భంగా కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వానికి నివేదించిన విజ్ఞాపనపత్రం ఇలా చెప్పింది.

"...... ప్రణాళికా వైఖరీ ప్రతిపాదనలూ, గ్రామీణ ప్రజల్లో జాతీయాదాయం పంపకం మెరుగుపరుస్తుందనే దానికి హామీ ఇస్తోందని అనుకోవాలి. కాని అవిధమైన అవకాశాల్లో కల్పించను న్నపెంపు, జాతీయాదాయం పంపకం చాల అసమానంగా వుండడం కొనసాగడమేగాక, ఆ అసమానతను మరింత పెంచేటట్టు కల్పిస్తున్నది. ఎక్కువ ఆదాయాలు లభించేవారి ఆదాయం పెరుగుతుంది. అట్టడుగున ఉన్నవారి ఆదాయాలు యథాతథంగా ఉండడమో కొన్ని సందర్భాల్లో చివరకు తరగడమో జరుగుతుంది. ఈ అన్యాయాన్ని ఆరోగ్యకరమైన ఆర్థిక పరిణామాలకు లోబడి తగ్గించడానికైనా, ప్రథమ పంచవర్ష ప్రణాళిక అనుభవాన్ని ద్వితీయ ప్రణాళిక స్వీకరించి ఉండాల్సింది.

"పన్నుల విధానమూ, ద్రవ్యోల్బణం తగ్గింపు, నిరుద్యోగం వంటి అంశాల ఫలితంగా, తగ్గిపోయే జీవన ప్రమాణాల ప్రమాదాలను గురించి మనం చర్చించవలసిఉంది. గ్రామీణ, పట్టణ కామిక ప్రజల ఆదాయాన్ని పెంచే ప్రతిపాదనలు, ఈ ద్వితీయ ప్రణాళికలో ఉండవలసింది. దేశంలో జీవిత ప్రమాణాలను

శ్రీ సాధన ముఖర్జి

పెంచడానికేగాక, గ్రామసీమల్లో ఉత్పాదనను రెట్టింపు చేయడానికి కూడా ఈ చర్య అవసరం.

"ప్రణాళికలో రూపొందించిన ప్రకారం, ఆదాయ అసమానతల తగ్గింపు లక్ష్యం పంచ మాత్రమైన చెప్పిన దాన్ని బట్టి, ద్వితీయ ప్రణాళికలో ఆదాయ వ్యత్యాసాలు తగ్గే ఆస్కారం లేదనేది స్పష్టం సరిగదా, ఆ వ్యత్యాసాలు పెరుగుతాయి."

కమ్యూనిస్టుపార్టీ చేసిన ఈ విమర్శలను ప్రణాళిక కర్తలు గుర్తుపెట్టుకోలేదు. తత్ఫలితంగా జరిగింది, కమ్యూనిస్టు పార్టీ వెలిబుచ్చిన భయాందోళనలన్నీ యథార్థమయ్యాయి.

పేదరికం తీవ్రత

వాస్తవంలో పేదరికం యొక్క తీవ్రతపై ఉన్న కొద్ది సమాచారం ప్రకారం, సామాన్య ప్రజల పరిస్థితులను గురించి సరైన అంచనా వేయడం అసాధ్యం. కాని కొద్దికాలం క్రితం, జాతీయ నమూనా పరిశీలన ప్రకారం, పరిస్థితి ఇదీ:

మన ప్రజల్లో 6 కోట్లమంది రోజుకు [illegible] అణాలతోను, అంతకు తక్కువ సొమ్ముతోనూ జీవించారు.

4 కోట్లమంది, రోజుకు 4 అణాలతోను, అంతకు తక్కువతోనో జీవిస్తున్నారు.

రెండు కోట్లమంది రోజుకు రెండణాలతోనో లేదా అంతకు తక్కువతోనో జీవిస్తున్నారు.

ప్రణాళికాంశాలను గురించి 1961 ఢిల్లీలో జరిగిన సదస్సు నియమించిన కమిటీ యీ విధమైన నిర్ధారణకు వచ్చింది:

జనాభాలో 60 శాతం మంది, నెలకు తలసరి రు 20/లకు తక్కువగా ఖర్చు పెడుతున్నారు

మన జనాభాలో మొదటి పదవవంతు నెలకు రు 9.6, తర్వాతి పదోవంతు మంది నెలకు రు. 12.5; ఆధంగా ఏడో పదవవంతుమంది రు 45.1 ఖర్చు పెడుతున్నారు.

ప్రణాళికయొక్క కొన్ని అంశములను పరిశీలించేందుకు సదస్సు నియమించిన కమిటీ ఈ విధంగా 1962 జూలైలో సిఫారసు చేసింది: 5 మంది గల ప్రతి కుటుంబానికీ (4 మంది పెద్దవాళ్ళ వాదకం యూనిట్లు) 1960-61 ధరల దృష్ట్యా నెలకు రు 100లు తక్కువ కాని విధంగా జాతీయ కనీస ప్రమాణముండాలి. ఈ జాతీయ కనీస ప్రమాణంలో విద్య, ఆరోగ్యమూ ఇంటిఅద్దె వగైరా చేరవు.

1975-76 నాటికి చివరకు ఈ కనీస జాతీయ ప్రమాణాన్ని సాధించినప్పటికీ, అడుగునఉన్న జనాభాలో 20 శాతం మందికి కనీస జాతీయ ప్రమాణంకన్నా తక్కువ ఆదాయం రావడానికి అవకాశముందని ఆ కమిటీ అభిప్రాయపడింది.

పుష్టికర ఆహార సలహా సమితి సిఫారసు చేసిన ఆహార ప్రమాణాన్ని పొందేటందుకు కావలసిన ఆదాయానికి, ఈ కనీస జాతీయ ప్రమాణం ఎంతో తక్కువ. ఆ సమితి సూచన ప్రకారం, సరయిన ఆహారాన్ని పొందడానికి ప్రస్తుత ధరల ప్రకారం తలసరి రు 45 లు కావాలి.

పుష్టికరమైన ఆహారం కోసం, తలసరి ఖర్చు నెలకు రు 35 లు మాత్రమే అవుతుందని అనుకున్నప్పటికీ, ప్రస్తుతం మన జనాభాలో 20 శాతం మాత్రమే అట్టి ఆహారం ఖర్చు భరించగలరని పరిశీలన కమిటీ తేల్చింది. మన ప్రజల్లో సగం మంది "నికృష్ట దారిద్ర్యం"లో జీవిస్తున్నారని వారు తేల్చారు.

"అభివృద్ధిని" గురించి ప్రణాళికా సంఘం అవగాహన యిలా వుంది:

"1975 నాటికి ప్రతి మూడవ [illegible]మైన పేదవాడూ ఈ ప్రమాణాన్ని నిలబెట్టే ఆర్థిక స్థోమతను సాధిస్తే, అప్పుడు జనాభా 62 కోట్ల 50 లక్షలవుతుంది; పై తరగతులకుచెందిన 80 శాతం జనాభా ఆదాయం 1960లో ఉన్న 20 శాతం ఆదాయం అట్లనే నిలబడుతుంది; మొత్తం ఆదాయం సుమారు 28 వేల కోట్లుంటుంది.

"అనగా, 15 సంవత్సరాల్లో జాతీయాదాయం నాలుగురెట్లు పెరుగుతుంది, లేదా యావత్తు కాలంలోనూ సంవత్సరం పెరుగుదలరేటు సుమారు 10 శాతం అవుతుంది. నాలుగు, ఐదు ప్రణాళికా కాలాల్లో సంవత్సరానికి 12 శాతం అవుతుంది. ఈ లక్ష్యాన్ని సాధించడానికిగాను కాలాన్ని మరో 5 సంవత్సరాలు పొడిగించినప్పటికీ (అనగా 1981), 1966-81 మధ్య కాలంలో ఇంకా సంవత్సరానికి పెరుగుదల రేటు 8 శాతం పెరిగితీరవలసి ఉంటుంది."

1961-62 లో జరిగిన 2.1 శాతం పెరుగుదల అటువంటి అవకాశాన్ని సూచిస్తున్నదా? అట్టి అవకాశాన్ని సూచించడంలేదనే చెప్పాలి. అనగా 1981 నాటికి కూడా, మన ప్రజల్లో అత్యధిక సంఖ్యాకులు చాలీ [illegible] గడపాల్సి వుంటుంది.

ఈ పరిస్థితుల దృష్ట్యా, ఒకసారి వెనక్కు తిరిగి, గత శతాబ్దంలో జరిగిన వాస్తవ విషయాలనూ, జరిగిన పొరపాట్లనూ క్షుణ్ణంగా పునఃపరిశీలించడం అవసరం.

మన ప్రజల్లో అత్యధిక భాగం గ్రామసీమల్లో నివసిస్తున్నారనేది అందరికీ తెలిసిందే. దారుణమైన పేదరికం ఈ దేశవాళీ గ్రామీణ జనాభాలో కేంద్రీకృతమైందని అందరికీ తెలిసిందే. పెద్ద పెద్ద నగరాల్లో కన్పించే సమృద్ధి మన దేశ పేదస్థితిని మాపజాలదు. అసలు పరిస్థితి అవగాహన చేసుకోవాలంటే గ్రామీణ ప్రాంతాలే తోడ్పడతాయి.

వ్యవసాయరంగంలో వున్న తక్కువ ఆదాయమూ, అంతకన్నా



కాపరి

చిత్రకారుడు: శ్రీ యం. శంకరరావు

అధికంగా [illegible] ఉద్యోగులూ (వ్యవసాయ కార్మికుల విచారణ సంఘం అంచనా ప్రకారం 1 కోటి 33 లక్షలవుంది) పూర్తి ఉద్యోగం లేనివారు 5 కోట్లమంది ఉండడమూ - ఈ రెండు కారణాలు మన నిక్రుష్ట దారిద్ర్యానికి ప్రధాన హేతువులు.

మనదేశంలో వ్యవసాయ కార్మికుల యొక్క దారుణ స్థితిగతులను గురించి రెండవ వ్యవసాయ కార్మికుల దర్యాప్తు సంఘం వెల్లడి చేసింది. మొదటి వ్యవసాయ కార్మిక దర్యాప్తు సంఘం (1950-51) ఇచ్చిన నివేదిక నాటికీ, రెండవ దర్యాప్తు సంఘం 1956-57 ఇచ్చిన నివేదిక నాటికీ, వ్యవసాయ కార్మికుల స్థితిగతుల అధ్వాన్న పరిస్థితి మరింత అధ్వాన్నతరంగా పెరిగింది. అభివృద్ధికి బదులుగా, తరగని అధ్వాన్న పరిస్థితి మనకెదురవుతుంది.

వ్యవసాయ కార్మికుల్లో సగటు నిరుద్యోగం సంవత్సరంలో 98 రోజులనుండి, 110 కి పెరిగింది.

తాత్కాలిక కార్మికుల సగటు దినవేతనం 12 శాతం తగ్గింది: 1950-51లో 109 న.పై వుంటే 1956-57లో 0-96 న. పైసలు ఉంది. మహిళా కార్మికుల వేతనాలు 14 శాతం (68 న.పై నుండి 59 న.పైకు) తగ్గిపోయాయి. వ్యవసాయకార్మికకుటుంబాల ఋణాలు 45 శాతంనుండి 64 శాతానికి పెరిగాయి; ఒక్కొక్క కుటుంబానికి పేరుకున్న రుణం రు 47 నుండి 88 కి పెరిగింది.

వ్యవసాయ కార్మిక కుటుంబాలయొక్క సగటు సంవత్సర ఆదాయం తాత్కాలిక కార్మికుల విషయంలో రు. 435 నుండి రు 489 కు తగ్గింది. పాలేళ్ళ సగటు ఆదాయం రు 631 నుండి రు 451 లకు తగ్గిపోయింది.

ఆదాయంకన్నా ఖర్చు చాలా హెచ్చి

(మిగతా 6 వ పేజీలో)

చైనాకు సోవియట్ రష్యా ఘనసహాయం

చైనా పారిశ్రామిక రంగానికి వెన్నెముకవంటి రెండువందల పరిశ్రమలకు సోవియట్ తోడ్పాటు

సోషలిస్టు దేశాలలోనూ, నూతన స్వతంత్ర ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా దేశాలకు సోవియట్ యూనియన్ ఆర్థిక, శాస్త్రీయ - సాంకేతిక సహకారాన్ని అందిస్తున్నది. ఈ సహకారంలోగల ఉదాత్త ఉద్దేశ్యాలను న్యూనత పరచడానికి చైనా పత్రికలు గతకొద్ది నెలలనుండి పెద్ద ప్రయత్నం చేస్తున్నాయి. సోవియట్ యూనియన్ చైనాకు ఆర్థిక, శాస్త్రీయ - సాంకేతిక సహాయం చేసింది. తత్ఫలితంగా చైనా జాతీయ ఆర్థిక వ్యవస్థకు అద్భుతమైన ఆర్థిక లాభం చేకూరింది. చైనా నాయకులూ, పత్రికలూ ఈ సత్యాన్ని మరుగుపరచడానికి ఎంతగానో ప్రయత్నిస్తున్నాయి. అవిగాక, సోవియట్ యూనియన్, చైనా ఆర్థిక వ్యవస్థకు ఏదో నష్టం కల్గించిందని కూడా వారు చివరకు ఆరోపిస్తున్నారు. అదే సమయంలో, సోవియట్ యూనియన్ సహాయాన్ని నిరాకరించవలసిందిగా, అంతవరకు చైనా ప్రతినిధులూ, నిపుణులూ ఆసియా దేశాలను పురికొల్పుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆ దేశాలు అలా చేయడం వాటి జాతీయ ప్రయోజనాలకు నష్టకరం.

అసలు వాస్తవం ఏమిటో తెలిసేటందుకై, మేము, చైనాలో చైనా ప్రజలకు తోడ్పడిన కొంతమంది సోవియట్ నిపుణులను వారి అనుభవాలను చెప్పమని కోరాం.

రెండువందల పెద్దపరిశ్రమలు

ఆ సంవత్సరాలలో (1950-60), సోవియట్ యూనియన్ చైనాకు, ఇంచుమించు [illegible] లక్షల టన్నుల ఉక్కు రేకులనూ, [illegible] లక్షల టన్నుల పెట్రోలియం గొట్టాలనూ, కోటి నలభైలక్షల టన్నుల నూనె సరఫరా చేసింది. అదేవిధంగా నూట ఏభైవేల లారీలనూ, 72 వందల ట్రాక్టర్లనూ, 850 వ్యవసాయ యంత్రాలనూ సరఫరా చేసింది. ఈ సరకులనూ, యంత్రాలనూ సరఫరా చేయడం, చైనాలో పారిశ్రామికీకరణ కార్యక్రమాన్ని కొనసాగించడంలో, అపూర్వమైన పెద్దపాత్రను వహించింది. సోవియట్ సాంకేతిక సహాయంతో చైనా ముఖ్యంగా రెండువందల పెద్ద, భారీ పరిశ్రమలను నిర్మించింది. ఈ సంఖ్య సోవియట్ సహాయంతో సోషలిస్టు దేశాలన్నింటికోసమూ నిర్మించిన పారిశ్రామిక సంస్థల మొత్తం సంఖ్యలో ఇంచుమించు సగానికంటె రెండు వంతులు.

కాగితాలూ, విమానాలూ, ట్రాక్టర్లూ, [illegible] యంత్రాలూ, రసాయన పరిశ్రమా, ఎలక్ట్రికల్ ఇంజనీరింగు, భారీఇంజనీరింగు పరిశ్రమలతోసహా, నూతన పెద్ద ఆధునిక పరిశ్రమలను చైనా, సోవియట్ సహాయంతో నిర్మించింది. అన్షాన్, వూహాన్, పావోటో ఉక్కు, ఇనుము కర్మాగారాలు సోవియట్ సహాయంతో నిర్మింపబడ్డాయి. అవి అత్యంత ఆధునికమైన భారీ పరిశ్రమలు. హాయిలంగ్ కాంగ్ ఇనుము కాని ఇతర లోహ పరిశ్రమ, ఫులార్కీలో భారీ ఇంజనీరింగ్ కర్మాగారమూ, చాంగ్ చున్ లో కార్ల పరిశ్రమా, లోయాంగ్లో ట్రాక్టర్ల ఫాక్టరీ, గని పరికరాల కర్మాగారాలూ, హార్బిన్ లో ఎలెక్ట్రిక్ టర్బైన్, బాయిలర్ కర్మాగారాలూ, ఇవన్నీ చైనా పారిశ్రామిక రంగంలో బృహత్తర పరిశ్రమలు. ఇవన్నీ సోవియట్ సహాయంతో ఏర్పడినవి. లాంచోలో సింథటిక్ రబ్బరు కర్మాగారమూ, కిరిన్, తైయువాన్లో నత్రజని ఉత్పత్తిచేసే కర్మాగారమూ వంటి రసాయన పరిశ్రమలు సోవియట్ సహాయంతో ఏర్పడ్డాయి. సోవియట్ సహాయంతో నిర్మింపబడిన వాటిల్లో ఇవి కొన్ని మాత్రమే.

చైనా ఆర్థిక పునర్నిర్మాణానికి సోవియట్ తోడ్పాటును సోవియట్ ఇచ్చిన ఋణాల రూపంలో మాత్రమే అంచనా వేయడం తప్పు. సోవియట్ సాంకేతిక పత్రాలు అందచేసింది, వేలాది సోవియట్ ఇంజనీర్లు, సాంకేతిక నిపుణుల సహాయాన్ని ధనరూపంలో విలువకట్టజాలం.

చైనా నాయకులు దాచాలని ప్రయత్నిస్తున్న విషయం మరొకటి వుంది. సోవియట్ సహాయంతో నిర్మించిన కర్మాగారాలు, 1961లో చైనా మొత్తం విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో ఇంచుమించు 80 శాతం నత్రజని శక్తినీ ఉత్పత్తి చేశాయి; 35 శాతం పెద్ద [illegible] ఇనుమునూ, సుమారు 60 శాతంకన్న ఎక్కువ ఉక్కు రేకులనూ, 40 శాతం రాగినీ ఉత్పత్తి చేశాయి.

చైనాలో పనిచేసిన సాంకేతిక నిపుణులూ, ఇంజనీరూ తమ అనుభవాలను చెప్పారు. వారిలో రష్యన్ సమాఖ్య నీటి పారుదల కమిటీ అధ్యక్షుడు కొన్‌స్టాంటిన్‌కోర్నెవ్ ఇలా చెప్పారు,

30 విద్యుత్కేంద్రాల స్థాపన: సాగుభూమి రెట్టింపు కావడం

"మేము చైనాలో ఐదేండ్లు పనిచేశాము. నీటి వనరులనూ, విద్యుదుత్పత్తినీ అభివృద్ధి చేయడానికి మేము తోడ్పడ్డాం. అందుకు సోవియట్

(మిగతా 8 వ పేజీలో)

> "సామ్రాజ్యవాదమూ, వలస విధానమూ సంకెళ్ళనుండి విముక్తి పొందేటందుకూ, నూతన జీవితాన్ని నిర్మించుకునేందుకూ పోరాడుతున్న ప్రజలందరకూ, సోవియట్ ప్రభుత్వం అవతరించిన తొలిదినాలనుండి, మహామహుడు లెనిన్ మాదేశ నాయకుడుగా ఉన్నప్పటినుండి నేటివరకూ మా ప్రజలు నిస్వార్థపూరితంగా అద్భుతమైన సహాయాన్ని అందజేస్తున్నారు.
>
> "ఇతర దేశాలు తమ ఆర్థిక వ్యవస్థనూ, శాస్త్ర, సాంకేతిక రంగాలనూ అభివృద్ధి చేసుకునేటందుకు ఇంత భారీ ఎత్తున సహాయపడుతూన్న దేశం, చరిత్రలో మరొకటి కానరాదు.
>
> (సోవియట్ కమ్యూనిస్టుపార్టీ, తన పార్టీశాఖలకూ, సంస్థలకూ వ్రాసిన బహిరంగ లేఖనుండి.)

ఊహాన్ వంతెన - ఒకకిలోమీటరు పొడవు, 80 మీ'' ఎత్తు.



ఇంటరైలుమార్గమూ, మమూలు రహదారీ మార్గమూ ఏర్పాటుగల ఈ వంతెన సోవియట్ సహాయంతో నిర్మించారు.

విశాలాంధ్ర

శాస్త్రీయ విజ్ఞానం:

రక్తనాళాలవ్యాధిరాకుండా రక్షించుకునేదెలా?

రక్తనాళాలు మారుకొని పోయే వ్యాధి ఎథిరోస్ క్లిరోసిస్ (ప్రమాదకరమైన గుండెజబ్బులకు ప్రధానకారణాలలో ఒకటి. అందుకని ఆ వ్యాధిని గురించి అందరూ తెలుసుకోవడం అవసరం.

సోవియట్ డాక్టర్లు ఆ వ్యాధిని గురించి ఎంతో పరిశోధన చేశారు. దాన్ని గురించి వారు చెప్పే సిద్ధాంతం వైద్యప్రపంచం అంతటా అంగీకరించబడుతోంది. సోవియట్ వైద్యుల ప్రకారం శరీరంలో, ఆహార పదార్థాన్ని సజీవ పదార్థంగా మార్చే విధానంలో (మెటబాలిజం)లోపంవచ్చినప్పుడే వ్యాధి సంభవిస్తుంది. దాని ఫలితంగా కొలెస్ట్రోల్ అనే ఒక కొవ్వులాంటి పదార్థం, రక్తనాళాల లోపలి వైపున పేరుకుంటుంది. దానిమూలంగా రక్తప్రవాహం నిరోధించబడుతుంది. అప్పుడు అవయవాలకు కావలసిన రక్తం సరఫరా కాదు. గుండె, మెదడుదెబ్బతింటాయి.

కొన్ని ప్రతికూల పరిస్థితులలో శారీరకంగా గాని, మానసికంగా గాని శ్రమ అధికమైనప్పుడు ఆ రక్తనాళాలు పగిలిపోవచ్చు. అప్పుడు ప్రత్యేకించి గుండెలో [illegible] తీవ్రమైన నొప్పి వస్తుంది లేదా మెదడులో హెమరేజి (రక్తస్రావం) రావచ్చు. ఒక్కొక్కప్పుడు కొలెస్ట్రోల్ ముద్దలుగా ఏర్పడి రక్తప్రవాహాన్ని పూర్తిగా అడ్డగించవచ్చు. అప్పుడు శరీరానికి తీవ్రమైన హాని కలుగుతుంది.

నిరోధక చర్యలు

అనేక సంవత్సరాలుగా దానిపై జరిపిన పరిశోధనల ఫలితంగా, ఈ వ్యాధి రాకుండా నిరోధించడానికే కాకుండా వచ్చినా దాని ప్రమాదాన్ని తగ్గించేటందుకు కూడా మార్గాలు లభించాయి.

ఎల్లప్పుడూ కదలకుండా కూర్చునే వారికే ఈ వ్యాధి ఎక్కువగా రావచ్చునని తెలుసుకోబడింది. అందువల్ల, ఎక్కువ శారీరక శ్రమలేని వృత్తి వ్యాపారాలలో వుండేవారు సాధ్యమైనంతకాలం స్వచ్ఛమైన గాలిలోఆటలలోనో తోటపనిలోనో, నడకలోనో పాల్గొంటూ వుండాలి. ఉదయం లేవగానే వ్యాయామం చేయాలి. వ్యాయామం గుండెకండరాలను బలపరుస్తుంది. శరీరంలో, ఆహారాన్ని సజీవ పదార్థంగా మార్చే విధానాన్ని చురుకుచేస్తుంది. ఆ విధంగా రక్తనాళాలలో కొలెస్ట్రోల్ పేరుకోకుండా నిరోధిస్తుంది.

సన్నగావుండే వారికంటె లావుగా వుండే వారికే ఈ ఎథిరోస్ క్లిరోసిస్ అనేవ్యాధి ఎక్కువగా వస్తుంది. ఈ లావును తగ్గించుకోడానికి ఉత్తమ

డా॥ వాసిలియేవ్

మార్గం ఎక్కువ శరీరపరిశ్రమ చేయడమూ ఆహారనియమం పాటించటం. [illegible] ద్రవ పదార్థాలను తక్కువ తీసుకోవాలి. రోజుకు 1½ లీటర్లకంటె ఎక్కువ ద్రవపదార్థాలు తీసుకోకూడదు. ద్రవ పదార్థం అంటే, నీరు, కాఫీ, పాలు, చాయ వగైరా అన్నీ కలిపి. కొవ్వు పదార్థాలు ఎక్కువగా వుండే ఆహార పదార్థాలను - అంటే, గుడ్లు, మాంసం, వెన్న వగైరా - ఖచ్చితంగా తగ్గించాలి. జున్ను, మజ్జిగ, పప్పుకూరలు మంచివి. వీటిలో కొలెస్ట్రోల్ ఏర్పడకుండా నిరోధించే పదార్థాలు ఎక్కువగావున్నాయి.

పండ్లు, కూరగాయలు, ఈ వ్యాధిని రాకుండా చేసే ఆహారాలు, వాటిలో 'సి' విటమిన్ ఎక్కువగా వుంటుంది. అది కొలెస్ట్రోల్ను ఏర్పడనివ్వదు. అందువల్లనే డాక్టర్లు, రోజుకి 1 గ్రాము 'సి' విటమిను చొప్పున 15-20 రోజులు తీసుకోవాలని, రెండు నెలలకోసారి ఇలా తీసుకోవాలని సలహా ఇస్తారు. దానితోపాటు మన నిత్యాహారంలో బి 1, బి 6, బి 12 విటమిను కూడా తగినంతగా వుండేట్లు చూసుకోవాలి.

చికిత్స

సోవియట్ యూనియన్లో ఈ వ్యాధికి, కొవ్వును కరిగించే మెథియోనిన్ లాంటి లిపోట్రాపిక్ పదార్థాలతో వైద్యం చేస్తున్నారు. లినిటోల్, 'డెలిపిన్' అనే రెండింటితో తయారుచేసిన మిశ్రమం ఉపయోగిస్తున్నారు. [illegible] సోవియట్ యూనియన్ వైద్యశాస్త్ర అకాడమీకి చెందిన సంస్థవారు కనిపెట్టారు. పశువుల థైరాయిడ్ (గ్రంథు)నుండి తీసిన థైరాయిడిన్ ఈ వ్యాధికి మంచి మందు.

ఈ వ్యాధికి చాలకాలంగా, అయొడిన్ దానినుండి తయారుచేసిన ఇతర మందులు వాడబడుతున్నాయి. కాని వాటిని జాగ్రత్తగా వాడాలి. లేకపోతే దురదలు, కన్ను ముక్కు నీరుకారడం మొదలైనవి రావచ్చు. నూటికి 5 పాళ్ళు, అయొడిన్ ద్రావణాన్ని వాడడం ఉత్తమం. ఒక గ్లాసు పాలల్లో రెండు మూడు చుక్కలు అయొడిన్ వేసి, రోజుకు రెండుసార్లు ఆహారంతో పాటు తీసుకోవాలి. దాన్ని రోజుకి రెండు మూడు చుక్కల చొప్పున పెంచుకుంటూ 15-20 చుక్కలవరకూ తీసుకోవచ్చు. ఇలా మూడు, నాలుగు వారాలపాటు తీసుకోవాలి. సంవత్సరంలో రెండు మూడు దఫాలు ఇలా చేస్తే చాలు. ఎండాకాలంలోను, [illegible] రోజుల్లోను ఈ వైద్యం చేయడం మంచిది. ఈ ఎథిరోస్ క్లిరోసిస్ అనే వ్యాధిని నిరోధించడానికి ఇదే ముఖ్యసాధనం.

ఈ వ్యాధి వృద్ధాప్యంతో వచ్చేదేమీ కాదు. కాని, అనుభవం వల్ల తెలిసిన దేమంటే, 40 సంవత్సరాల పైబడి, లావుగా వున్నవారు పైసూచనలను అనుసరించడం ద్వారా లాభం పొందుతారు. ఏమైనప్పటికీ, డాక్టరు సలహా తీసుకోవడం మాత్రం చాలా ముఖ్యం. ఏ సందర్భంలో ఏ చికిత్స పొందాలో వారే నిర్ణయించగలరు.

40 ఏళ్ళు పైబడిన వారు వ్యాయామం [illegible] ఒక్కసారిగా [illegible] చేయకూడదు. [illegible] పొగాకుల్లో వుండే నికోటిన్ రక్తనాళాలను ముడుచుకుపోయేటట్లు చేస్తుంది. అందువల్ల అది ఎథిరోస్ క్లిరోసిస్ లాగే ప్రమాదకరం.

దక్షిణ వియత్నాంలో అమెరికా పైశాచికకృత్యాలు

దక్షిణ వియత్నాం ప్రజలపై అమెరికా-డియెమ్ ముఠా 1954 నుండి 1962 వరకూ సాగించిన ఘోర పైశాచికకృత్యాల జాబితా.

—లక్షా [illegible]వేలమందిని పొట్టనబెట్టుకున్నారు.

—బాంబులతో, మరతుపాకుల కాల్పులతో గుర్తైన గాయాలు తగిలినవారి సంఖ్య 7 లక్షల మంది.

ఒక్క 1962 వ సంవత్సరంలో సాగించిన ఘాతుకాలు:

—మొదటి పది నెలల్లో 257 దాడులు.

—విముక్త ప్రాంతాల్లో రసాయనిక విషపదార్థాలను 40 సార్లకుపైగా చల్లి, ఆ స్థలాలతో నష్టం కల్గించారు; ప్రజలెందరో ప్రాణాలకు గురిచేశారు.

దక్షిణ వియత్నాం ప్రజలపై యుద్ధాన్ని తీవ్రతరం చేయడానికి అమెరికా సామ్రాజ్యవాదులు,

—13 వేలమంది "సలహాదారులనూ", సైనికోద్యోగులనూ, 85 వైమానిక ప్రతినిధివర్గాలనూ పంపారు.

పదిహేను కోట్ల డాలర్ల ఖరీదుగల ఆయుధాలనూ, యుద్ధసామగ్రినీ, సంవత్సరం [illegible] కోట్ల డాలర్లను "సహాయంగా" యిచ్చారు.

డియెం సైన్యాన్ని ఈవిధంగా పెంచారు:

—మామూలు సైన్యాన్ని 2 లక్షల 50 వేలకు పెంచారు;

—రక్షణ దళాలను 79 వేలకు పెంచారు;

—పౌరదళాల్లో 66 వేలమందిని చేర్చుకున్నారు.

—ఈసంఖ్య చాలదన్నట్లు 'రిపబ్లిక్కు పాయన యువదళం'లో లక్షా ఇరవైవేలమందిని చేర్చారు.

1962 లో జరిగిన విముక్తి పోరాటం

—దక్షిణ వియత్నాం విముక్తి జాతీయ సంఘటనలో 20 రాజకీయ పార్టీలూ, ప్రజాసంస్థలూ చేరాయి.

—అమెరికా - డియెమ్ ముఠాకు వ్యతిరేకంగా జరిగిన సభల్లోనూ, ప్రదర్శనల్లోనూ 8 కోట్లమంది ప్రజలు పాల్గొన్నారు.

—2334 "వ్యూహ గ్రామాలను" నాశనం చేయడం జరిగింది వాటిల్లో కొన్నింటిని ప్రభుత్వదళాలు పునర్నిర్మించడమూ, గెరిల్లాదళాలు మరల వాటిని ధ్వంసం చేయడమూ, ఈవిధంగా 40 సార్లు జరిగింది.

—డియెం దళాలు మొత్తంమీద 3982 గ్రామాలు [illegible]

—జీవనపరిస్థితులు మెరుగు పరచడానికీ ప్రజాతంత్ర హక్కుల కోసమూ జనాన్ని దోచే పన్ను పద్ధతులకు వ్యతిరేక పోరాటంలో పట్టణ ప్రాంతాల్లో 8 లక్షల 65 వేల 830 మంది కార్మికులు పాల్గొన్నారు.

శ్రీ ఖ్యాంగ్ విన్, తదితర మేధావులపై విధించిన చట్టవిరుద్ధమైన శిక్షలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో 35 వేల 8 వందలమంది విద్యార్థులూ, ఉపాధ్యాయులూ, ప్రొఫెసర్లూ పాల్గొన్నారు.

ఆత్మరక్షణ సాయుధదళాలు 330 మంది అమెరికా సైనికులనూ, సైనికోద్యోగులనూ చంపారు; 41 వేల 217 మంది శత్రుమూకలను చంపడమో, గాయపర్చడమో జరిగింది; వంద సైనికవిమానాలను కూల్చారు; 28 సైనిక శిబిరాలను నాశనంచేశారు; 18 నౌకలను నాశనంచేశారు; 852 వంతెనలనూ, వందలాది సైనిక రోడ్లనూ ధ్వంసంచేశారు.

—డియెమ్ సైన్యంలో 40 వేలమంది ప్రజలపక్షంగా తిరిగిపోయారు.

సోషలిస్టుదేశాల పరస్పర సహకారం ఆవశ్యకత

ప్రచండ వేగంతో పురోగమిస్తున్న ప్రపంచంలో మనం నివసిస్తున్నాం. శాస్త్రరంగంలో శాస్త్రజ్ఞులు అనేక అద్భుత విజయాలను సాధిస్తున్నారు. రెండు సంవత్సరాలక్రితం, ప్రప్రథమంగా యూరీ గగారిన్ భూమ్యాకర్షణశక్తిని తప్పించుకోగల్గాడు. అంతరిక్షయాత్రికులింకా వేగంతో ప్రయాణం చేసే రోజులు వస్తాయి; వారు సూర్యకుటుంబాన్ని దాటి, చివరకు ఇతర నక్షత్ర కుటుంబాలకు ప్రయాణం చేసే రోజులూ వస్తాయి.

సాధ్యమయ్యేటట్టి, సాధ్యం కానట్టి విషయాలను గురించి మనకున్న పాత విశ్వాసాలు తొలగిపోతున్నాయి. మానవుడు అసాధ్యమైన దాన్ని సాధ్యం చేస్తున్నాడు. మానవుడు అట్టి నూతన విజయాలను ఒక్క శాస్త్రరంగంలోనే సాధించడంలేదు. మున్నెన్నడూ లేనంత, అంతకన్నా మరింత స్పష్టంగా మన ఆర్థిక, సామాజిక జీవితంలో మార్పులు చూస్తున్నాం. నవసమాజ నిర్మాతలు, శాస్త్రీయ సోషలిజాన్ని అభ్యున్నతి సాధనకోసం శక్తివంతమైన ఆయుధంగా ఉపయోగిస్తున్నారు.

సోవియట్ యూనియన్ తన మొదటి పంచవర్ష ప్రణాళికను ప్రారంభించినప్పుడు డాక్టర్ క్రామర్ ఇలా ప్రకటించాడు: "పంచవర్ష ప్రణాళికను చివరకు యాభైఏండ్లలో సాధించినా అది అద్భుతమైన విజయమే. అది కేవలం ఊహా ప్రపంచం మాత్రమే" కాని సోవియట్ యూనియన్ సాధించిన ఆర్థికాభివృద్ధి ప్రగతి రేటు, పెట్టుబడిదారీ ఆర్థిక శాస్త్రవేత్తల ఊహకూ, అంచనాకూ అందకుండా పోయింది. వారి కండ్ల ముందు పారిశ్రామికీకరణ కావడానికి దీర్ఘకాలం పట్టిన ఫ్రాన్సు, అమెరికా, జర్మనీ దేశాలున్నాయి. ఉదాహరణకు ఫ్రాన్సు పారిశ్రామిక సంస్థ, డీవెండల్ కంపెనీ 1704 లో ఏర్పడింది. అందువలన, అంతకన్నా స్వల్పకాలంలో అటువంటి పారిశ్రామిక శిఖరాలను చేరుకోవడం మానవుని ఊహాతీతమని బూర్జువావర్గం భావించింది. కాని దీని భావన తప్పని సోవియట్ యూనియన్ రుజువు చేసింది. మొదటి పంచవర్ష ప్రణాళిక చేపట్టిన ముప్పై అయిదు సంవత్సరాల కాలంలో, సోవియట్ యూనియన్ ఒక్క అమెరికా తప్ప, అన్ని పెట్టుబడిదారీ దేశాలనూ అధిగమించింది; ప్రపంచంలో ద్వితీయ స్థానాన్ని సంపాదించింది; మొదటిస్థానంగల అమెరికాను అందుకోవడానికి గట్టిగా కృషి చేస్తున్నది.

సోవియట్ యూనియన్ సాధించిన ఆర్థిక పురోభివృద్ధి రేటు మినహాయింపు అని చాలమంది పెట్టుబడిదారీ ఆర్థికశాస్త్రవేత్తలు యుద్ధానికి ముందు అనేవారు. ఇది తప్పని రుజువైంది. ఇతర సోషలిస్టు దేశాల పురోగతిని చూస్తే ఎక్కువ ఆర్థికాభివృద్ధి రేటు కొత్త సామాజిక వ్యవస్థ సహజమైన లక్షణమని రుజువైంది.

అభివృద్ధి పొందిన పెట్టుబడిదారీ దేశాల్లో కలసి ఉత్పత్తి, పరస్పర ఆర్థిక సహాయ సమితి (సి ఎం ఇ ఏ) సభ్యదేశాల కలసి ఉత్పత్తి ఇంచుమించు సమానం. ఈ ఆర్థిక సహాయ సమితిలో చెప్పుకోదగినంత పారిశ్రామిక శక్తిగల దేశాలైన జెకోస్లావేకియా, తూర్పు జర్మనీ వంటివి ఉండడమే గాక గతంలో వెనుకబడివున్న రుమేనియా, బల్గేరియా వంటి దేశాలూ ఉన్నాయి. ఇవన్ని కూడా, పెట్టుబడిదారీ విధానంతో ఆర్థిక పోటీ వేగాన్ని పెంచుతున్నాయి.

మాస్కోలో జూలై 24, 26 తేదీల్లో జరిగిన సభ్యదేశాల ప్రభుత్వాధిపతుల, కమ్యూనిస్టు పార్టీల యొక్క కేంద్ర కమిటీల ప్రథమ కార్యదర్శుల సమావేశం విడుదల చేసిన ప్రకటన ఇలా తెల్పింది: గత సంవత్సరం ఈ సమితిలో సభ్య సోషలిస్టు దేశాల పారిశ్రామికోత్పత్తి 9 శాతం పెరిగింది, పశ్చిమ యూరపు పెట్టుబడిదారీ దేశాలలో ఉత్పత్తి 4 శాతం మాత్రమే పెరిగింది.

సోషలిస్టు దేశాల్లో ఇంతవేగంగా ఆర్థికాభివృద్ధి జరగడానికి కారణం ఏమిటి? సోషలిస్టు వ్యవస్థలో గల లాభాలమాట అటుంచి, పరస్పర సహాయమన్నది చాల పెద్దపాత్రను వహించింది. ఈ పరస్పర సహాయంలేకుండా ఈ నూతన సోషలిస్టు దేశాలు ప్రస్తుత ఆర్థిక ప్రమాణాలను చేరుకోగల్గివుండేవి కావు.

సోవియట్ సహాయం

ఉదాహరణకు, చైనాలో జరిగే ఉక్కు చుట్టల ఉత్పత్తిలో సగం పైగా ఉత్పత్తి సోవియట్ యూనియన్ సహాయంతో నిర్మించిన కర్మాగారాల్లో అవుతున్నది. పోలెండు ప్రధాన వారపత్రిక 'నోవి డ్రోగి' అనే పత్రికలో వ్యాసం రాస్తూ, యూరపు సోషలిస్టు దేశాల అంతటను [illegible] ఉక్కు, రాగి, విద్యుత్ శక్తి, రసాయనిక ఎరువుల ఉత్పత్తి ఇంచుమించు పూర్తిగానూ, 50 శాతం ఉక్కు చుట్టలూ 80 శాతం ఇనుమూ, [illegible] విద్యుచ్ఛక్తి సోవియట్ సహాయంతో నిర్మించిన కర్మాగారాల్లో ఉత్పత్తి అవుతున్నది. పోలెండులో 30 శాతం విద్యుచ్ఛక్తి, 81 శాతం ముడి ఇనుము, 39 శాతం ఉక్కు, 23 శాతం ఉక్కు చుట్టలూ ఉత్పత్తి అవుతున్నాయి. 42 శాతం విద్యుచ్ఛక్తి, 27 శాతం ముడి ఇనుమూ, 80 శాతం కొలిమి కోక్, 40 శాతం రసాయనిక ఎరువులూ, 7 శాతం ఉక్కు చుట్టలూ, గొట్టాలూ రుమేనియాలో ఉత్పత్తి అవుతున్నాయి.

ఈ లెక్కలూ, ఇంకా ఇతర లెక్కలూ, చైనా కమ్యూనిస్టుపార్టీ ఇటీవల ప్రవేశపెట్టిన "స్వీయశక్తులపై ఆధారపడడం" అనే సిద్ధాంతం తప్పని నిరూపిస్తున్నాయి.

ఈ సిద్ధాంతంపైకి సరైనదిగా కన్పిస్తుంది. ప్రతి ఒక్క దేశంలోనూ సోషలిజాన్ని నిర్మించడం కోసం. అన్నిటికన్నా ఆదేశ కమ్యూనిస్టు పార్టీ, ఆ దేశ ప్రజల కృషి, ఆ యా దేశ కార్మికవర్గం ప్రజలూ, సోషలిస్టు ధ్యేయాన్ని సాధించుకొనుటకు తమ యావచ్ఛక్తులూ వినియోగించకపోతేనూ, దేశంలో లభించే వనరులన్నింటినీ వినియోగించుకొనకపోతేనూ, సోదరదేశాల సహాయంపైన పూర్తిగా ఆధారపడితేనూ ఏ దేశమూ కూడా సోషలిజానికి పునాదులను వేయజాలదు. కాని, "స్వీయశక్తులపై ఆధారపడే" సిద్ధాంతానికి చైనా నాయకత్వం ఇచ్చిన భాష్యాన్ని చెబుతోంది. ప్రతి సోషలిస్టు దేశమూ దేనికదే ఒక ప్రత్యేక విభాగంగా అభివృద్ధిచెంది, స్వయం సంపూర్ణ జాతీయ ఆర్థిక వ్యవస్థను నిర్మించాలని, వాణిజ్యం మేరకు మాత్రమే ఆర్థిక సంబంధాలను పరిమితం చేయాలని చైనా చెప్పేదాని అర్థం.

ఇరినా ట్రోఫిమోవా

తొలిసోషలిస్టుదేశం అనుభవం

ఈ సందర్భంలో, సోషలిస్టుదేశం ఒక్క సోవియట్ యూనియన్ మాత్రమే అయి, కేవలం తన స్వీయశక్తులపైనే ఆధారపడవలసివచ్చిన సంవత్సరాల్లో ఆ దేశ అనుభవం జ్ఞాపకం చేసుకోవటం అవసరం. అప్పుడు సోవియట్ యూనియన్ ఎదుర్కొనవలసిన ఇబ్బందులను గురించి లెనిన్ ఇలా చెప్పారు: "ఒక్క నాగరికత చెందిన దేశం కూడా మాకు సహాయం చేయలేదు, సరికదా, అవన్నీ మాకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయి." సోవియట్ యూనియన్ పెట్టుబడిదారీ దేశాల నుండి లోహాన్ని, యంత్రాలనూ, ట్రాక్టర్లనూ కొనుక్కోవలెను, సోవియట్ ప్రజలు చాల సంవత్సరాలు ఆహార విషయంలో నాడానీ పొదుపుగా వ్యవహరించవలసి వచ్చింది. 1933 లో దేశ భారీ పరిశ్రమల శాఖాధిపతిగా ఉన్న సెర్గో ఆర్జోంకిడ్జ్, దాన్ బొగ్గుగనులను సందర్శించినప్పుడు, చాలినంత తిండి ఎందుకు లేదని కార్మికులు అడిగారు. ఆ ప్రశ్నకు ఆయన జవాబు చెబుతూ, పారిశ్రామిక యంత్రాలనూ, ఉక్కు చుట్టలు కొనుక్కోవడానికి కొంత ధాన్యం అమ్ముకోవలసి వచ్చిందన్నారు. 7 లక్షల టన్నుల ఉక్కు చుట్టల ఖరీదు 7 కోట్ల బంగారపు రూబుల్స్.

అప్పుడు దేశం ఎదుర్కొన్న మరో పెద్ద ఇబ్బంది. తర్ఫీదు పొందిన నిపుణుల కొరత. విదేశ నిపుణుల సాంకేతిక సహాయమూ, వారిని ఉద్యోగులుగా ఉంచి పెట్టుకోవడమూ దేశానికి కోట్ల రూబుల్స్ ఖర్చవుతుంది. మాగ్నిటోగోర్స్క్ ఉక్కు మిల్లునూ, యూరాల్స్ భారీ ఇంజనీరింగు కర్మాగారాన్నీ, ఖార్కోవ్ ట్రాక్టర్ ఫ్యాక్టరీనీ, ఇతర ప్రధాన ప్రాజెక్టులను నిర్మించడానికి ప్రజలు ఎంతో త్యాగం చేయవలసివచ్చింది.

కాని ఇప్పుడంటారా, సోషలిస్టు ప్రపంచ వ్యవస్థ ఏర్పడింది. అటువంటప్పుడు సోవియట్ యూనియన్‌కు స్వీయంగా ఎదురైన ఇబ్బందులన్నింటిని ఈ నూతన సోషలిస్టు దేశాలెదుర్కొనవలసిన అవసరం లేదు. ఆ కష్టాలన్నింటిని అనుభవించటం సోషలిస్టు నిర్మాణం వేగాన్ని మాత్రం భారీగా మందగింపచేస్తుంది.

మాస్కోలో ఇటీవల జరిగిన సోవియట్-హంగరీ మైత్రీ సభలో క్రుశ్చేవ్ మాట్లాడుతూ ఇలా అన్నారు: "ఏకాకిగా సోషలిజం నిర్మించడం ఎంత కష్టమో సోవియట్ ప్రజలకు తెలుసు. సోషలిస్టు విప్లవాన్ని అంతం చేయడానికి చేయవలసిందంతా చేసిన శత్రువుల మధ్య మా దేశం ఉంటూ మాగివున్న సమయంలో మేము 40 సంవత్సరాలు మేం సోషలిజానికి బాట వేసుకుంటూ పోయాం. ఇప్పటి పరిస్థితులు వేరు. ప్రపంచమానవాళిలో మూడవవంతు సోషలిస్టు, కమ్యూనిస్టు బాటను ఎన్నుకున్నది. అందువలన, సోషలిస్టు వ్యవస్థ చట్రంలో అందించిన సహకారం యొక్క లాభాలనూ, అవకాశాలనూ సోషలిస్టు దేశాలు వినియోగించుకోనట్లైతే పోతే, అది నిజంగా విచిత్రమే."

ఈ అవకాశాలు [illegible]. సహాపూర్వకమైన సహాయం ఒక్కటే కొన్ని సందర్భాల్లో ఏదో ఒక దేశానికి విముక్తి మార్గమవుతుంది. క్యూబా ఉదాహరణలు.

పంచదార ఉత్పత్తి, ఎగుమతులపైనా విదేశాలనుండి వచ్చే ఆహారవస్తువులూ, నూనెపైనా క్యూబా ఆధారపడి వుంది. క్యూబా అత్యంత ముఖ్యమైన భాగాలపై దెబ్బ తీయడానికి అమెరికా ఆర్థిక దిగ్బంధనం తలపెట్టింది. క్యూబా పంచదార కొనుగోలును అమెరికా తగ్గించింది, ఆతరువాత పూర్తిగా మానివేసింది; క్యూబాకు ఆహార వస్తువులూ, నూనె లభించకుండ చేయడం ద్వారా అమెరికా క్యూబా దీవిచుట్టూ తన దిగ్బంధాన్ని బలవత్తరం చేస్తోంది.

ఈ సందర్భంలో కాస్ట్రో అన్న మాటలను జ్ఞాపకం చేసుకుందాం: "ఆర్థిక విచ్ఛిత్తి కల్గించడం ద్వారా, మా విప్లవాన్ని అంతమొందించడానికి, సామ్రాజ్యవాదులు ఆ కారణంగా పంచదార కోటాను మార్చడంచాలు."

కాని క్యూబా ప్రజలు ఏకాకులుగా లేరు. వారి స్నేహితులు వారిని గాలికి వదిలిపెట్టలేదు. బలిష్టమైన ఉత్తర అమెరికా గుత్త పెట్టుబడిదారులతో వారు సాగించే పోరాటంలో సోషలిస్టుదేశాల అంతర్జాతీయ సంఘీభావం గురించి వారికి తెలుసు. సోవియట్ యూనియన్ క్యూబా పంచదారను కొన్నది కూడా, పోలెండు, జెకోస్లోవేకియా, హంగరి తదితర సోషలిస్టు దేశాలు క్యూబాకు కావలసిన అవసరాలను చాలా భాగం తీర్చే ఒప్పందాలను చేసుకున్నాయి. పెట్రోలియం నూనె, యంత్రాలూ, ఆహారమూ, బట్టలూ, మందులూ తదితరాలూ క్యూబాకు చేరుతున్నాయి.

క్యూబాకు చేసిన ఈ సోషలిస్టు సహాయాన్ని "పరస్పర లాభదాయకమైన వాణిజ్యమని" ఎవరు చెప్పగలుగుతారు. ఈ నూతన రిపబ్లిక్కు కేవలం క్యూబా వాణిజ్యంపైనే ఆధారపడితే, చాల ఇబ్బందులకు లోనయ్యేది.

సోషలిస్టు దేశాలమధ్య సహకార ఆవశ్యకత

ఏదేశానికాదేశం వేర్వేరుగా, సహాయం లేకుండా తమ ఆర్థిక సమస్యలను పరిష్కరించుకోవడం కష్టం. అటువంటి జటిలమైన సమస్యల్లో, దీర్ఘకాల పారిశ్రామికాభివృద్ధి యూరపు సోషలిస్టు దేశాల్లో చాలావరకు కార్మిక శ్రమ వనరులు అయిపోయాయి. ఆ దేశాల్లో పారిశ్రామిక విస్తరణ మరింతగా జరగడానికి ఎక్కువగా ఉత్పాదకత పెంపొందించడం ద్వారానైనా, ఎక్కువ ఉత్పాదక శక్తి ద్వారా సాధించవలసి వుంది. కాని ఎక్కువ ఉత్పాదకశక్తి అంటే, ఎక్కువ సాంకేతిక ప్రమాణాలూ, యాంత్రీకరణ, స్వయంచాలకతా, భారీ ఉత్పత్తి పద్ధతులూ అన్నమాట. అందువల్ల ఉత్పత్తి నిపుణత, సహకారమూ, సోషలిస్టు దేశాల ఆర్థిక వ్యవస్థల మధ్య సన్నిహిత సంబంధాలూ అవసరం.

జాతిలో వాటికి ఎన్ని వైరుధ్యాలున్నా తీవ్ర పోటీ ఉన్నప్పటికీ, చివరకు పెట్టుబడిదారీ దేశాలు కూడా, తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి శ్రమ విభజన విధానాన్ని చేపడుతున్నాయి. ఒకే లక్ష్యాలూ, ఒకే ప్రయోజనాలు కలిగిన సోషలిస్టు దేశాలు కూడా, ఉత్పత్తి నైపుణ్యమూ, సహకారమూనుండి ఎక్కువ లాభాలను పొందగలవు. పొలిష్ కాంజెటా పత్రిక ఇలా వ్రాసింది: "ఖచ్చితమైన ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థలుగల దేశాలు, పోటీపడే పెట్టుబడిదారీ దేశాలకన్నా, ఎక్కువగా విశ్వం కావడానికి, సహకరించుకోవడానికి అవకాశాలున్నాయి."

సోషలిస్టు శ్రమ విభజనవలన లాభం

పరస్పర ఆర్థిక సహాయ సమితి సోషలిస్టు శ్రమ విభజనలో గత సంవత్సరం ఎక్కువ ప్రగతి సాధించింది. మాస్కోలో ఇటీవల జరిగిన సమావేశంలో సభ్య దేశాలన్ని 1966-70 కాలంలో తమ అభివృద్ధి ప్రణాళికలను సమన్వయం చేయడానికి నిర్ణయించాయి. అంతర్జాతీయ ఉత్పత్తి నైపుణ్యం సహకారములోగల ధోరణులనూ, ముఖ్య సమస్యలను గురించి సమావేశానంతరం వెలువడిన ప్రకటన నొక్కిచెప్పింది. ఇంధనమూ, విద్యుచ్ఛక్తి, ముడి సరుకులు ఈ సంస్థ సభ్యదేశాలకు ఎక్కువగా కావలసివస్తున్నవి; అదే విధంగా రసాయనిక, ఇంజనీరింగు ఎలక్ట్రానిక్సు, తదితర అభ్యుదయకర పరిశ్రమల విస్తరణ అవసరం. ఈ అవసరాలను పూర్తిగా తీర్చడమే ఈ సంస్థ లక్ష్యం.

"సోషలిస్టు నిర్మాణం యొక్క భౌతిక మూలాలూ సోషలిస్టు దేశాల ఉత్పత్తి శక్తులు వేగంగా అభివృద్ధి చెందడమూ, వాటి ప్రజల జీవిత ప్రమాణాలను వేగంగా పెంపొందించడమూ ఇవన్నీ, వాటి జాతీయ ఆర్థిక వ్యవస్థలు క్రమక్రమంగా సన్నిహితంగా ఐక్యం కావడానికి దారితీస్తాయి. "ఈ సమయం జీవితం పూర్తిగా రుజువు పరిచిందని సమావేశానంతరం ప్రకటన నొక్కి చెబుతుంది.

సోషలిస్టు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలపై సిద్ధాంత వివరణ చాల ప్రాముఖ్యం గలది. దేశాలమధ్య సంబంధాలూ, పారిశ్రామికీకరణ, భారీ పరిశ్రమలను ప్రధానంగా విస్తరింపచేయడమూ మొదలగు విషయాలకు సంబంధించిన సూత్రాలను సోవియట్ యూనియన్ ఆచరణలో విస్తరింపచేసి రూపొందించింది. సరిగా అందువల్ల యుద్ధానంతరం సోషలిస మార్గాన్ని చేపట్టిన దేశాలు తీవ్రమైన తప్పులను నివారించుకోగల్గాయి. ఇప్పుడున్న దేశాలు [illegible] దేశాలు చిక్కుల్లో తమను [illegible] కలవని పనిలేదు. సోవియట్ యూనియన్ అనుభవం వాటికి తోడ్పడుతుంది. ఈ అనుభవాన్ని ఆ దేశాలు తమ పరిస్థితులకనుగుణంగా వర్తింపచేసుకుంటున్నాయి.

ఇతరదేశాలు అనేక పథకాల్ని చేబట్టి [illegible] స్వతంత్ర దేశాలు, సోషలిస్టుదేశాలనుండి అభివృద్ధిపొందిన కొత్తరకం సంబంధాలు, ఆ దేశాలు సోషలిజంవైపు పురోగమించడానికి తోడ్పడుతాయి.

(మూ పేజీ - ఆరవ 7)

సామ్రాజ్యవాదవ్యతిరేకపోరాటంలో పెట్టుబడిదారీదేశాల కార్మికవర్గపాత్ర

జాతీయవిముక్తి ఉద్యమమూ, కార్మికవర్గ పోరాటమూ అవిభాజ్యం

ప్రపంచ విప్లవ క్రమంలో అభివృద్ధిచెందిన పెట్టుబడిదారీ దేశాల్లో కార్మికవర్గంసాగించే పోరాటానికి జాతీయవిముక్తి ఉద్యమానికి అవినాభావ సంబంధమున్నది. ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా దేశాలు జరుపుతున్న జాతీయ విముక్తి పోరాటాలే, నేడు ప్రపంచ విప్లవక్రమానికి నిర్ణయాత్మకశక్తి కాని, కార్మికవర్గం కాదని చైనా నాయకులు వాదించడం మార్క్సిజానికి ఏవిధంగా విరుద్ధమో రచయిత ఈ వ్యాసంలో విరూపించారు.

పశ్చిమ యూరపు పెట్టుబడిదారీ దేశాల్లో కార్మికవర్గం సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఏవిధంగా పోరాటాలుకొనసాగిస్తున్నదో, ఇటీవల సమ్మె వెల్లువ ఎలా విస్తరించిందో, ఈ దేశాల కార్మికవర్గం జాతీయ విముక్తి విప్లవ ఉద్యమానికి ఎలా సహాయపడిందో, అప్పుడు ఆ దేశాల్లో కమ్యూనిస్టుపార్టీలెలా పుంజుకుంటున్నవో రచయిత ఈ వ్యాసంలో సోదాహరణంగా నిరూపించారు. —రచన: వి. నెక్రసోవ్

సమాజం ముందడుగు వేయడానికి నిజమైన సమానాభివృద్ధికి, దృఢమైన దీక్షగల, ఉద్ధృతమైన సామ్రాజ్య వ్యతిరేక పోరాటం అవసరం.

అభివృద్ధి చెందిన దేశాల యొక్క కార్మికవర్గం బూర్జువా వర్గానికి వ్యతిరేకంగా పోరాటాన్ని, వెనుకబడిదేశాలు, పీడిత దేశాలూ సాగించే ప్రజాతంత్ర, విప్లవోద్యమాలతో (జాతీయ విముక్తి ఉద్యమాలతో సహా) ఐక్యత చేర్చే సామాజిక విప్లవం తప్ప మరో మార్గం కాదని లెనిన్ వ్రాశారు. అక్టోబరు విప్లవం ఇక ప్రారంభమవుతుండగా, రష్యా విప్లవం యొక్క విదేశాంగ విధానాన్ని గురించి లెనిన్ వ్రాస్తూ, కార్మికవర్గం యొక్క విదేశాంగ విధానం, అభివృద్ధి చెందినదేశాలయొక్క విప్లవకారులతో, సకల సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడే సకల పీడిత ప్రజలతో మైత్రి అని చెప్పారు.

దశాబ్దాల వలసపాలనకు అంతం ఏర్పడిందని రుజువు [illegible] జాతీయ స్వాతంత్ర్యానికీ, జాతీయ విముక్తి, మానవజాతి అభ్యుదయం కోసం, సాగించే పోరాటం విశ్వవ్యాప్తమై, సకల సామ్రాజ్య వ్యతిరేకశక్తుల సహకారంతో నడవవలసిన ఆవశ్యకతను తెలియజేసింది. 1960 కమ్యూనిస్టుపార్టీల ప్రకటన ఈ అంశాన్ని నొక్కిచెప్పింది.

కార్మికవర్గపాత్రపై చైనాతప్పు అవగాహన

చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులు, తమ లేఖలో "సాధారణ విధానం" అన్న పేరుతో, ఈ దేశాల యొక్క ప్రజాస్వామ్య దృక్పథంతో భిన్నమైన వైఖరిని కమ్యూనిస్టు ఉద్యమంలో ముందుంచుతున్నారు. మన నేటి కాలంలో సోషలిస్టు వ్యవస్థ నాయకత్వ పాత్రను చైనా నాయకులు మాటల్లో మాత్రమే గుర్తిస్తున్నారు. సోషలిజానికి పెట్టుబడిదారీ విధానానికి మధ్యగల వైరుధ్యాలను, ప్రాధాన్యతగల వైరుధ్యాలుగా మాటల్లో గుర్తిస్తున్నారు. మరోవైపు, ఆచరణలో మాత్రం వారు సోషలిస్టు ప్రపంచవ్యవస్థ, రెండు వ్యవస్థల మధ్య గల వైరుధ్యాల ప్రాధాన్యతను తక్కువ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. చైనాపార్టీ నాయకులు తమ జూన్ 14 లేఖలో ఈ విధంగా చెప్పారు:

"ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా దేశాల ప్రజల, పీడిత దేశాల విప్లవ పోరాటాన్ని బలపరచడం," అనునది కాలంలో ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంయొక్క మౌలిక కర్తవ్యం; ఎందుకంటే, మొత్తంగా ప్రపంచ కార్మికవర్గంయొక్క కమ్యూనిస్టు ఈ పోరాటం నిర్ణయాత్మకమైంది.

జాతీయ స్వాతంత్ర్యం కోసం పోరాడే ప్రజలకు సర్వత్రా ముమ్మరంగా సహాయాన్నందించడం ప్రపంచ కార్మికవర్గోద్యమానికి, సకల దేశాల కమ్యూనిస్టుపార్టీలకూ, సోషలిస్టు దేశాలకూ ఎనలేని బాధ్యత.

కాని, జాతీయ విముక్తి ఉద్యమం సర్వోన్నతమని "విప్లవ కార్మికవర్గ శక్తి" అని పట్టించుకోకుండా, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ "సాధారణ విధానాన్ని" ఈ ఒక్క కర్తవ్యానికే వారు కుదింపచేస్తున్నారు. అలా చేయడమంటే అర్థం, అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల్లో కార్మికవర్గానికి, జాతీయ విముక్తికోసం పోరాటంలో పాల్గొనే ప్రజలకూ మధ్య గల వారధిని [illegible] సకల సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తుల ఐక్య సంఘటనను చీల్చాలన్న ఆశయాన్నే అది కలిగివుంది. అయినా పెట్టుబడిదారీ దేశాల్లో [illegible] మాత్రమే. సోషలిస్టు విప్లవ లక్ష్యం పట్ల కార్మికులు గుర్తించిన ఏ ఒక్క లెనినిస్టు ఈ విధానాన్ని అనుసరించజాలడు.

చైనా నాయకులు దీని అంగీకరించినా, అంగీకరించకపోయినా, ఆధునిక కాలంలో, కార్మికవర్గమే అత్యంత దృఢమైన విప్లవవర్గం. సోషలిస్టు వ్యవస్థ నిర్మాతగా ఉన్న కార్మికవర్గంయొక్క చారిత్రక పాత్ర ప్రపంచ ప్రాధాన్యత కలిగి ఉన్నది. మార్క్సిజంలో దానిని ప్రధాన విషయంగా లెనిన్ పరిగణించిన సంగతి మనందరికీ తెలుసు.

కార్మికవర్గంసంఖ్య పెరుగుదల - దాని ప్రాధాన్యత

కార్మికవర్గంయొక్క సంఖ్య క్రమంగా పెరుగుతోంది. అదేవిధంగా, సమాజం జీవితంలో కార్మికవర్గపాత్ర పెంపొందుతోంది. కమ్యూనిస్టు మానిఫెస్టో 19 వ శతాబ్దం మధ్యకాలంలో ప్రచురించబడింది. ఆకాలంలో, పారిశ్రామిక కార్మికవర్గం కోటికి మించలేదు. నేడు శ్రామిక సైన్యంలో సుమారు 50 కోట్ల మంది ఫ్యాక్టరీ, ఆఫీసు సిబ్బంది ఉంది. ఇప్పుడు ఇంచుమించు అన్ని దేశాల్లోనూ, కార్మికవర్గం ఉన్నది. ప్రస్తుతం అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల్లో, కార్మికవర్గ సంఖ్య 16 కోట్లుంది. ఈ సంఖ్య మొత్తం సోషలిస్టేతర ప్రపంచంలోనూ గల మొత్తం ఫ్యాక్టరీ, ఆఫీసు సిబ్బందిలో సగానికి పైగా వుంది. పశ్చిమ యూరపులో 9 కోట్ల మంది పారిశ్రామిక, ఆఫీసు సిబ్బంది ఉంది. కార్మికవర్గం కేంద్రీకృతమై ఉన్న ప్రాంతం ఇదీ: అమెరికా, కెనడా దేశాల్లో 6 కోట్లు పైచిలుకున్నారు; జపానులో 2 కోట్ల పైచిలుకున్నారు. కార్మికవర్గం కేంద్రీకృతమై ఉన్నది ప్రధాన పెట్టుబడిదారీ దేశాల్లో. గుత్త పెట్టుబడిదార్లు ఈ వర్గాన్ని ప్రత్యక్షంగా దోపిడీ చేస్తున్నారు. ఈ కార్మికవర్గానికి ఉన్నత ప్రమాణంలో ఐక్యత ఉంది, సాహస సాంప్రదాయాలున్నాయి; పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా సాగించిన పోరాటంలో తన వర్గ సంస్థల ద్వారా కావలసినంత అనుభవమున్నది.

పెట్టుబడిదారీ దేశాల్లో ప్రస్తుతం వర్గపోరాటం పెంపొందడానికి అవకాశమున్నది. "సామ్రాజ్యవాదం" రాను రాను మరింత స్పష్టంగా కానవస్తున్నది. పెట్టుబడిదారీ ప్రపంచంలో పెను సమ్మెలు, రాజకీయ పోరాటాలు జరిగే అవకాశం స్పష్టంగా కానవస్తున్నది.

సమ్మె వెల్లువ

పెట్టుబడిదారీ దేశాల్లో ఆర్థిక సంక్షోభం [illegible] కార్మిక ప్రజా సమూహం యొక్క ఉత్సాహం పెంపొందుతోంది. ఈ వాస్తవం స్పష్టంగా పెట్టుబడిదారీ ప్రపంచంలో [illegible] వాస్తవం ఇప్పటికే పోవడమే అందుకు కారణం. సమ్మెల సంఖ్య నిర్విరామంగా పెరుగుతున్నది. 1958 లో పెట్టుబడిదారీ ప్రపంచంలో 2 కోట్ల 10 లక్షల మంది సమ్మెచేశారు. 59 లో 3 కోట్ల 70 లక్షలూ 1961 నాటికి 6 కోట్లమంది సమ్మెచేశారు. 1963 ముందటి సంవత్సరంలో తీవ్రమైన సమ్మె పోరాటాలు జరిగాయి. బెల్జియం కార్మికుల సాధారణ సమ్మె, ఇటలీలో 10 లక్షల మెటలు కార్మికులు 8 నెలలపాటు చేసిన సమ్మె, 40 రోజులుసాగిన ఫ్రెంచిగని కార్మికుల సమ్మె, పశ్చిమ జర్మనీ లోహకార్మికుల సమ్మె, బ్రిటిషు కార్మికుల ఉత్సాహపూరితమైన కార్యకలాపాలూ, జపాను, కెనడా, అమెరికా, [illegible] కార్మికుల సమ్మెలూ ముందుకుసాగుతున్నాయి. ఇవన్నీ కార్మికవర్గం ఇటీవల కాలంలో భారీఎత్తున సాగించిన సాహస పోరాటాలు చరిత్రలో లిఖించబడినాయి.

అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల కార్మికవర్గం యొక్క తరగని విప్లవశక్తిని ఇటీవల జరిగిన సమ్మెలు ఖచ్చితంగా నిరూపిస్తున్నాయి. మెరుగైన పని పరిస్థితులూ, ఎక్కువ వేతనాలూ, తక్కువ పని గంటలూ—ఇవి వారి ప్రత్యక్ష ఆర్థిక డిమాండులు. ఈ డిమాండుల్లో గల ప్రాధాన్యత ఏమిటి?

సమ్మెలు, ఆర్థిక కోర్కెలతో ప్రారంభమై, తప్పనిసరిగా మన కాలంలో రాజకీయ స్వభావాన్ని పొందుతున్నాయి.

సామ్రాజ్యవాద బూర్జువా వర్గం తన ప్రతిఘటనను రాను రాను ఎక్కువ చేస్తున్నది. కార్మికవర్గం, తన పోరాటంలో ఈ ప్రతిఘటనను విరోధిస్తూండడమే గాక, పెట్టుబడిదారీ విధానాన్ని కూల్చివేయవలసిన కర్తవ్యాన్ని రాను రాను స్పష్టంగా గుర్తిస్తున్నది. ప్రభుత్వ గుత్త పెట్టుబడులు వేగంగా పెరిగిన ఫలితంగా, కార్మికవర్గం సామ్రాజ్యవాద ప్రభుత్వంతో అంతకంతకు ముఖాముఖంగా ఘర్షణ పడుతూ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో ప్రవేశిస్తుంది. ఫ్రెంచి గని కార్మికులు విజయం సాధించినట్లుగా, కార్మికవర్గం విజయం సాధిస్తుంది.

కార్మిక ప్రజల పోరాటమూ - దాని ప్రాధాన్యమూ

శాంతి, నిరాయుధీకరణల కోసం, కార్మిక ప్రజలు సాగిస్తున్న పోరాటం యొక్క ప్రత్యక్ష ఫలితంగా, మన కాలంలో అనేక సమ్మెలు జరగడమూ, వాటి సంఖ్య క్రమంగా పెరగడమూ మనకు కన్పిస్తుంది. కరేబియన్ సంక్షోభంలో క్యూబా ప్రజలపట్ల సంఘీభావ సూచకంగా జరిగిన సమ్మెలు ఈ వాస్తవాన్ని స్పష్టంగా నిరూపిస్తున్నాయి. ప్రజల ప్రజాతంత్ర హక్కుల సంరక్షణ, విస్తరణకోసమూ, ఫాసిజమూ, అభివృద్ధి నిరోధకశక్తులకు వ్యతిరేకంగానూ, వలస విధానానికి వ్యతిరేకంగా పోరాడే ప్రజలపట్ల సంఘీభావ సూచకంగానూ, కార్మికవర్గం సమ్మెలు చేస్తున్నది. ఇటీవల, అటువంటి కార్యకలాపాలు, విజయవంతమైన పోరాటం సాధ్యమయ్యేటట్లు చేస్తున్నాయి. ఉదాహరణకు 1960 వేసవిలో ఇటలీ శ్రామికజనాళి భారీఎత్తున సాగించిన కార్యకలాపాలు, ఫాసిస్టు-అనుకూల టాంబ్రోనీ ప్రభుత్వం పతనానికి దారితీశాయి. దాని స్థానంలో "అతివాదం వైపు మొగ్గు మధ్యేరకమైన ప్రభుత్వం" అయిన ఫాన్ఫానీ ప్రభుత్వం ఏర్పడింది. ఆ తర్వాత 3 సంవత్సరాలకు 1963 లో గ్రీసులో గ్రీసు శ్రామిక ప్రజానీకం సాగించిన ఉద్యమ ఫలితంగా అభివృద్ధి నిరోధక కారమాన్లిస్ ప్రభుత్వం తొలగిపోవలసి వచ్చింది; కొత్త పార్లమెంటు ఎన్నికలకు పాలకవర్గాలు ఆమోదించవలసి వచ్చింది. స్పెయిన్ కార్మికవర్గం గత సంవత్సరం సాగించిన సమ్మెల ఫలితంగా, శాంతియుత జాతీయ వర్గ పోరాట పద్ధతుల ద్వారా స్పెయిన్‌లో ఫాసిజాన్ని అంతమొందించడం సాధ్యమన్నది రుజువైంది. స్పెయిన్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కారిల్లో ఈ విషయాన్ని పేర్కొన్నారు.

ప్రజా బాహుళ్యం యొక్క ఉద్యమం కొత్త సాధారణ రాజకీయ పరిస్థితిని సృష్టిస్తుందనీ, అది కార్మిక ప్రజలు తమ ఆదర్శాలకోసం సాగించే పోరాటానికి సౌలభ్యం కలుగజేస్తుందనీ ఫ్రాన్సు, ఇటలీ, బెల్జియం, తదితర పెట్టుబడిదారీ దేశాల్లో పోరాటం యొక్క అనుభవం మనకు బోధిస్తుంది.

ఇటలీ, ఫ్రెంచి, బెల్జియంపార్టీల పలుకుబడి పెరుగుదల

ఇటలీలో మొన్న ఏప్రిల్‌లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఇటలీ కమ్యూనిస్టుపార్టీ సాధించిన విజయాలు అంతర్జాతీయంగా విస్తృతమైన ప్రభావం కల్గిస్తున్నాయి. పదిలక్షలకు పైగా కమ్యూనిస్టుపార్టీకి అధికంగా ఓట్లు రావడమే కాదు, ఇటలీ కార్మిక ప్రజా ఉత్సాహవంతమైన అగ్రగామికి ప్రజాబాహుళ్యంపై పెరుగుతూన్న పలుకుబడికి తార్కాణం. ఇటలీ కమ్యూనిస్టు పార్టీ 1956 నుండి సాగించిన విస్తృతమైన కార్యకలాపాల ఫలితం ఇది. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 20 వ మహాసభ నిర్ణయాలు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి ఇచ్చిన ఊతం ప్రత్యేక కారణమని ఇటలీ కామ్రేడ్స్ పేర్కొన్నారు. ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ, పలుకుబడి బాగా పెరుగుతున్నదనడానికి నిదర్శనం, గత సంవత్సరం ఎన్నికల్లోనూ, 1963 లో ఉపఎన్నికల్లోనూ సాధించిన విజయాలు. బెల్జియం ఎన్నికల్లో కమ్యూనిస్టులకు 1958 తో పోల్చిచూస్తే 60 శాతం ఎక్కువ ఓట్లు వచ్చాయి. ఇతర దేశాల్లో సాధారణ స్థానిక ఎన్నికల్లో కమ్యూనిస్టులకు ఎక్కువ బలం లభించింది.

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ, ఇటీవల జరిగిన కేంద్ర కమిటీ ప్లీనరీ సమావేశంలో ఇలా నొక్కి చెప్పింది: పెట్టుబడిదారీ దేశాలు తీవ్రమైన వర్గ వైరుధ్యాలతో కూడి వున్నాయి. ఆ దేశాల్లో బడా గుత్త పెట్టుబడిదారుల విధానాన్ని, కార్మికవర్గం రాను రాను ఎక్కువగా, నిర్ణయాత్మకంగా వ్యతిరేకిస్తున్నది. సమాజం సోషలిస్టుసమాజంగా పరివర్తన చెందుటకు తగిన పరిస్థితుల కోసం పోరాడుతున్నది. కార్మికవర్గం, కర్షక శ్రామిక జన బాహుళ్యంతో కలిసి, దోపిడీకి వ్యతిరేకంగానూ, శాంతి, ప్రజాస్వామ్యం కోసమూ సాగించే దైనందిన పోరాటం, పెట్టుబడిదారీ ఆధిపత్యంపై దెబ్బతీస్తున్నది."

నేటి యుగ పరిస్థితులలో పశ్చిమ దేశాల కార్మిక వర్గానికిగల సన్నిహిత సహకారం, ఆ దేశాల కార్మికవర్గం విజయాలకు చెప్పుకోదగినంతగా కారణభూతమైంది.

"సోషలిజం యొక్క ఆధిక్యత, ప్రజాబాహుళ్యానికి రాను రాను మరింత ఎక్కువగా స్పష్టమవుతున్నది. ఇది సోషలిజానికై సాగించే పోరాటం బలవత్తరం కావడానికి తోడ్పడుతుంది" అని ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి వాల్డెక్ రోషే అన్నది వాస్తవం.

శాంతియుత సహజీవనమూ - దాని సత్ఫలితాలు

శాంతియుత సహజీవనం, ప్రజా బాహుళ్యం యొక్క పోరాటానికీ, వారి అవసరాల పరిష్కారానికి ప్రాతిపదిక [illegible], సోషలిజానికి అనుకూలం.

(మిగతా 6 వ పేజీలో)

ప్రణాళికా విధానం

[3 వ పేజీ తరువాయి]

పోయింది 1956-57 లో కుటుంబం (అందరి కార్మికుల ఆదాయము) యొక్క సగటు సంవత్సర ఆదాయం, రు. [illegible] అయితే, ఖర్చు రు. 611. సొంతంతోనో, భూమి అమ్మకం ద్వారానో, సామగ్రిని తాకట్టుపెట్టడం ద్వారానో, ఆదాయానికి మించిన ఖర్చును వారు తట్టుకుంటున్నారు.

ఈ దర్యాప్తు సంఘం నివేదికలు అధికారంగా [illegible] కావని కొంతమంది ఆర్థిక శాస్త్రవేత్తలు వాదిస్తున్నారు. ఈ అంకెల స్థితి [illegible] కూడా ఈ విషయం మాత్రం ఖచ్చితంగా చెప్పవచ్చు: మొదటి రెండు దర్యాప్తుల మధ్యకాలంలో వ్యవసాయ కార్మికుల పరిస్థితి మెరుగుకాలేదు. రెండవ దర్యాప్తుకాలం నాటికి వారి పరిస్థితి అధ్వాన్నమైంది, [illegible].

1956-57 తో పోల్చిచూస్తే, వ్యవసాయ నిజ వేతనాలు 10 శాతం తగ్గిపోయాయని, 1957-58 లో మూడవ దర్యాప్తు సంఘం పరిమితంగా చేసిన పరిశీలనలో తేలింది. అదీగాక, ఆహారోత్పత్తిలో ఏర్పడుతున్న తగ్గుదల ధోరణివలన, పరిస్థితి నానాటికి తీవ్రమవుతోంది: గత సంవత్సరం కన్నా, 1961-62 లో వ్యవసాయోత్పత్తిలో 0.6 శాతం తగ్గింది. 1956-57; 61-62 సంవత్సరాల మధ్యకాలంలో, వ్యవసాయ కార్మికుని పరిస్థితులు ఏమాత్రం మెరుగుకాలేదని తప్పనిసరిగా చెప్పవలసి వుంటుంది.

1956-57 లో వ్యవసాయ కూలి కుటుంబాల తలసరి ఆదాయం (4.4 వ్యక్తులగల కుటుంబం) సాలుకు 95 రు.పై. ఈ నాడు ఆ కుటుంబం ఆదాయం పెరిగిందనడానికి ఆధారం ఏమీలేదు.

కార్మికులు - కనీసవేతనాలు

కనీస వేతనాలచట్టం వర్తించే కార్మికుల విషయం తీసుకుందాం. వారి వేతనాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. పరిస్థితిని రుజువు చేసే ఈ సమాచారం 1962 సెప్టెంబరు 30 నాటిది.

బీడీకార్మికుల వేతనాలు వేయి బీడీలకు 62 న.పై. మొదలు రు 2/- వరకు ఉన్నాయి. ఈ వేతనాలలో రాష్ట్రరాష్ట్రానికి తేడా వుంది. బీహారు, [illegible] పప్పు మిల్లుల్లో కార్మికులకు నెలకు రు. 19 లు మొదలు 55 వరకూ ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి, కార్మికులకు [illegible] తోట కార్మికులకు నెలకు సగటు వేతనం [illegible] వుంది. కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా, సొంత ప్రభుత్వం కింద కార్మికులకు సగటు వేతనం నెలకు రు. 87, కనీసవేతనం [illegible] ఏకే కార్మికులకు సగటు వేతనం నెలకు రు. 85 లు. [illegible] కార్మికుల్లో అత్యధిక భాగం నెలకు రు. 43 లు. అస్సాంలో తోట కార్మికులకు నెలకు రు. 50 లు. కచార్‌లో రు. 40 లు.

నైపుణ్యమూ, ఇంచుమించు నైపుణ్యం కల్గిన లేక అత్యున్నత నైపుణ్యం కల్గిన కార్మికులు మినహాయిస్తే కాయకష్టం చేసే శ్రామికుల్లో అధికభాగానికి స్వల్పవేతనం దక్కుతున్నది; ప్రాణం నిలబెట్టుకోవడానికి చాలీచాలని ప్రమాణంలో బ్రతుకుతున్నారనేది ఈ లెక్కలు రుజువు చేస్తున్నాయి.

ఈ విషయంలో శ్రీ లోహియా చెప్పింది సరైందా, శ్రీ నెహ్రూ చెప్పింది సరైందా, లేక శ్రీ నందా సమాధానం శ్రీ లోహియా ఆరోపణకు నిరాధారమైనదా అనే వాద వివాదాల వలన ఉపయోగం లేదు. మన ప్రజల్లో అత్యధిక భాగం ఎంత పేదలో నిరూపించేటందుకు పెద్ద సమాచారం అక్కరలేదు. ఈ సమాచారం కూడ ఎక్కువగా ఆధారపడదగినదిగా లేదు. ఈ విషయాన్ని బొంబాయి జీవనవ్యయ సూచిక ధృవపరచింది. పైన తెల్పినవి కొద్ది వాస్తవాలు మాత్రమే.

నిజం మనందరికీ కొట్టవచ్చినట్లు కన్పిస్తోంది. మన ప్రజల్లో అత్యధిక భాగం పేదలు. వారిలో కొంతమంది మరీ గర్భదరిద్రులు, మనదేశం ఇతర దేశాల అభివృద్ధి రేటుతో పోల్చిచూస్తే అప్పుడు మనది చాల తక్కువ. సోషలిస్టు దేశాలతో పోల్చి చూడనక్కర్లేకుండ, పెట్టుబడిదారీ దేశాల అభివృద్ధి రేటుతో చూచినా మన అభివృద్ధి రేటు చాల తక్కువ. అందులోనూ మనదేశం ఆర్థికవ్యవస్థ అభివృద్ధి చెందుతున్నది. తిరిగి ఆ దేశాలు ఇదివరకే ఉన్నత ప్రమాణాల ఉత్పత్తిస్థాయికి చేరుకున్నాయి. అయినప్పటికీ మన కంటె అభివృద్ధి రేటు చాలా తక్కువ.

ఈ సందర్భంగా, మన అభివృద్ధి రేటు చాలినంత వేగంగా లేకపోవడాన్నీ, ఈ అభివృద్ధి రేటులో చాలభాగం మన ప్రజల్లో కొద్దిమందికే దక్కడం అనే విషయాన్ని, పరిశీలించాలి. సామాజిక లక్ష్యాల సాధన మార్గంపై అభివృద్ధి సాగే విధంగా, సాధారణ ప్రజానీకం సర్వతోముఖ అభివృద్ధికర మార్గాలు చేకూరి, ప్రణాళికను సమూలమైన మార్పులతో రూపొందించాలి.



గుజరాత్‌లో అంక్లేశ్వర్ నూనె ప్రాంతంవద్ద త్రవ్వక కార్యక్రమం

డూబోయ్ మహత్తర జీవిత గాథ

వాషింగ్టన్‌లో నీగ్రో యాత్ర జరుగుతున్నదనగా, విలియం ఎడ్వర్డ్ బర్‌గర్డ్ డూబోయ్ ఆగస్టు 27 తేదిన కన్నుమూశారు. ఆయన ఆక్రాలో 95 వ పడిలో అస్తమించారు. ఆయన కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు. ఘనాదేశ పౌరుడు. న్క్రుమా ఆహ్వానంపై ఆయన ఆఫ్రికా 'విజ్ఞాన సర్వస్వాన్ని' రూపొందిస్తుండగా ఈ దుస్సంఘటన జరిగింది.

డూబోయ్ అమెరికా నీగ్రోల విముక్తికై అందరికన్నా ఎక్కువగా పాటుబడ్డారు. ఆఫ్రికా విముక్తికి ప్రవాదివేశారు. స్వాతంత్ర్యమూ, సమానత్వమూకోసం ఆయన నాటల యొక్క తెల్లప్రజలు సాగించే పోరాటం పరాకాష్ఠకు చేరుకుంటూండగా ఆయన ప్రజలను శాశ్వతంగావిడిచిపెళ్ళిపోయారు.

ఆయన ప్రపంచ ప్రసిద్ధిచెందిన గొప్పవారిలో ఒకరు. రంగుజాతుల అభివృద్ధికై జాతీయ సంస్థను (యన్. ఏ. ఏ. సి. పి.) స్థాపించినవారిలో ఆయన ఒకరు. అంతకు ముందుగానే ఆయన 1905లో నయాగారా ఉద్యమాన్ని నెలకొల్పారు. 1900 సంవత్సరంలోనే ఆఫ్రికా దేశాల మహాసభను స్థాపించడానికి తోడ్పడ్డారు.

1906 ఆగస్టులో జరిగిన నయాగరా ఉద్యమంలో ఆయన తయారు చేసిన తీర్మానంలో యిలా పేర్కొన్నారు: "సంపూర్ణ మానవ హక్కులను సాధించేటంతవరకూ, యే చిన్న దానితోనూ, దేనితోనూ మేము తృప్తి చెందం. స్వేచ్ఛగా జన్మించిన అమెరికా పౌరునికి వున్న రాజకీయ, పౌర, సాంఘిక హక్కుల్లో ప్రతిఒక్కదాన్నీ మేం కోరుతున్నాం. ఈ హక్కులను మేము పొందేవరకూ మేము విరమించడం మానేది లేదు. అమెరికా చెవులు గింగురుమనేట్లా దేశాటనం చేస్తాం." ఈ మాటలు నేడు ఇంకా మరింత నిజమవుతున్నాయి.

మా ఒక్కరికోసం మాత్రమే కాదు

"మేం చేసే యుద్ధం మా ఒక్కరి కోసమే కాదు, నిజమైన అమెరికా వారందరికోసమూను. ఆదర్శాల కోసం యీ పోరాటం. అలా కాని పక్షంలో మన పవిత్రమైన పితృభూమి నిజానికి దొంగల రాజ్యంగానూ, బానిసల రాజ్యంగానూ అవుతుంది."

స్వాతంత్ర్యానికై నీగ్రోల పోరాటానికీ, సోషలిజానికై కార్మికులు సాగిస్తున్న పోరాటానికీ గల సన్నిహిత అవినాభావ సంబంధం గురించి, 60 సంవత్సరాల క్రితమే గుర్తించిన గొప్ప మేధావి డూబోయ్. "కార్మికుని లక్ష్యం, నల్లవాని లక్ష్యం, నల్లవాని లక్ష్యం, కార్మికుని స్వేచ్ఛాలక్ష్యమే" అని ఆయన ప్రకటించారు.

ఆయన 1926 లో సోవియట్ యూనియన్‌ను ప్రప్రథమంగా సందర్శించారు. ఆయన అక్కడ రెండు మాసాలు గడిపిన తర్వాత, మన రవీంద్రనాథ్ టాగూరుకు వ్రాశారు:

"ఎవరూ లేకుండా, ఒక్కణ్ణే, లెనిన్‌గ్రాడ్, మాస్కో, నిజ్నీనోవ్‌గ్రాడ్, కీవ్ నగరాల్లో మైళ్ళకొద్దీ ఉదయం, మధ్యాహ్నం, రాత్రి నడచాను. నేను దుకాణాల్లోకి వెళ్లాను; గుంపులు గుంపులుగా వున్న జనాన్ని, (వేడుకలనూ) నేను పరిశీలించాను, నేను కొన్ని సభలనూ, అంగళ్లనూ సందర్శించాను; ఉద్యోగులనూ, ఉపాధ్యాయులనూ ప్రశ్నలతో ముంచివేశాను. ప్రశాంతంగా మాస్కోని, ఈ రష్యానూ, దాని జీవితాన్ని ప్రజలభావాన్ని పరిశీలించాను. అభావం వారి కర్మాగారాల్లో ప్రవేశించవచ్చు."

"నేను బోల్షివిక్కునే"

"రష్యానుగురించి వెల్లడైన విషయాలను చూసి నేను సంభ్రమాశ్చర్యాలలో మునిగిపోయాను. నేను పాక్షికంగా మోసపోయి ఉండవచ్చు. సగం సమాచారం మాత్రమే తెలిసి వుండవచ్చు. కాని, నేను రష్యాలో స్వయంగా చూచినదీ, విన్నదీ గనుక బోల్షివిజం అయితే, నేను బోల్షివిక్కునే."

ప్రస్తుత యుద్ధకాలంలో, ఆయన శాంతి ఉద్యమంలో హృదయపూర్తిగా ఉత్సాహంగా పని చేశారు. బృహత్తరమైన కృషి చేసిన శాంతి సమాచార కేంద్రానికి ఆయన నాయకత్వం వహించారు. స్టాక్‌హోం శాంతి విజ్ఞప్తిపై 25 లక్షల సంతకాలు సేకరించింది. యుద్ధప్రకటనముకు దింపే అమెరికా విధానాలవలన ఏర్పడే యుద్ధ ప్రమాదాన్ని గురించి అమెరికా వారిని మేల్కొల్పారు. అందుకు గాను, డూబోయ్ పైనా, ఆయన సహచరుల పైనా "రిజిష్టరు చేయించుకొన్న విదేశీ ఏజెంటు" అని నేరారోపణ చేశారు.

ఒక ప్రముఖ నీగ్రో దినపత్రిక (పథుక్యారి) ఇలా మాటుగా వివరించింది: "డూబోయ్ నీగ్రోలకు నాయకత్వం వహిస్తున్నారు. ఆ నాయకత్వం అత్యుత్తమంగానూ అత్యంత బలవత్తరంగానూ వుంది. ఇప్పుడే మా యావత్తు ప్రజల హక్కులను సంరక్షించే శక్తి ప్రభుత్వం, ఈ హక్కులకోసం, ఎడతెగకుండా పోరాడే వ్యక్తికి సంకెళ్లు వేయబూనుకుంది.

"హక్కులకోసమూ, నా హక్కుల కోసమూ, పోరాడుతూ, ఆయన సాధించిన మేలును నేను మరువజాలను, విస్మరించజాలను. నాను ఆయన ముఖాన్ని చూడలేక, నమ్మ అల్పుణ్ణని అంటున్నాను."

మెకార్థీ విధానం, ఈ నేరమును తెల్లబోయి, అమెరికా ప్రభుత్వం డూబోయ్ పైన ఒక రాజీ ప్రతిపాదన చేసింది. తాను నేరమును కేసులో వాదించుకోవలసి ఉండదు, మానివేస్తే, జైలుశిక్ష లేకుండా వదిలివేస్తామని ప్రభుత్వం ఆయనతో చెప్పింది.

"అటువంటి దానికి సిద్ధపడడం కన్నా, నేను జైలులోనే మగ్గిపోతాను" అన్నారు డూబోయ్ తన న్యాయవాదితో.

తిరిగి జరిగిన విచారణలో డూబోయ్ ఏమీ వెనక్కు తగ్గలేదు. తానేదైతే విశ్వసించారో దానినే ఆయన చెప్పారు. ఆయన జీవితమంతా అంతే.

1952 లో 'శాంతికై యుద్ధం' అన్న వ్యాసంలో ఆయన ఇలా వ్రాశారు: "కండ్లముందు జైలు శిక్ష కనిపిస్తూన్న దశలో, సోవియట్ యూనియన్ యుద్ధాన్ని కోరడం లేదనీ, మన యజమానులు (అమెరికా ప్రభుత్వం) యుద్ధాన్ని కోరుతున్నదనీ బల్లగుద్ది మరీ చెప్పాను, మేము శాంతి కావాలని కోరడం ద్వారా, యుద్ధాన్ని కోరుతున్న బడాబూర్జువాను వ్యతిరేకించడమేనని చెప్పాను. మేమీ పని, స్వేచ్ఛగల అమెరికా వారివలెనే చేశాంగాని ఏ విదేశీయ లేదా దేశీయ ప్రభుత్వ ఆటవస్తువులుగా చేయలేదు."

మెకార్థీ విధానంయొక్క మరుగుజ్జులు, ఈ గంభీర వ్యక్తికి భయపడి, విడిచిపెట్టక తప్పలేదు.

యుద్ధం అనివార్యంకాదు

తన [illegible] గురించి ఆయన [illegible], యుద్ధమూ, శాంతి సమస్యపై తన అభిప్రాయాలను విపులీకరించారు. పైన చెప్పిన వ్యాసంలోనే ఆయన ఇంకా ఇలా వ్రాశారు:

"యుద్ధం అనివార్యమనే విశ్వాసం, ప్రమాదకరమైన విశ్వాసం. అది బాగా వ్యాప్తిలో వుంది. దానిపై దృష్టికూడా వ్యవధిలేదు.

"ఈ తీర్పును అమెరికా ప్రజాబాహుళ్యం ఆమోదిస్తే, దీనిలో గర్భితమైవున్న విషయాలను గ్రహించగా అన్నది సందేహం. యుద్ధమన్నది మానవులూ, యంత్రాలూ, ఇతర మానవులపై ప్రయోగించే బల ప్రయోగం; విజేతలు, ఓడినవారిని తమ ఇచ్ఛావేతల క్రింద అట్టిపెట్టుకోవడానికి సాగించే చర్య ఇది. ఆదిమ కాలంలో, సాంఘికాభివృద్ధి అటువంటి దౌర్జన్యానికి తలపడడం ముక్కుటే మార్గం. అటువంటి ఘటనలు పదే పదే జరిగాయి.

కాని, నాగరికత పెంపొందిన కొద్దీ భారీఎత్తున జనసంఖ్య, ఎక్కువ భూభాగం చేరిన కొద్దీ, రెండు విషయాలు మాత్రం రానురాను మరింత స్పష్టమవుతున్నాయి. (1) ప్రత్యామ్నాయం విదైనప్పటికీ, ఏదేశమూ భరించజాలనంతగా యుద్ధవ్యయం పెరిగింది (2) ప్రస్తుత యుద్ధంలో విజేతలనే వారుండరు. ఆధునిక యుద్ధంలో పాల్గొనే వారందరూ సత్వర యుద్ధ లక్ష్యాలను కోల్పోవడమేగాక, మానవ సంస్కృతి మౌలిక కేంద్రాలను నిర్మూలించడం జరుగుతుంది"

నూతనంగా స్వతంత్రం పొందిన దేశాలు, తమ అభివృద్ధి మార్గంగా పెట్టుబడిదారీ విధానాన్ని చేపట్టవద్దని డూబోయ్ 1958 డిసెంబరులో జరిగిన అక్రా సభకు సందేశం పంపారు. "ప్రయివేటు పెట్టుబడిదారీ విధానం పతనమైపోయినందువలన సోషలిజాన్ని, తప్ప మీరు పెట్టుబడిదారీ విధానాన్ని ఎన్నుకోవజాలరు" అన్నారాయన. ఆయన ఇంకా ఇలా తెలిపారు:

"మీరు నిస్సహాయులేమీ కారు; పశ్చిమ దేశాల ప్రయివేటు గుత్త పెట్టుబడిదారులు ఐక్యమై మీకిస్తానన్న పెట్టుబడిని మీరు నిరాకరించ గలరు మీరు, మీరు సోషలిస్టు దేశాల వాగ్దానాలలో నేడు పెట్టుబడిదారుల వాగ్దానాలను పోల్చి చూసుకోవచ్చు కూడా. అనంతమైన త్యాగం, రక్తాన్ని, కన్నీటిని ధారపోసిన సోషలిస్టు దేశాలు బలహీనమైన దేశాలకు కావలసిన పెట్టుబడిని పాశ్చాత్య దేశాలకన్నా మెరుగైన సౌకర్యాలతో దిగుమతి ఇవ్వగలుగుతున్నాయి."

"సోషలిస్టు దేశాలు ప్రస్తుతం చేయగల సహాయాలు, పశ్చిమ దేశాల గుత్త పెట్టుబడిదారుల సహాయాలలో పోల్చి చూస్తే తక్కువే. కాని, వాటిసహాయాలు పెద్దవి, అవి వేగంగా వృద్ధిపొందుతున్నాయి. సోషలిస్టు దేశాల సహాయాన్ని ఆమోదిస్తే స్వేచ్ఛా ఆఫ్రికా హక్కులకు ఏమీ భంగం కలుగదు".

నూతన వలస విధానం గురించి హెచ్చరిక

నూతన వలసవిధానం గురించి ఆయన సుస్పష్టంగా హెచ్చరించారు. ఆయన ఇలా చెప్పారు.

"ప్రధాన దోపిడీ దేశాల నేటి అధిపతులు, తమ తాత ముత్తాతలకన్నా ప్రజాబాహుళ్యం కోర్కెలకు దిగివచ్చి దానికి యివ్వడానికి ఒప్పుకున్నారు. కాని వారి లొంగుబాటు, దోపిడీని అధికంచేసే రూపాన్ని ధరించడం లేక, దోపిడి సంపదను పంచుకునే రూపం ధరిస్తోంది. సోషలిజాన్ని బలప్రయోగంద్వారా ఆపే రూపంలో అది తయారవుతుంది కాని, ప్రయివేటు పెట్టుబడిదారీ విధానంయొక్క తీవ్రమైన తప్పులను తొలగించే మార్గాన్ని చేబట్టడంలేదు."

1959 లో డూబోయ్ లెనిన్ శాంతి బహుమానాన్ని అందుకున్నారు. ఆయన 93 వ పడిలో 1961 లో అమెరికా కమ్యూనిస్టుపార్టీ సభ్యుడైనారు. మాక్కారన్ చట్టంక్రింద కమ్యూనిస్టులను తిరిగి పెద్ద ఎత్తున శిక్షిస్తున్న రోజులవి. పార్టీ సభ్యత్వానికై దరఖాస్తు పెడుతూ ఆయన ఇలా వ్రాశారు:

అందరకూ వారికి కావలసింది ఇచ్చుటకూ, తాము చేయగలిగినదంతా చేయవలసిందిగా ప్రతివారినీ కోరుటకూ చేసే ప్రయత్నం కమ్యూనిజం అంటే. మానవ జీవిత విధానానికిది వొక్కటేమార్గం. అంతిమ విజయం కమ్యూనిజానిదే. ఆరోజు సిద్ధించడానికి నేను తోడ్పడాలనుకుంటున్నాను."

అమెరికా కమ్యూనిస్టుపార్టీ సిద్ధాంత పత్రిక అయిన "రాజకీయ వ్యవహారాలు" లో హెర్బర్ట్ ఆప్టెకర్, డూబోయ్ కడపటి జన్మదినోత్సవం సందర్భంగా (95 వ జన్మదినోత్సవం) 1963 ఫిబ్రవరి 23 న ఇలా వ్రాశారు.

"అర్ధశతాబ్దం పైగా లక్ష్యానికి తార్కాణంగా ఈ [illegible] వున్నారు. అది ఆయన దేశంలోనూ, ఆయన కాలంలోనూ అత్యంత ముఖ్యమైన లక్ష్యం.

ఆయన స్వయంగా శిలువ శిక్షను విధించుకున్నారు — తన సొంత బాధలను తొలగించుకోడానికి తన నైపుణ్యాన్ని ఎన్నడూ వినియోగించుకోలేదు. అనేకసార్లు ఆయనకు డబ్బు ఆశ జూపారు. అనేకసార్లు ఆయన కండ్లముందు పెద్దపెద్ద పదవులు నృత్యం చేశాయి. కొన్ని సందర్భాల్లో ఆ 'పెద్దమనుష్యులే' ఆయనవద్దకు స్వయంగా వచ్చారు. కాని అటువంటి ఆశలుగాని, అటి క్షణిక వాస్తవంగాని ఆయనను అపవిత్రం చేయలేక పోయాయి."

"ఆయన [illegible] విస్తృతమైంది. [illegible] గాంధీజీవంటి వారలతో ఆయనకు స్నేహం వుంది. ఈ ప్రపంచంలో ఆయన స్వయంగా చూసెరుండా ఉన్న ప్రాంతంలేదు. అమెరికాలో గత అరవై సంవత్సరాల్లోనూ ఆయన పాల్గొనని ముఖ్యమైన రాజకీయ, సాంఘిక ఉద్యమం లేదు. సామ్యం లేని ఈ అనుభవం, సోషలిజంపట్ల ఆయనకు దృఢమైన విశ్వాసాన్ని కల్గించింది. ఇది చివరకు ఆయన కమ్యూనిస్టుపార్టీ సభ్యునిగా చేరాలనే అత్యంత ప్రధానమైన నిర్ణయానికి దారి తీసింది."

లక్ష్యమూ - ఆదర్శమూ

ఒక రచయితగానూ, [illegible] పాటుబడే వానిగానూ డూబోయ్ గుణగణాలను గురించి, యూజీన్ ఓనీల్ 35 సంవత్సరాల క్రితం ఇలా ప్రకటించారు;

"ఈ దేశంలో నిజమైన ప్రాముఖ్యత కల్గిన అగ్రగాములలో డూబోయ్ ఒకరు. ఆయన రచనలో ఒక ప్రత్యేకత కల్గివుంది. ఆ ప్రత్యేకతను సాధించడానికి ఆయన తన కాలాన్నంతటినీ వినియోగించారనీ ప్రతివారు తెలుసుకుంటారు. కాని, అదే సమయంలో, కళాకారునికుండే అహాన్ని ఆయన అధిగమించి, ఆదర్శమూ, లక్ష్యమూకోసం కృషిచేస్తున్నారనేది గుర్తిస్తారు."

ఒక ఆఫ్రికావాసిగా మనుషులూ, అరవై సంవత్సరాల పైబడి "నల్లజాతి"కి ప్రతినిధిగా వున్న డూబోయ్ ఇకలేరు! ఆయన రచనా సంపదా, న్యాయమూ, సోషలిజమూ, శాంతికోసం ఆయన చేసిన పోరాటం యొక్క వారసత్వమూ, నీగ్రోలకూ, ఆఫ్రికావారికీ, యావత్తు మానవజాతికీ కొన్ని తరాలవరకూ ఉత్తేజపరుస్తుంది.

మార్క్స్ కొత్త ఫొటోగ్రాఫ్

1875 లో లండన్‌లో కారల్ మార్క్స్ తీయించుకున్న ఒక ఫొటోగ్రాఫు లవోవ్ నగరంలో కనుగొనబడింది. ఒక టేబిలుముందు కుర్చీలో మార్క్స్ కూర్చునివున్న ఫొటో యిది. ఒక చెయ్యి టేబిలుమీద పెట్టుకున్నారు. టేబిలుమీద నల్ల గుడ్డ కప్పివుంది. ఆయన నల్లని ఫ్రాకుకోటూ, తెల్లని వస్త్రం వేసుకున్నారు. అయితే యీ ఫొటోగ్రాఫు లండన్‌నుండి లవోవ్‌కు ఎలా వచ్చిందో యింకా తెలియదు.

డోర్ కర్టెన్ డిజైను



—వై. బాలయ్య

వైద్యవృత్తినీ, కళాప్రావీణ్యాన్నీ ప్రజల సేవకే అంకితంచేసిన ఉత్తమవ్యక్తి డాక్టర్ రాజారావు

సుప్రసిద్ధ రంగస్థల నటుడూ, ప్రజా నాట్యమండలి నిర్మాత, ఉత్తమ నాటక రంగస్థల దర్శకుడూ, సినీ డైరెక్టరూ, అభ్యుదయవాది, రచయితా, ప్రజల వైద్యుడూ, నిస్వార్థ ప్రజాసేవకుడూ అయిన డాక్టరు గరికపాటి రాజారావుగారు తమ 49 వ ఏట, ఈ నెల 8వ తేదీ, ఆదివారం సాయంత్రం 4 గంటల 50 నిముషాలకు మద్రాసు జనరల్ ఆసుపత్రిలో హృద్రోగంతో కన్నుమూశారు.

ఈ నెల మొదటితేదీ నాగార్జున క్లినిక్ ప్రారంభోత్సవం అతి వైభవంగా రాజారావుగారికి గుండెజబ్బు నొప్పి వచ్చింది. వెంటనే డాక్టరు గాలిబాల సుందరరావుగారు వచ్చి ఇన్‌జక్షన్ ఇచ్చి అంబులెన్సు తెప్పించి జనరల్ ఆసుపత్రిలో చేర్చారు. వెంటనే వారికి చికిత్స జరుపబడింది. 8వ తేదీ సాయంత్రం చనిపోయేవరకూ ఆక్సిజన్ సహాయంలో వున్నారు.

రాజారావుగారు మద్రాసులో యల్. ఎం. యస్. డాక్టరు కోర్సు చదివి ప్యాసైనారు. వారు మద్రాసులో చదివే రోజుల్లో మెడికల్ కాలేజి విద్యార్థి

శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి

జరుపుకున్నారు. ఆనాడు కట్టిన పచ్చని తోరణాలు వాడకముందే ఇంతటి దారుణ సంఘటన జరిగింది.

6వ తేదీ ఉదయం 10½ గంటలకు ఆంధ్ర పర్యాటక మంత్రి శ్రీ పి. వి. నరసింహారావుగారితో "జై భవాని" నాటకాలను ఆంధ్రప్రదేశ్ [illegible] గాను ప్రదర్శించే నిమిత్తం బి. శ. ఆర్. జయంతి, పద్మరాజు, రాజారావుగార్లు మాట్లాడుతూ వుండగా సంఘంలో ప్రముఖ బాధ్యతలు వహించి విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించి అన్ని కాలేజీలకు వెళ్ళి విద్యార్థుల సమీకరించి దేశభక్తిని ప్రబోధించేవారు. కాలేజీ వైజ్ఞానిక శాఖకు ప్రముఖ బాధ్యత వహించి నాటకాలనూ, నృత్య ప్రదర్శనాలనూ చిత్రవిచిత్ర వేషాలను ప్రదర్శించేవారు. వారు డాక్టర్లైన తరువాత కృష్ణాజిల్లా బెజవాడ తాలూకా పోరంకి, పెనమలూరు గ్రామాల్లో ప్రజా

కీ॥ శే॥ రాజారావు దర్శకత్వాన ప్రదర్శించిన "భయం" నాటకంలో ఒక దృశ్యం

రాష్ట్రీకళాన్ని ఏర్పాటు చేశారు. ఆ దశానికి ఆయన అగ్రనాయకుడుగా, యాక్టరుగా, డాక్టరుగా, డైరెక్టరుగా పనిచేశారు. ప్రజాశిల్పాన్ని కళా

పుట్టిలు చిత్ర నిర్మాత, డైరక్టర్ రాజారావు, రెడ్డి, ఎడిటర్ తిలక్



రావుగారు, వారి మిత్రులు డాక్టర్ యల్. కొండలరావుగారితో కలిసి ప్రజా వైద్యశాలను స్థాపించి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వైద్య సేవ చేశారు. ఆనాడు చుట్టుపక్కల యువకులందర్నీ సమీకరించి యువజన సంఘాలను స్థాపించి యువజన వైజ్ఞానిక దళాలను నెలకొల్పారు. పెనమలూరు, పోరంకి గ్రామాలలోవున్న తండాలాడి బాలికలను సమీకరించి బాల సంఘాన్ని స్థాపించి దేశభక్తితో కూడుకున్న గేయాలను, నాటికలను, నేర్పించి ప్రదర్శించేవారు. పోరంకిలో యువజన నాట్యమండలిని స్థాపించి ఖిల్జీ రాజ్యపతనం అనే చారిత్రక నాటకాన్ని, స్వయంగా ప్రాయశ్చిత్తం అనే నాటకాన్ని రచించి స్వయంగా దర్శకత్వం వహించి చుట్టుపక్కల గ్రామాల యువకులకు నాటక కళాపిపాసను కలుగజేశారు. ఇరవది నాలుగు గంటలూ విశ్రాంతి లేకుండా ఒకపక్క ప్రజలకు వైద్యసేవ, మరో ప్రక్క నాటకం రిహార్సల్సు నిర్వహణ, అనేక సభల్లో ఉపన్యాసకుడుగా వెళుతూ పోరంకి, పెనమలూరు గ్రామాల్ని కళాకేంద్రాలుగా వర్ధిల్లజేశారు.

ఉజ్వల ప్రజానాట్యమండలి చరిత్ర

ఆంధ్రనాటకరంగ చరిత్రలో 1940 నుండి 1948వ సంవత్సరంవరకు ఒక నవ్యయుగం నడిచింది. అదే ఆంధ్ర యువకళాకారులు నిర్మించిన వైజ్ఞానిక ఉద్యమం. అడుగంటిపోయిన నవ్య [illegible] ఉత్సాహం కొద్దీ నిర్మించింది కాదు ఆ వైజ్ఞానిక ఉద్యమం. అది ఒక ఉద్ధృతమైన వాతావరణంలో ఏర్పడింది. వేలాదిమంది యువకులను సమీకరించి, ప్రజా నాట్యమండలి స్థాపకుల్లో ఒకరుగా నిలబడ్డారు రాజారావుగారు. పోరంకి, పెనమలూరు గ్రామాలనుండి విజయవాడకు మకాం మార్చి ప్రజా నాట్యమండలి కార్యక్రమాల్లో పూర్తి బాధ్యతలను నిర్వహించారు.

కేవలం ఆర్థిక లాభాలకోసం నిర్మించింది కాదు ప్రజా నాట్యమండలి. అది 'ఒక ఉన్నతాశయ ప్రబోధంతో దేశానికి, ప్రజలకు సేవచేయడానికి పుట్టింద'నేవారు రాజారావుగారు.

కళ కళకోసం కాదనీ, అది ప్రజలకోసమని, కళ వ్యక్తుల సొత్తు కాదనీ, అది ప్రజలకు చెందిన ఆస్తి అనేవారు. ప్రజలకు సేవచేయడానికి కళాకారులెంత అవసరమో అంతే అవసరమనీ, దేశరక్షణకు సైనికులెంత అవసరమో, దేశభక్త 'కల్చరల్ ఆర్మీ' కూడా అంతే అవసరమనేవారు.

ఆయన ఆంధ్ర ప్రజా నాట్యమండలికి ఆర్గనైజరుగా నియమింపబడ్డారు. యువజనద్వారా చైతన్యవంతులుగా చేయడానికి ఒక నూతన ఉత్సాహాన్నిచ్చారు. "బంగారంలాంటి ప్రాక్టీసు వదలి కళారంగంలో ఎందుకు పనిచేస్తారు; డాక్టరుగా రోగులకు చికిత్స చేయడంకంటే ఇది ఏమంతగొప్ప"దని ప్రశ్నిస్తే "నేను డాక్టరుగా ఒక పరిధిలో మాత్రమే సేవ చేయగలననీ, కళాకారుడుగా అఖిలాంధ్ర దేశానికే ఉపయోగపడగలననీ, కళాకారులందర్నీ సమీకరించగలననీ, నా స్థానంలో ఒక డాక్టరు మీకు దొరుకుతాడనీ, ప్రతి డాక్టరూ కళాకారుడు కాలేడని, అలాగే ప్రతి కళాకారుడు డాక్టరు కాలేడనీ డాక్టరుగా, యాక్టరుగా ఆ రెండు భాగ్యాలూ నాకు కలిగాయని, అంతమాత్రాన నా వైద్యసేవను విడనాడననీ, నేనెక్కడవున్నా అక్కడ నా మెడికల్ బ్యాగ్ నా చేతిలో వుంటుందనీ, నా స్టెతస్కోపు నా మెడలోనే వుంటుందని, రెండు విధాలా నేను సేవ చేయగలననీ ఆ భాగ్యం నాకు కలిగిందనీ" ఉత్తేజంతో పలికేవారు.

ప్రథమంగా రాష్ట్రీ వైజ్ఞానికదళం ఏర్పాటైనప్పుడు నాటకరంగ సభ్యులందర్నీ మెడికల్ టెస్టుచేసి ఎవరెవరికి ఏయే వైద్యం కావాలో, నిర్ణయించి అందరికీ మందులూ, టానిక్కులూ ఇచ్చి వారిని ఆరోగ్యవంతులుగా తయారుచేసి ఆ తరువాత కళారూపాల నిర్మాణానికి పూనుకున్నారు. కళాకారులుగా ఎక్కువకాలం పని చేయాలంటే తగిన ఆరోగ్యం సంపాదించాలనేవారు. అవిశ్రాంతంగా ఆయన క్యాంపుల

(మిగతా 8 వ పేజీలో)

శ్రద్ధాంజలి

"కోగంటి"

డాక్టరుగా
యాక్టరుగా
జగజ్జట్టి
వవిపించియు
వెలిగించిన
నీ జ్యోతియె
కలకాలము
కాంతిజూపు
నీవే మా, మార్గదర్శి
అవియే మా జోహారులు!!

అణువణువున
నీ శక్తి
అనంతమై
అగుపించే
క్షణక్షణం
నీ దీక్ష
ఐనుమడించి
ఉరికించె
వందలాది శివ్యకోటి
వేలాదిగ సహచరులు
లక్షలాది ప్రజానావి
దిక్కులెల్ల
పిక్కటిల్ల
నీ యాశయసిద్ధికై
శపథమిదె చేస్తున్నాం
ముందడుగిదె వేస్తున్నాం!!
లేదు లేదు మన 'రాజా'
లేడిక లేనేలేడా ?
ఉన్నాడిపు డందు యిందు
భూ నభోంతరంబులందు
ప్రజా నాట్యమండలికి
కలకాలము అయ్యబ్రహ్మ
"విజయసారధివి నీవె
ప్రజాసేవకుడ నీవె"
ఆర్జించిన ధనమంతా
నిరుపేదల కర్పించిన
సజ్జనుడవు
ధన్యుడవు!
నీ కుటుంబమునకు
అండ -
ప్రజలే బంగారుకొండ
శాంతి శాంతి నీ ఆత్మకు
జోహరు
వేయినూర్లు!!

ఎక్కువ డబ్బు సంపాదించండి

1964 క్యాలండర్లు మరియు డైరీల కొరకు ఉచిత ఏజెన్సీ షరతుల కై వ్రాయండి.

IMPERIAL CALENDAR CO.; PVT. LTD.
2O, Sova Bazar St., Calcutta-5.

ఉచితము

8 గజముల సిల్కు షర్టింగ్ లేక కోటింగ్ ఉచితము. పూర్తిగా ఉచితము. వివరముల కొరకు దిగువవారికి వ్రాయండి.

Kanwalphool Textile Co., (Regd)
LUDHIANA (P. B.)

ఏజెంట్లు కావలెను

1964 క్యాలెండర్లకు అమలవముగ ఏజంట్లు కావలెను. చాల చౌకయైన రేట్లు, అందమైన డిజైన్లు.

SIVAKASI CALENDAR Co.,
P. B. 1775, MADRAS-1.

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన ఆఫ్‌సెట్ కాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. మంచి కమీషను. వెలలు 50% తగ్గింపబడినవి. వ్రాయండి.

Ajanta Art Calendar Mfg. Co.,
P. B. 255, Madras-1.

నారసింహాలేహ్యం

బంగారు చేరినది. మేహము, నిస్త్రాణ. నిస్సత్తువను పారించి వీర్యవృద్ధిని, బలమును, రక్తవృద్ధిని కలిగించును. 30రో. డబ్బీ రు. 8-8-0

రోజాపుష్ప లేహ్యము

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం పారించి చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 రో. డబ్బీ రు.1-4-0, పోస్టేజి రు. 1-1-0. మా క్యాటలాగు, క్యాలండరు ఉచితం. పి. సి. ఏ. అండ్ కో., ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

రాంజీ ప్రొడక్షన్స్ వారి "రుస్తుమ్ - సొహరాబ్" లో సొహరాబ్ గా ప్రేమ్‌నాథ్, రుస్తుమ్ గా పృథ్వీరాజ్ కపూర్.

రుస్తుమ్ - సొహరాబ్

పర్షియన్ కవి ఫిరదౌసీ వ్రాసిన "షానామా" గ్రంథంలో, 2700 సంవత్సరాలపూర్వం, పర్షియన్ వీరుడు రుస్తుమ్, తన కొడుకును తన చేతులారా చంపిన కథ విశేష ప్రచారం పొందినదే. ఈ కథను రాంజీ ప్రొడక్షన్స్ (ఇండియా) వారు భారీ సెటింగులతో ప్రాచీన పర్షియన్ వాతావరణం చాలవరకు ప్రతిబింబించేట్లు తీశారు.

రుస్తుమ్ పాత్రను, మహావీర పాత్రకు సరిపడిన విగ్రహపుష్టి, గాంభీర్యం కలిగిన పృథ్వీరాజ్ కపూర్, కుమారుడు సొహరాబ్ గా ప్రేమనాథ్, రుస్తుమ్ భార్య తెహమినియాగా సురయాలు సమర్థవంతంగా నటించారు. ఇంకా చాలమంది నటులుకూడ తమ పాత్రలను బాగా నటించారు.

ఇరాన్ (పర్షియన్) సర్వసేనాధిపతి రుస్తుమ్ పేరువింటేనే తక్కిన రాజ్యాలకు సింహస్వప్నం. సమంగాన్ రాజకుమారి తెహమినియా రుస్తుమ్‌ను ప్రేమించింది. వివాహమూ జరిగింది.

ఇంతలోగా ఇరాన్ చక్రవర్తిని తూరాన్ రాజు అఫ్రసియాబ్ (ఎస్. నజీర్) నిర్బంధించాడు. అందువల్ల త్వరలో కుమారుడు కలుగనున్నప్పటికీ, రుస్తుమ్ తన వంశ రక్షా కవచాన్ని భార్యకిచ్చి, దాన్ని కుమారునికి కట్టమని చెప్పి వెళ్ళిపోయాడు. శత్రువులతో రుస్తుమ్ చాల సంవత్సరాలు పోరాడవలసివచ్చింది.

రుస్తుమ్ కుమారుని ఎలాగైనా చంపాలని శత్రువులు ప్రారంభించారు. అందువల్ల తెహమినియా రాకుమారి, తన కుమారుడు సొహరాబ్ కు అతని తండ్రిని గురించి ఈ సంగతి తెలియనీయకుండా వుంచింది.

అఫ్రసియాబ్ కు సొహరాబ్ ఎవరైనదీ తెలుస్తుంది. సొహరాబ్ తండ్రి అంతటివాడు కనుక రుస్తుమ్ పైకి అతనినే వినియోగించదలచి అతనికి సేనాధిపత్యమిచ్చాడు.

నీ తండ్రిని చంపింది రుస్తుమేనని అఫ్రసియాబ్ సొహరాబ్ కు దుర్బోధలు చేసి రెచ్చగొట్టాడు.

రుస్తుమ్‌తో సొహరాబ్ తలపడ్డాడు. అది యుద్ధం మనుష్యుల పోరాటంగా లేదు. రెండు మదించిన ఏనుగుల పోరాటమనిపించింది భూమి అదురుతున్నదా అన్నట్లు ఆ యుద్ధం విరామం లేకుండా అద్భుతంగా పోరాడారు. కాని తండ్రి చేతిలో సొహరాబ్ వీరమరణం పొందాడు. తానిచ్చిన రక్షా కవచం చూచిన రుస్తుమ్ కొండవలె కూలి [illegible] పోయాడు.

ఫిరదౌసీ వర్ణించినట్లు "ఓ! జీవనజ్యోతీ! నాయనా, సర్వులకూ గర్వకారణమైనవాడా! అయ్యో, నా చేతులలోనే ప్రాణము వదిలితివా" అన్న కావ్యవర్ణనం తెలుస్తున్నట్లుగా పృథ్వీరాజ్ కపూర్ శోకనటనలో బాగా మెప్పించారు. అలాగే ఆఖరి యుద్ధదృశ్యాలలో ప్రేమనాథ్ చాల ప్రతిభ చూపించారు. [illegible] అవకాశంలో సొహరాబ్ ప్రియురాలుగా ముంతాజ్, [illegible] మెరీనా, పరిచారికగా వినిత ఆ పాత్రలను [illegible] పించారు.

నిర్మాత: ఎఫ్. యు. రామ్సే; సంగీతం: సజ్జాద్ హుస్సేన్; దర్శకత్వం: విశ్రామ్ బేడేకర్; నేపథ్యగానం: ఆశా, సురయా, రఫీ, మన్నాడే, మహమ్మద్, ఫ్లద్ ఖాన్; విడుదల: శ్రీ రామా పిక్చర్సు.

దిలాంగెస్ట్‌డే

ద్వితీయ ప్రపంచ మహాయుద్ధంలోని ఘటనలను ఎన్నో కాబట్టి చిత్రాలుగా చిత్రీకరించడమైంది. మానవజాతి మనుగడకే ఫాసిజం ఒక సవాల్. ఫాసిస్టు జర్మనీకి వ్యతిరేకంగా ఒంటరిగా యుద్ధభారాన్ని ఎక్కువగా మోస్తూ సోవియట్ యూనియన్ అపమాన సాహసాన్ని, త్యాగాలను ప్రదర్శించింది, హిట్లరు బలగాలు తిరోముఖం పట్టేటట్లు చేసింది.

తూర్పు రంగంలో యుద్ధం జరుగుతున్న సమయంలోనే పశ్చిమాన రెండవ రంగం ప్రారంభించాలని సోవియట్ యూనియన్, ప్రపంచ ప్రజలు, పాశ్చాత్య మిత్ర రాజ్యాలను కోరుతూ వచ్చినా, రాజకీయ కారణాలవల్ల ఆ దేశాలు చాలవరకు జాప్యం చేశాయి. కాని సోవియట్ యూనియన్‌లో హిట్లర్ చావుదెబ్బలు తినడం ఖాయమని తేలిన తరువాత 1944 జూన్ 6వ తేదీన ద్వితీయ రంగాన్ని మిత్రరాజ్యాలు హిట్లర్ జర్మనీపై ప్రారంభించాయి.

నార్మండీ తీరంలో బ్రిటన్, అమెరికాలు 44 జూన్ 6వ తేదీన ప్రారంభించిన దాడిని చిత్రీకరించిన చిత్రమే "దిలాంగెస్ట్ డే".

జానక్ దర్శకత్వాన తీసిన యీ చిత్రాన్ని ఇటీవల విజయవాడ లీలామహల్ లో విడుదల చేశారు.

ఒకే ఒక్కరోజున జరిగిన ఈ ఘట్టంలో, బ్రిటిష్, అమెరికా సైనికుల సాహసకృత్యాలను చూపించారు. ఫ్రెంచి ప్రజా ప్రతిఘటన సజీవంగా చిత్రించారు.

నాజీ అత్యున్నత పాలకవర్గ స్తబ్ధత్వం కన్నా, వారి పూర్వాంగంలో అవ్యవస్థలను, లోపాలను పరిహసించడమే ఇందులో ప్రధానంగా కన్పించింది.

40 మందికి పైగా సుప్రసిద్ధులైన హాలీవుడ్ నటులు ఇందులో పాల్గొనడం యుద్ధదృశ్యాలను భారీయెత్తున చిత్రించడం ఈ చిత్రం విశిష్టత.

విజయవాడలో శ్రీ టి. అశ్వత్థనారాయణ గారికి సన్మానం

గత 20 ఏండ్లుగా ఫిలిం ప్రదర్శకుల ప్రయోజనాల రక్షణకు శ్రీ టి. అశ్వత్థ నారాయణగారు చేస్తున్న కృషికి కృతజ్ఞతగా విజయవాడలో 9వ తేదీన వారికి ఆంధ్రప్రదేశ్ ఫిలిం ప్రదర్శకుల తరఫున సన్మానం జరిగింది.

లీలామహల్ లో ఈ సభను శ్రీ ఆర్. వి. గిరిజాప్రసాద్, శ్రీ పి. జె. వెంకట్ గారు ఏర్పరచారు. శ్రీ పోతిన శ్రీనివాసరావు ప్రాతుడుగారు ఈ సభకు అధ్యక్షత వహించారు. రాష్ట్రంనుండి వచ్చిన పలువురు ఫిలిం ప్రదర్శకులు, ఇతర ప్రముఖులు చాలమంది సభలో పాల్గొన్నారు.

వాణీ ఫిలిమ్సుకు చెందిన శ్రీ కాకర్ల వెంకటేశ్వరరావు, ఆంధ్ర ఫిలిం వాణిజ్య మండలి కోశాధికారి శ్రీ పి. సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ ఫిలిం ప్రదర్శకుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. ఆ[illegible] నారాయణ, శ్రీ పి. జె. వెంకట్, శ్రీ మేకా పుల్లారావు (ఏలూరు), శ్రీ సీతారామ నాయుడు (ఒంగోలు) గార్లు ప్రసంగించారు.

శ్రీ ఎం. సీతారామయ్య (రాజమండ్రి) గారు సన్మానపత్రం సమర్పించారు.

శ్రీ అశ్వత్థ నారాయణగారు తమ సన్మానానికి కృతజ్ఞత ప్రకటించారు. ఫిలిం ప్రదర్శకులు సమైక్యాన్ని వృద్ధి చేసుకోవాలని కోరారు. సినిమానిబంధనల దర్యాప్తు సంఘం పనిని విశదపర్చారు. ఫిలిం ఎగ్జిబిటర్సు కాంగ్రెస్సు ఏర్పాటు చేసుకోవలసిందిగా సూచించారు.

సభలో వారికి సమర్పించబడిన రు 3360 నిధిని సహృదయులు అందజేశారు. ఈ మొత్తాన్ని ఫిలిం ప్రదర్శకుల సంక్షేమానికి ఉపయోగిస్తామని శ్రీ అశ్వత్థ నారాయణగారన్నారు.

శ్రీ వెంకట్ గారి వందన సమర్పణతో సభ ముగిసింది.

అందమైన రేఖాచిత్రాలు గల 'పునర్జన్మ' నవల

అందమైన రేఖాచిత్రాలతో, చూడముచ్చటైన ముద్రణలో ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి 'పునర్జన్మ' రెండవ తెరనవల విశాలాంధ్ర కార్యాలయం చేరింది.

కళా ప్రధానమైన ఈ చిత్రానికి శ్రీ ముళ్లపూడి వెంకటరమణగారు ఆ విలువకు తగినట్లు సొంపైన వ్యాఖ్యానంలో మాటలను, పాటలను పొందుపరిచారు.

కథానాయకుడు గోప శిల్పకారుడు, చిత్రకారుడు కూడా కనుక అతని కథకు తగినట్లు హావభావములను ప్రస్ఫుటంగా వెలిబుచ్చేటట్లు ప్రసిద్ధ చిత్రకారుడు బాపూచే ప్రచురణకర్తలు 15 రేఖాచిత్రాలను వ్రాయించారు.

మామూలుగా రూప చిత్రాలను ముద్రించటం సులభమైనప్పటికీ, వాటికి బదులుగా రేఖాచిత్రాలను వ్రాయించటంలో ప్రచురణకర్తలు తీసుకొన్న శ్రద్ధ, వారి అభిరుచి తెలుస్తున్నది.

క్రౌన్ సైజులో 186 పేజీలు గల యీ పెంపకు తెర నవల మూల్యం రూ. 1 మాత్రమే. తపాలా ఖర్చు అదనం. ప్రచురణకర్తలు: మధుసూదన్, మొగల్రాజపురం, విజయవాడ-2.

సినిమా రంగం

మూగచిత్రాలదశ దాటి, మాట్లాడే చిత్రాలదశకు పరిశ్రమ అభివృద్ధి

రెండు సంవత్సరాలలో మూగచిత్రాల (సైలెంటు ఫిల్ముల)కు విలువపడిపోయింది. నిర్మాతలు భావించినదానికి పదిరెట్లెక్కువగా టాకీ (మాట్లాడే) చిత్రాలు ప్రజలను ఆకర్షించాయి.

ఆ రోజులలో-భారతదేశంలో చిత్రాలను తయారుచేయుటానికి పెద్ద సంస్థ మదన్ థియేటర్సు. వారికి స్వంతంగా స్టుడియో వుంది. స్వయంగా చిత్రాలను తయారు చేసుకోవటంతో పాటు, ఇండియా, బర్మా, సింహళం మొదలయిన దేశాలలో సుమారు వంద థియేటర్లు (స్వంతంగా కాని, అద్దెకు గాని) వుండేవి. శ్రీ జె. ఎఫ్. మదన్ కుమారుడు శ్రీ జె. జె. మదన్, న్యూయార్క్‌లో, జాన్ సింకర్ చిత్రాన్ని చూశాడు. ఇండియాలో కూడ టాకీ చిత్రాలను తయారు చేయాలనే అపేక్ష అతనికి యేర్పడింది.

మొదటిటాకీ "ఆలం ఆరా"

అందుకు తగిన యేర్పాటులను మదన్ థియేటర్సు చేస్తూండగా, బొంబాయిలో శ్రీ అర్దేషిర్ ఇరానీ అనే నిర్మాతకూడ ఇదే ప్రయత్నంలో వున్నాడు 1931లో అర్దేషిర్ ఇరానీ తయారుచేసిన మొదటి టాకీచిత్రం "ఆలంఆరా" ప్రదర్శించబడింది.

గోకుల్ ప్రొడక్షన్సు వారి "శ్రీ తిరుపతమ్మ కథ"లో రాజసులోచన

సినిమా చిత్రాలు మూగవిగా వుంటే ప్రజలలో [illegible] సాగింది. ఇంకా, అమెరికా చిత్రాలకు ప్రపంచంలో గిరాకీ వుండేది.

అయితే, టాకీ చిత్రాలు రాష్ట్రీయ భాషలలో తయారవుటం ప్రారంభం కావటంతో యీ ప్రపంచ గిరాకీ పడిపోయిందని ఆలోచించారు. భారతదేశంలో అనేక రాష్ట్రాలలో తయారగుతూ వచ్చిన మూగ చిత్రాలు భారతదేశమంతటా ప్రదర్శింపబడుతూ వుండేవి. ప్రాంతీయ భాషల్లో చిత్రం తయారుచేస్తే ఆ చిత్రం ఆ రాష్ట్రంలో మాత్రమే ఆడితే దానికి తగినంతగా రాబడి వస్తుందా అని ఆలోచించసాగారు "ఆలంఆరా" ఉర్దూ చిత్రం. అదే సంవత్సరంలో అర్దేషిర్ ఇరానీ ఇతర భాషలలో కొన్ని చిత్రాలను తయారు చేశారు.

తెలుగు చిత్రం "కాళిదాసు"

ఆ సంవత్సరం తయారైన చిత్రాలలో శ్రీ హెచ్. ఎం. రెడ్డి దైరక్షనుక్రింద తయారైన చిత్రం "కాళిదాసు". ఈ చిత్రంలో తమిళ మాటలు, తెలుగు పాటలు వున్నాయి. సినిమాలో భాష సమస్య పరిష్కారం కావటానికి ఇది కూడ ఒక మార్గమని భావించి వుంటారు.

కొద్ది సంవత్సరాలకే మూగ చిత్రాలను తయారు చేయటం నిలిపివేసి, టాకీ చిత్రాలను తయారుచేయటానికి భారతదేశంలో ప్రారంభించారు. సరిగా డైలాగ్సు పలకలేనివారు, ప్రాంతీయ భాషలను నేర్చుకోలేని ఆంగ్లో ఇండియన్ నటీమణులు చిత్రరంగంనుండి అకస్మాత్తుగా నిష్క్రమించారు. వీరికి బదులుగా ప్రాంతీయ భాషల నాటక నటవటులు స్థానం సంపాదించుకొన్నారు.

"ఆలం ఆరా"లో సుమారు పదైదు పాటలు వున్నాయి. పశ్చిమ దేశాలవారి చిత్రంలా గాకుండా భారతదేశ చిత్రాలు ప్రారంభంలోనే సంగీతానికి, నాట్యానికి ప్రాధాన్యత నిచ్చాయి. అందుకు కారణం - కాళిదాసు పూర్వమే మొదట సంస్కృతంలో నాట్యం, నాటకం, పాట ఇవిమూడూ ఒకదానితో ఒకటి కలిసికొని అభివృద్ధి చెందాయి. మొగలాయిలు భారతదేశానికి వచ్చిన తరువాత, తాజ్ మహల్ మొదలైన అందమైన కట్టడాలను మనకు సమర్పించినప్పటికి, నాటక కళనువారు ఏవగించుకొన్నారు. అందుచేత సంగీతం, నాట్యం నాటకం మొదలైన కళలకు విలువ పడిపోయింది. తరువాత దేవదాసీలు మాత్రమే యీ కళను చేబట్టారు.

మొగలాయీల కాలంలో ఇతిహాస నాటకాలకు స్థానం లేకపోయినప్పటికి అనేక జానపద గీతాలతో కూడిన గ్రామీణ నాటకాలు అక్కడక్కడ జరుగుతూవుండేవి. బెంగాల్లో 'జాత్రా' అస్సాంలో 'ఓజపల్లి', కాశ్మీర్ లో 'బాషిన్', తమిళదేశంలో 'కూత్తు', ఒరిస్సాలో 'లీల' అంటూ పిలువబడే యీ జానపద గేయాలతో కూడిన నాటకాలు పూర్వకాలపు సంస్కృత నాటకాల మాదిరిగానే పాటలతోను, నాట్యంతోను నిండివుండేవి. పద్ధెనిమిదవ శతాబ్దం మధ్యకాలంలో బెంగాల్లో యూరోపియన్ నాటకాల [illegible] కొన్ని నూతన ఇతిహాస నాటకాలు తలెత్తసాగాయి. ఇటువంటి నూతనంగా బయలుదేరిన నాటకాల్లో రవీంద్రనాథ్ టాగూరు కుటుంబీకులు కూడ పాత్రలను ధరించేవారు. ఈ నాటకాలు పశ్చిమదేశాల నాటకాలను అనుసరించి వున్నప్పటికీ భారతీయ సంప్రదాయాన్ని అనుసరించి పాటలు, నాట్యాలతో పూర్తిగా నిండివుండేవి. అందుచేత సినిమాలు మాట్లాడటం మొదలుపెట్టగానే అవి మూగ చిత్రాల మాదిరిగా ప్రారంభించినట్లు మాత్రం లేదు. భారతదేశంలోని టాకీ చిత్రం సంస్కృత నాటకానికి, మూగ చిత్రానికి వారసత్వం పొందినదానిలా తయారైందని చెప్పాలి.

పెట్టుబడి కొరత

మూగ చిత్రాలను నిర్మించిన వారిలో చాలమంది శబ్దసాధనాలకు పెట్టుబడి పెట్టటానికి మూలధనంలేని కారణంగా తమ పరిశ్రమలను మూసివేశారు. వంద థియేటర్లను కల్గివున్న మదన్ థియేటర్సువారు థియేటర్లకు శబ్దయంత్రాలను అమర్చి కష్టంలో పడిపోయారు. 1929లో ప్రపంచ వ్యాపారంలో కల్గిన సంక్షోభం వారిని బాధించింది అందుచేత, మదన్ థియేటర్సువారు తమ సినిమాలను అమ్మివేయసాగారు.

టాకీచిత్రాల తొలి ప్రారంభ కాలంలో మార్గదర్శకంగా యేర్పడిన సంస్థలు - కలకత్తాలో న్యూథియేటర్సు, బొంబాయిలో బొంబే టాకీసు, పూనాలో ప్రభాత్ ఫిల్ము కంపెనీలు.

లండన్ పోయి ఇంజనీరింగు చదివి తిరిగి వచ్చిన బి. ఎన్. సర్కార్ న్యూథియేటర్సును ప్రారంభించారు. మంచి థియేటర్లను, టెక్నీషియనులను తమ సంస్థకు [illegible] ప్రతిభను చాటారు.

మూలం: **శ్రీ ఎస్. కృష్ణస్వామి**

అనువాదం: **శ్రీ ఎ. వి. రమణయ్య**

ఒక చిత్రాన్ని తయారు చేసే నిర్మాత ఎలా వ్యవహరించాలి? ఆ నాడు ఇండియాలోని సినిమా పరిశ్రమ చరిత్రలో శ్రీ సర్కార్ ఒక ఉదాహరణ అని చెప్పటం అతిశయోక్తి గాదు. ఆయన నియమించిన డైరక్టర్లలో ఒకరు దేవకీబోస్. [illegible] వైష్ణవ సిద్ధాంతాలలో ఆరితేరిన దేవకీబోసు సినిమా చిత్రాలలో శబ్దాన్ని యెలా వినియోగించుకోవాలో అనే విషయంలో చాల శ్రద్ధ చూపారు. చండీదాస్, పూరణభక్త, విద్యాపతి సీతా, మొదలైన చిత్రాల్లో నాట్యమార్గంలో సంగీతాన్ని ఉపయోగించుకొన్నారు. ఈ చిత్రాలన్నీ [illegible].

న్యూథియేటర్సువారు నియమించిన మరో డైరక్టరు '[illegible] బారువా' అస్సాం రాష్ట్రంలోని గౌరీపూర్ జమీందారీకి చెందిన బారువా ఒక పెద్ద నటుడు. శాంతినికేతన్‌లో విద్యనభ్యసించిన పట్టభద్రుడు. సంగీత మేధావి. గుర్రపుస్వారి, వేటాడటం, నాట్యం చేయటం, టెన్నిసు ఆడటం - వీటి వాటిలో ఆరితేరినవాడు. విదేశాలలో పర్యటించి అనేక కళలలో ముఖ్యంగా సినిమా కళలో ఆసక్తిచూపి, ఫ్రెంచి డైరెక్టరు [illegible], జర్మనీ డైరెక్టరు లూయిస్ మొదలైన వారి డైరెక్షన్ను గమనిస్తూ వచ్చారు.

దేవదాసు

బారువా న్యూథియేటర్సులో డైరెక్టు చేసిన మొదటి చిత్రం దేవదాసు. ఈ చిత్రం భారత సమాజంలోనే ఒక నూతన చరిత్రను సృష్టించిందని చెప్పాలి. దేవదాసుకి, పార్వతికి యేర్పడిన దుఃఖాన్ని చూసి దేశమే [illegible]. బెంగాలీ భాషలో తయారై, కాబట్టి, తరువాత హిందీలోను, తక్కిన భాషలలోను తయారైంది. అనేక శతాబ్దాలుగా, సాధారణంగా భారతీయ నాటకాలలో విషాదాంత నాటకాలను ఎవరూ అంగీకరించరు. దేవదాసు తరువాత యీ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అనేకమంది డైరెక్టర్లు, భారతదేశ ప్రజలు విషాదాంత చిత్రాలను ఆదరిస్తారని తెలుసుకొని, అటువంటి చిత్రాలను తీయటానికి ప్రారంభించారు. [illegible] పూర్తి స్వార్థంతో [illegible] బాధపడే మనో నిబ్బరంలేని పాత్రలు సృష్టించబడ్డాయి.

మూగచిత్రాల కాలంలోనే ఇంగ్లాండు - జర్మనీ ఉమ్మడి సంస్థ "బుద్ధుని జీవిత చరిత్ర"ను తయారుచేసిన హిమాంశురాయ్ నటి. అతని సతీమణి అయిన దేవికారాణి - ఇద్దరూ కలిసి బొంబాయి టాకీసు స్థాపించారు. అనేక సంవత్సరాలు యూరప్ లో వుండి నాటక, సినిమా కళలను అవగాహనం చేసుకొన్న రాయ్ - తమ చిత్రనిర్మాణాన్ని ముందు ద్రష్టులలో కొనసాగించటానికి పూనుకొన్నారు. కొంతమంది జర్మను టెక్నీషియనులు వారిదగ్గరకు వచ్చారు. కాలేజీ నుండి బయటకు వచ్చిన అనేకమంది యువకులకు బొంబాయి టాకీస్‌లో శిక్షణ ఇవ్వబడింది. 1936లో "[illegible]" అనే పెద్ద చిత్రాన్ని బొంబాయి టాకీస్ వారు తయారు చేసి, విడుదల చేశారు. అశోక్ కుమార్, దేవికారాణి నటించిన 'అచ్యుత కన్య' చిత్రం అంటరాని జాతికి చెందిన కన్యకథ. అంతే గాదు. మంచి కుటుంబానికి చెందిన దేవికారాణి సినిమాలలో నటించటం అనేకమంది స్త్రీలకు ధైర్యాన్ని కలుగజేసింది. (శేషం)

షకీలా, ప్రదీప్ కుమార్, జానీవాకర్, హెలెన్ షేక్ ముఖ్తార్ మొదలగు వారితో ఫిలిస్ అండ్ ఫిలింస్ వారు నిర్మిస్తున్న "ఉస్తాదోం కే ఉస్తాద్"కు శ్రీ బ్రిజ్ దర్శకులు; సంగీతం: రవి; నిర్మాత: ఎస్. ఎం. సాగర్.

అంజలీ చిత్ర సమర్పించు వినోద్ ఫిలిమ్స్ వారి "నాగదేవత" లో అంజలీదేవి

నాగదేవత

"సువర్ణ సుందరి"గా, "స్వర్ణమంజరి"గా పసిద్ధ పాత్రలను నటించిన అంజలీదేవి "నాగదేవత"లో కూడా సరిగ్గా అటువంటి పాత్రనే నటించింది. ఇందులో నాయికుడుగా బి. ఎం. వ్యాస్, "పాతాళభైరవి"లో మన శ్రీ ఎస్. వి. రంగారావు నటనను చాల వరకు అనుసరించడం చూస్తాము.

మంత్ర, తంత్ర ప్రధానాలైన జానపదాలలో, పౌరాణికాలలో ట్రిక్ ఫోటోగ్రఫీ వినియోగం చేయడానికి [illegible] వీలు. "నాగదేవత"లో [illegible] కెమెరా ద్వారా ట్రిక్ ఫోటోగ్రఫీలో అలాగే చేసింది. అటువంటివాటిలో పాముల నాట్యం గొప్ప ఒకటి.

ధనాశాపరుడు (బి. ఎం. వ్యాస్) కాపాలికుడు. శక్తి [illegible] సంపాదించాలని, ఆ రహస్యం తెలిసిన నాగకుమారిణి బాధిస్తుండగా నాయకుడు మానవుడు (మహిపాల్) ఎదిరిస్తాడు. మానవుణ్ణి, అతను ప్రేమించి పెండ్లాడిన గంధర్వకన్య (మాలతి, అంజలీదేవి) ధనాశాపరుడు ఎన్నో విధాలుగా హింసిస్తాడు. కడకు మాలతి పాతివ్రత్యం వల్ల దేవి [illegible] చేత నశిస్తాడు.

హిందీ పాటలకు, మాటలకు అనువాదంలో లోపం లేకుండా తెలుగు చేయటం అంత సులభమైంది కాక పోయినా పాటలు, మాటలు చాలవరకు సరిపోయాయి.

మొత్తంపైన అంజలీదేవినటన, వ్యాస్ అనుకరణ, కోదండపాణి సంగీతం, ఇతర సాంకేతికుల కృషి [illegible] సంతృప్తికరంగానూ తయారు చేశారు. [illegible] కళా దర్శకుడు దక్షతగా రచించారు.

ఇంకా [illegible], లీలాచిట్నిస్, నిరంజన్ మొదలుగువారు నటించారు.

నేపథ్య గానం: సుశీల, జానకి, ఎల్. ఆర్. ఈశ్వరి, వసంత, సత్యారావు; దర్శకత్వం: శాంతిలాల్ సోనీ; నిర్వాహణ పాండురంగారావు; విడుదల: ప్రీమియర్.

రవీంద్రా వారి "లక్షాధికారి" లో గిరిజ, రేలంగి

రష్యా చిత్రానికి బహుమతి

ఇగోర్ తలాంకిన్ నిర్మించిన "పరిచయం" అనే సోవియట్ చిత్రానికి వెనిస్ నగర చిత్రోత్సవంలో ప్రథమ బహుమతి లభించింది. [illegible] రూపొందిన "[illegible]" ఫ్రెంచి చిత్రం కూడా యీ బహుమతిలో భాగం పంచుకుంది. ఈ ఉత్సవంలో ప్రథమ బహుమతి, ఎఫ్. రోసీ దర్శకత్వాన తయారైన "నగరం మీద చేతులు" అనే ఇటాలియన్ చిత్రానికి లభించింది.

ఖరగ్‌పూర్‌లో "కురుక్షేత్రం"

ఖరగ్‌పూర్ ప్రవాసాంధ్ర నాటక పరిషత్ రజత నాటకోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక డ్రామాటిక్ నాటక సమాజం "ఆంధ్ర యునైటెడ్ ఆర్టిస్టు" వారిచే "కురుక్షేత్రం" నాటకాన్ని ఇటీవల రవీంద్ర ఇన్‌స్టిట్యూట్ హాలులో ప్రదర్శించారు. కృష్ణ పాత్రను 'అభినవకృష్ణ' బిరుదాంకితులు శ్రీ బందా కనకలింగేశ్వరరావు, అర్జునుడుగా శ్రీ జనా వీరభద్రాచారి నటించారు.

నాటకాల్లో: ఎ.డి. కల్చరల్ సొసైటీ (జంషెడ్‌పూర్) వారి "నేనెవరిని" ఉత్తమ ప్రదర్శనకు; "పంజరం"లో డాక్టర్ శ్రీరాం పాత్రధారి శ్రీ వై. వెంకట్రావుగారి ఉత్తమ నటనకు; నాటికల్లో: నటరాజ కళాసమితి ఖరగ్‌పూర్ వారి "ఆశయాలకు సంకెళ్లు" ఉత్తమ ప్రదర్శనకు; అందులోనే బెస్త పాత్రధారి శ్రీ కె. వి. శ్రీరామమూర్తి ఉత్తమ నటనకు బహుమతులు లభించాయి. శ్రీ బందా వారిచే బహుమతీ ప్రదానం జరిగింది.

◆ ◆ ◆

మొగల్ సామ్రాజ్య గాథకు సంబంధించిన మరొక పంచరంగుల చిత్రం ఇప్పుడు హిందీలో తయారౌతున్నది. అది 'నూర్జహాన్.' శ్రీ ఎం. సాదిక్ దర్శకత్వాన తీసే దీనిలో నూర్జహాన్ గా మీనాకుమారి, జహాంగీర్ గా ప్రదీప్ కుమార్‌లు నటిస్తారు. నిర్మాత షేక్ ముఖ్తార్. ఇదివరలో మొగల్ సామ్రాజ్యాన్ని గురించిన చిత్రాలు "మొఘలే-ఆజం" "తాజ్‌మహల్".

శ్రీ కృష్ణసాయి ఫిలిమ్సువారి 'పెంచిన ప్రేమ''లో భానుమతి

కార్మికవర్గ పోరాటం

(4వ పేజీ తరువాయి)

కాదనివే నానా కుతుకులు వాదిస్తున్నారు. వారి వాదనలు మౌలికంగా తప్పు, వారి నిర్ధారణలు ప్రమాదకరమైనవి. పెట్టుబడిదారీ దేశాలలో కార్మికోద్యమం సాధారణ పురోగతి, ఏమి చూపిస్తున్నది? చైనా నాయకుల నిర్ధారణలకు శుద్ధ విరుద్ధమైన వాస్తవాలను అది నిరూపిస్తున్నది. చిరకాల శాంతికీ శాంతియుత సహజీవనంకోసం సాగించే పోరాటంలో సోవియట్ యూనియన్ తదితర సోషలిస్టు దేశాలు విజయాలు సాధించాయి; పెట్టుబడిదారీ దేశాల్లో కార్మికవర్గం యొక్క పోరాటానికి ఆ విజయాలు ఎంతో సౌలభ్యాన్ని చేకూర్చాయన్న నిర్ధారణను కార్మికోద్యమం పురోగతి ధృవపరుస్తున్నది. అంతర్జాతీయ పరిస్థితి ఉద్రిక్తతను పెంచడమూ, యుద్ధోన్మాదాన్ని రెచ్చగొట్టడమూ, సైన్యం, పచ్చి అభివృద్ధి నిరోధక శక్తుల పెంగుదలకు దారితీస్తాయి; దేశ కార్మికవర్గాన్ని, అంతర్జాతీయంగా కార్మికవర్గం దృఢతరం కావడాన్ని దెబ్బతీస్తాయి.

అదే సమయంలో, శాంతియుత సహజీవనంకోసం సాగించే పోరాటంలో లభించిన విజయాలు, కార్మిక వర్గం యొక్క అగ్రగామిశక్తి ప్రజా బాహుళ్యాన్ని తన వైపు రాబట్టేందుకు తోడ్పడుతాయి, సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా మరింత శక్తివంతమైన పోరాటానికి ప్రజా బాహుళ్యాన్ని ఆకర్షించేటందుకు తోడ్పడుతుంది. అందువల్లనే అమెరికా కమ్యూనిస్టు నాయకుడు గస్ హాల్ చెప్పిన మాటలు ఈ నిర్ధారణనే బలపరుస్తూ మన యుగంలో శాంతియుత సహజీవన విధానం కాక మరే విధానమైనప్పటికీ, అపజయాలకూ, వైఫల్యాలకూ మాత్రమే దారితీయవచ్చునన్నారు.

కార్మిక వర్గ పోరాటాలకూ జాతీయ విముక్తి ఉద్యమానికీ గల సంబంధం

పెట్టుబడిదారీ దేశాల కార్మిక ప్రజా విప్లవ పోరాటాన్ని జాతీయ విముక్తి ఉద్యమంతో సన్నిహిత సంబంధం కలదిగా పరిగణించాలి. మొదటగా ఈ రెండు ఉద్యమాలకూ ఉమ్మడి శత్రువు సామ్రాజ్యవాదం, ఈ ఒక్క అంశమే, సమైక్యమైన విప్లవ క్రమంలో అభివృద్ధి పొందిన పెట్టుబడిదారీ దేశాల్లో కార్మికోద్యమమూ, జాతీయ విముక్తి ఉద్యమముయొక్క [illegible], వాస్తవ ప్రాతిపదికను ఏర్పరుస్తున్నది పెట్టుబడిదారీ దేశాల కార్మికోద్యమం, తమ రాజకీయార్థిక స్వాతంత్ర్యాన్ని దృఢతరం చేసుకోవడానికి పోరాటాలు సాగిస్తున్న ప్రజలను మరింత విస్తృతంగా బలపరుస్తున్నది. ఉదాహరణకు, ఆఫ్రికా [illegible] ప్రజలతో, ఫ్రెంచి కార్మికవర్గంయొక్క పురోగామి [illegible] సన్నిహిత సంబంధాలు. తమదేశ ఏకీకరణకై పోరాటం సాగిస్తున్న ఇండోనేషియా ప్రజలపట్ల నెదర్లాండ్సు శ్రామిక ప్రజలు సంఘీభావాన్ని ప్రదర్శించారు. కడపటి [illegible] ప్రజలు సాగిస్తున్న జాతీయ విముక్తి ఉద్యమ పోరాటాన్ని బ్రిటిష్ కార్మికవర్గం బలపరుస్తున్నది. సామ్రాజ్యవాద దేశాల యొక్క కార్మికవర్గం, గుత్త పెట్టుబడుల పై తీసిన దెబ్బలు సామ్రాజ్యవాదపు మూలస్తంభాలను కదిపివేసి, జాతీయ విముక్తి ఉద్యమానికి తోడ్పడుతున్నాయి.

ఇక జాతీయ విముక్తి ఉద్యమం తన వంతుగా, పెట్టుబడిదారీ పారిశ్రామిక దేశాల్లో కార్మిక వర్గ పోరాటానికి సహాయపడి, తమ శత్రువు బలాన్ని బలహీన పరుస్తున్నది. అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల, వలస [illegible] కుంటున్న దేశాల యొక్క కార్మిక ప్రజా బాహుళ్యం తమ ఉమ్మడి పోరాట ఐక్య సంఘటనను సృష్టించుకోవలసి వున్నది, ఆ సంఘటనను సంరక్షించుకోవలసి వున్నది. అట్టి ఐక్య సంఘటన ఈ రెండు తరహా దేశాలయొక్క కార్మికవర్గమూ, [illegible] పోరాటమూపైన ఎక్కువ ఆధారపడి వుంది. సరిగా ఆ కారణంగా మార్క్సిస్టు - లెనినిస్టులు, చైనా నాయకుల "సిద్ధాంతాల"తో ఏకీభవించలేక పోతున్నారు. చైనా నాయకుల వాదనలు వాస్తవంలో వివిధ దేశాలకు చెందిన శ్రామిక ప్రజల ఉమ్మడి సంఘటన విచ్ఛిన్నం కావడానికి దారితీస్తున్నాయి. ఆధునిక పెట్టుబడిదారీ విధానం యొక్క ప్రధాన ఉత్పత్తి శక్తులు కేంద్రీకృతమై ఉన్న ప్రాంతాలకు చెందిన కార్మిక వర్గాన్ని చైనా నాయకులు "సహాయక" పాత్ర (అప్రధానపాత్ర) వహించే శక్తిగా మాత్రమే పరిగణిస్తున్నారు. దాంతోపాటు పశ్చిమ యూరప్ అమెరికా, కెనడా, జపాను దేశాల కార్మికవర్గంయొక్క విప్లవ శక్తిని ఒక కలంపోటుతో తుడిచివేస్తున్నారు; ప్రపంచ విప్లవం యొక్క ఉమ్మడి లక్ష్యానికి, పెట్టుబడిదారీ దేశాల కార్మికవర్గం చేసిన తోడ్పాటును విస్మరిస్తున్నారు.

గుత్తపెట్టుబడిదారీ వ్యతిరేక ఐక్యత లేకుండా (కార్మికవర్గం అట్టి ఐక్యతను చేకూర్చాలి) సరికొత్త నిర్దిష్టంగా శాంతియుత పద్ధతిలో జయప్రదం కావడం అసాధ్యం. పట్టణ, గ్రామీణ ప్రజా శ్రేణుల విశాల సాధారణ ప్రజాతంత్ర హక్కులకై పోరాడుతాయి. కార్మికవర్గం యొక్క ఐక్యకార్యాచరణ మరింతగా పెరగడం, ఈ ఐక్యతను బలపరచటమే నిర్ణయాత్మకంగా తోడ్పడుతుంది. సోషలిస్టు వ్యతిరేక శక్తుల బలప్రయోగానికిదిగే ప్రయత్నాలు విఫలమౌతాయని, సోషలిజాన్ని బలపరిచే శక్తుల ఆధిక్యత, ఆ వ్యతిరేక శక్తులను కుంఠింపచేసినప్పుడు, శాంతియుతంగా సోషలిజం పరివర్తన పొందడం సాధ్యమన్నది మరువరాదు. గుత్త పెట్టుబడి శక్తుల వ్యతిరేక ఉమ్మడి సంఘటన, కార్మిక వర్గ ఐక్యతా మాత్రమే అట్టి ఆధిక్యతను చేకూర్చగలవు.

ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలు అట్టి ఐక్యతను సాధించడానికి పోరాడుతున్నాయి; సామ్రాజ్యవాదులూ, వివిధ దేశాలకు చెందిన అభివృద్ధి నిరోధక శక్తులూ, సామ్రాజ్యవాద వైఖరి అవలంబించే మితవాద సోషల్ - డెమొక్రాట్ నాయకులూ, కార్మికోద్యమంలో సృష్టించిన చీలికను తొలగించడానికి అట్టి ఐక్యత అవసరం. కార్మికోద్యమంలోగల ఈ చీలికను తొలగించవలసిన కర్తవ్యంగురించి 1960 మాస్కో ప్రకటన స్పష్టంగా పేర్కొన్నది.

కమ్యూనిస్టు పార్టీలు, శ్రామిక ప్రజల ప్రయోజనాలకై వివిధ ప్రాతిపదికలపై పోరాటం జరుపుతున్నాయి. పెట్టుబడిదారీ దేశాల్లో, సోదర కమ్యూనిస్టు పార్టీలు సోషలిజం కోసమూ, ప్రజాతంత్ర హక్కుల కోసమూ కార్యకలాపాలు సాగిస్తున్నారు.

అభివృద్ధిపొందిన పెట్టుబడిదారీ దేశాల్లోని ప్రజల ఆశలనూ, చైతన్యాన్నీ కమ్యూనిస్టు పార్టీలు ప్రతిబింబిస్తాయి. నేటికీ చాలా పార్టీలు, ఎంతో కష్టపరిస్థితుల్లో పని చేయవలసి వస్తోంది. పశ్చిమ జర్మనీ, స్పెయిన్, గ్రీసు, పోర్చుగల్ దేశాల్లో కమ్యూనిస్టు పార్టీ రహస్యంగా పనిచేయవలసి వస్తోంది. అమెరికా కమ్యూనిస్టు పార్టీ కష్టతర పరిస్థితుల్లో పనిచేయవలసి వస్తోంది. అమెరికా సామ్రాజ్యవాదులు కమ్యూనిస్టు పార్టీపై అనేక రకాల నిర్బంధాలనూ, [illegible] సిద్ధాంత యంత్రాంగాన్నీ ప్రయోగిస్తున్నారు. అయినప్పటికీ చైనా నాయకులు, వర్గ పోరాటాల్లో రాటుదేరి, పేరు ప్రఖ్యాతులుగాంచిన అమెరికా, ఇటలీ, ఫ్రాన్సు మొదలగుదేశాల కమ్యూనిస్టు పార్టీలవంటి [illegible] అసమంజసమైన ఆరోపణలను మోపుతున్నారు. అవి విచిత్రమైనవి! చైనా నాయకులిలా విధంగా [illegible] కమ్యూనిస్టు ఉద్యమాన్ని చీల్చాలనీ, [illegible] కలిగే సామ్రాజ్యవాద శక్తుల వలలో పడవసే అవుతుంది.

ఈ పార్టీల నాయకత్వంపై చైనా నాయకులు చేసిన ఆరోపణ ఏమిటి? శాంతియుత సహజీవనం అంటే, ఈ పార్టీల దృష్టిలో దేశాల మధ్య సహజీవనమేకాక, యజమానులకూ, కార్మికులకూ మధ్య సహజీవనమనీ, శ్రామిక ప్రజల [illegible] తీర్చడానికిగాను, సాంఘిక విప్లవలక్ష్యాన్ని ఇవి [illegible] విడిచిపెట్టాయనీ వారు ఆరోపిస్తున్నారు. పార్టీ శాఖలు [illegible], వారు [illegible] విస్మరించవలసిందిగానూ, కేంద్రీకృత ప్రజాతంత్రం యొక్క సిద్ధాంతాలను కాలరాచివేయాలని చైనా నాయకులు కమ్యూనిస్టులకు పిలుపు ఇస్తున్నారు. ఈ పార్టీల్లో విచ్ఛిన్నకర శక్తులను వారు ప్రోత్సహిస్తున్నారు.

పెట్టుబడిదారీ దేశాల్లో సోదరపార్టీలపై పెకింగ్ చేసిన ఆరోపణల్లో రవ్వంతైనా నిజం లేదు. ఆ పార్టీల కార్యకలాపాలుగాని, అవి తీసుకున్న నిర్ణయాలుగాని, చైనా ఆరోపణలను రుజువుపరచటం లేదు. పెట్టుబడిదారీ దేశాల్లో అభివృద్ధి నిరోధక శక్తులు దాడి చేస్తాయనీ, లేదా విప్లవకర పరిస్థితి ఏర్పడుతుందనీ చైనావాళ్ళు [illegible] చెబుతున్నారు. అట్టి పరిస్థితి ఎప్పుడు వస్తుందో, ఎలావస్తుందో ఎవరికీ తెలీదు [illegible] చెప్పి, ఆ "మహోత్తర క్షణం కోసం" ఊరికే చూస్తూ వుండమనీ, విప్లవ కర్తవ్యాలను సాధించడానికి ఎటువంటి కార్యకలాపాలను ఈ పార్టీలను గురిచేస్తున్నారు. [illegible] ఈ పార్టీలు [illegible] లక్ష్యంతో "కొట్టుకు పోతున్నాయ"ని వారిపై [illegible] పిస్తున్నారు.

అసలు విషయమేమంటే, చైనా నాయకులు తీసుకున్న [illegible] పిడివాదంతోనూ, ఒంటెద్దుపోకడతోనూ, జీవితం నుండి వేరుపడినట్టి వైఖరి, గత దశాబ్దంలో వచ్చిన అద్భుతమైన మార్పులను చైనావారు పరిశీలనలోకి తీసుకోవడం లేదు. ఇటలీ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి టోగ్లియాటీ 1956 మార్చిలో ఇటలీ పార్టీ కేంద్ర కమిటీ విస్తృత సమావేశంలో చెప్పినమాటలు నేడు చైనావారు ఆరోపణలకు చక్కని సమాధానం. గత పది సంవత్సరాలలోనూ, ప్రపంచమూ, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమమూ చాల ముందడుగు వేశాయి. ప్రస్తుతవర్గ పోరాటాల కదనంలో, కార్మిక వర్గం యొక్క జాతీయ, అంతర్జాతీయ ఐక్యకార్యాచరణ బలపడింది; గుత్త పెట్టుబడుల వ్యతిరేక పోరాటానికి సాంఘిక ప్రాతిపదిక విస్తరించింది. కమ్యూనిస్టు ఉద్యమం విప్లవ పోరాటంయొక్క జీవితానుభవంతో కూడిన వ్యూహాన్నీ, ఎత్తుగడలనూ రూపొందించింది. (ప్రావ్దా)

ద. రొడీషియా సమస్యపై భద్రతాసంఘంలో బ్రిటిష్ వీటో

ఐరాస, సెప్టెంబరు 18

దక్షిణ రొడీషియాపై ఐరాస భద్రతా సంఘ సమావేశంలో అధిక సంఖ్యాక సభ్యులు బలపరచిన తీర్మానాన్ని బ్రిటన్ నేడు వీటో చేసింది. ఆ దేశంలో అత్యధిక సంఖ్యాకులయిన ఆఫ్రికా జాతీయులకు అధికారం లేకుండా చేసి, శ్వేత జాతి దురహంకారులకు అధికారాన్ని కట్టబెట్టడాన్ని నివారించడం ఈ తీర్మానం లక్ష్యం. తీర్మానాన్ని ఘానా, మొరాకో, ఫిలిప్పైన్సులు కలిసి ప్రతిపాదించాయి.

అక్కడ శ్వేతజాతి ప్రభుత్వానికి విమాన, సైనిక బలాలపై ఆధిపత్యాన్ని అప్పగించవద్దని ఈ తీర్మానం కోరుతోంది.

ఈ తీర్మానం నెగ్గాలంటే పదకొండు మంది సభ్యులున్న భద్రతా సంఘంలో మూడింట రెండువంతుల మెజారిటీ - అంటే ఏడు ఓట్లు రావాలి. దీనికి అనుకూలంగా ఏడు ఓట్లు రాకుండా చేయడానికి బ్రిటిష్ ప్రతినిధివర్గం ఎందుకు విశ్వప్రయత్నం చేసింది. నార్వే, దక్షిణ అమెరికా దేశాల ప్రతినిధులు తటస్థంగా ఉండేలా చేయడానికి ప్రయత్నించింది.

దక్షిణ రొడీషియా విషయమై భద్రతాసంఘం ఎటువంటి తీర్మానమూ చేయకూడదని, అలాచేసే మధ్యాఫ్రికా శాంతియుత అభివృద్ధి కుంటుపడుతుందని బ్రిటిష్ ప్రతినిధి సర్ పాట్రిక్ డీన్, చర్చ సందర్భంలో మొదటినుండి చివరివరకూ వాదించారు.

దక్షిణ రొడీషియాలోని శ్వేత జాత్యహంకార ప్రభుత్వానికి సాయుధ బలాలపై సర్వాధికారాన్ని అప్పగిస్తే, దేశంలో అత్యధిక మెజారిటీగా ఉన్న ఆఫ్రికా జాతీయులపై ఆ ప్రభుత్వం ఆ సాయుధ బలాలను ఉపయోగించే ప్రమాదం ఉందని, ఆఫ్రికా దేశాల ప్రతినిధులు వాదించారు.

నార్వే ప్రతినిధి సీవర్స్ [illegible] తీర్మానాన్ని బలపరుస్తూ ప్రసంగించడంతో, దీనికి మూడింట రెండువంతుల మెజారిటీ లభ్యమని తేలిపోయింది.

తరువాత సమావేశ అధ్యక్షుడు తీర్మానాన్ని ఓటుకు పెట్టగా ఎనిమిది దేశాల ప్రతినిధులు అనుకూలంగా ఓటు చేశారు. అమెరికా, ఫ్రాన్సులు తటస్థంగా ఉన్నాయి. బ్రిటన్ వ్యతిరేకంగా ఓటు చేసి, తీర్మానాన్ని వీటో చేసింది.

వలస విధానానికి సంబంధించిన ఈ అంశంపై బ్రిటన్ తన వీటో అధికారం ఉపయోగించడం విచారకమని ఘానా, మొరాకో ప్రతినిధులు విమర్శించారు.

బ్రిటన్ సంకుచిత వలస ప్రయోజనాలతో వ్యవహరిస్తున్నదని, ఆఫ్రికా ప్రజల జాతీయ ప్రయోజనాలకన్నా వాటికే ప్రాధాన్యం ఇచ్చిందని సోవియట్ ప్రతినిధి నికొలై ఫెదరెంకో విమర్శించారు. ఇదివరకంతా తమకు ఇష్టంలేని తీర్మానాలపై ఓటింగు సందర్భంలో మూడు పశ్చిమదేశాలూ, కొంతమందిని తటస్థంగా ఉండేలాచేసి, కావలసిన మెజారిటీ ఓటు రాకుండా చేసి, ఆ తీర్మానాలను ఓడిపోయేలా చేస్తుండే వారని, కాని ఈసారి అది సాధ్యంకాక పోవడంతో బ్రిటన్ బాహాటంగా వీటో అధికారాన్ని ప్రయోగించడానికి పూనుకోవలసి వచ్చిందనీ, ఆయన అన్నారు.

ఐరాస సర్వసభ్య మహాసభ ఎదుటకి వస్తుంది.

నికోషియా సమావేశం

(1 వ పేజీ తరువాయి)

బలపరచలేదు.

తీర్మానంపై ఓటింగుకు పట్టుబట్టినట్లయితే, చైనావారు అల్పసంఖ్యాకులుగా తేలిపోయేవారని పరిశీలకుల అభిప్రాయం. అటువంటి పరిస్థితిలో ఇక లాభంలేదనుకొని చైనావారు తీర్మానానికి తమ వ్యతిరేకతను మానుకున్నారు.

సోవియట్, భారత ప్రతినిధులు చాలా ఓర్పుతోనూ, దక్షతతోనూ వ్యవహరించారు. మోషి సమావేశంలో చైనావారు కలిగించిన నష్టాన్ని ఈ సమావేశంలో, వీరీ విధంగా వ్యవహరించి పూడ్చారు.

భారత-చైనా సరిహద్దు సమస్యపై భారతదేశం వైఖరి సరియైనదని భారత ప్రతినిధులు అనేక దేశాల ప్రతినిధివర్గాలకు, ముఖ్యంగా ఆఫ్రికా దేశాల ప్రతినిధివర్గాలకు నచ్చచెప్పగలిగారు. అందులోనూ భారతదేశానికి వ్యతిరేకంగా తీవ్రంగా సాగిన ప్రచారాన్ని తిప్పికొట్టి వీరి విజయం సాధించ గలిగారు.

వివాదాస్పదమయిన సమస్యలపై చైనావారి మొండితనంవల్ల, ఈ ఆసియా-ఆఫ్రికా సంఘీభావోద్యమంలో ఐక్యత దెబ్బతిన్నది. నిర్ణయాలు ఏకగ్రీవంగా ఉండాలనే సూత్రం స్థానంలో మెజారిటీ సూత్రం అమలులోకి వచ్చింది.

“కాలపరిమితి లేకుండా ఉపన్యాసాలు సాగించడమూ, బెదిరింపులు చేయడం - ఇటువంటి పద్ధతులు అవలంబించి మోషి సమావేశంలో చైనావారు నెగ్గగలిగారు”, నికోషియా సమావేశంలో అటువంటి ఎత్తుగడలకు తాను లొంగిపోదలచు కోలేదని, సమావేశ అధ్యక్షుడు డాక్టర్ లిస్సారిడ్స్, పి. టి. ఐ. విలేకరితో చెప్పారు.

మోషి సమావేశంలో అనుసరించిన పద్ధతులను నికోషియాలో కూడా అనుసరించడానికి చైనావారు ప్రయత్నించారు.

ఆసియా-ఆఫ్రికా సంఘీభావ సంస్థ నుండి విడిపోతామని కూడా [illegible] బెదిరింపులు సాగించారు. అటువంటి ఎత్తుగడలే అవలంబించారు. కాని, ఇక్కడి ప్రతినిధులు ఆ పన్నాగం గుర్తించారు. వాటికి లొంగలేదు.

ఈ సమావేశంలో చైనావారు ఎంత పూర్తిగా పరాజయం పొందారంటే వారు చేసిన ప్రతి ప్రతిపాదన ఓటింగులో ఓడిపోవడమో లేక ఉపసంహరించుకోవడమో జరిగింది. సమావేశం సమాప్తమయిన సందర్భంలో ఇక్కడి ప్రతినిధులు హర్షధ్వానాలు చేస్తుంటే, చైనావారు చలనం లేకుండా కూర్చున్నారు.

పత్రికలపై ఆర్డినెన్స్‌కు అయూబ్ ఖాన్ సమర్థన

కరాచీ, సెప్టెంబరు 18

దేశంలో [illegible] పత్రికా రచనను అభివృద్ధిచేయడం కోసమే పత్రికలపై ఆర్డినెన్స్ ప్రయోగించబడిందని పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ చెప్పారు.

శ్రీ అయూబ్ ఖాన్ నిన్న రాత్రి సింధ్ రాష్ట్రంలోగల హైదరాబాద్‌లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, పత్రికలు నిందాపూర్వకంగానూ, వక్రంగానూ వార్తలను చిత్రిస్తూ ప్రచురించకుండా సంఘశ్రేయస్సు దృష్ట్యా అరికట్టడం అవసరమని, అందువల్లనే ప్రభుత్వం ఆ శాసనం ప్రవేశపెట్టవలసి వచ్చిందని చెప్పారు.

ఈ కొత్త ఆర్డినెన్సువల్ల పాత్రికేయులకు ఏవిధంగానూ దెబ్బతగులదని, అందువల్ల ఈ ఆర్డినెన్సులోని నిబంధనలు క్రూరంగా ఉన్నాయనడం తగదని, సంఘానికి రక్షణ అవసరమని, అందువల్ల, పత్రికలను అదుపులో పెట్టడం కోసం కొన్ని శాసనాలు అవసరమని ఆయన అన్నారు.

బొకారో ఫ్యాక్టరీకి యంత్ర పరికరాలు

80 శాతం భారతదేశంలోనే తయారు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

బొకారో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి కావలసిన యంత్ర పరికరాలు నూటికి 80 వంతులు భారతదేశంలోనే తయారుచేసుకోవచ్చునని భారతీయ సలహాదారులు చెప్పినట్లు వెలువడిన వార్తలు యదార్థం కావని భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హెచ్. ఎన్. ముకర్జీ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. 40 లక్షల టన్నుల ఉత్పత్తి చేయగల ఫ్యాక్టరీగా దీనిని నిర్మించే ప్రాతిపదికపై, ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నదని, ఇందులో విదేశాలనుండి రావలసిన యంత్ర పరికరాలకు రు 221 కోట్ల 50 లక్షలు కావలసి ఉంటుందని భారతీయ సలహాదార్లు చెప్పారని అన్నారు.

మన దేశంలోనే ఈ యంత్ర పరికరాలను తయారు చేయడానికి ఎంతవరకు వీలయ్యేది యింకా చూస్తామని అన్నారు.

ఎర్నాకులం, సెప్టెంబరు 18

మలనాడ్ కర్షక సంఘం తరఫున అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ జాన్ మంజూరాన్, పి. వి. జకారియాలు కేరళ పర్వతాలలోని ప్రభుత్వ అడవులనుండి కౌలుదార్లను తొలగించడం గూర్చి ప్రధానమంత్రికి, ఇతర మంత్రులకూ నివేదించడానికి ఢిల్లీకి నిన్న బయలుదేరారు.

పాకిస్థాన్‌కు అమెరికా ఆర్థిక సహాయం నిల్పివేస్తే....

ఎట్టి అవాంతర పరిస్థితిని ఎదుర్కొనడానికైనా పాకిస్థాన్ సమాయత్తమవుతున్నదని 'డాన్'

కరాచీ, సెప్టెంబరు 18

అమెరికా, పాకిస్థాన్‌కు ఆర్థిక సహాయం నిల్పుదల చేసినట్లయితే అందువల్ల యేర్పడే ఎట్టి అవాంతర పరిస్థితినైనా ఎదుర్కొనడానికైనా పాకిస్థాన్ సమాయత్తమవుతున్నదని స్థానిక ఇంగ్లీషు దినపత్రిక 'డాన్' ప్రకటించింది.

దేశంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభావం అంచనా వేయడంలో ప్రస్తుతం నిమగ్నమైవున్నారని, ఒకవేళ అమెరికా పాకిస్థాన్‌కు చేస్తున్న ఆర్థిక సహాయాన్ని నిల్పుదల చేసినట్లయితే అభివృద్ధి కార్యక్రమాలు తలక్రిందులు కాగలవని 'డాన్' పేర్కొన్నది.

వచ్చే ఆరు నెలలుగాని, లేదా ఒక సంవత్సరంపాటు దేశం గడ్డు పరిస్థితిని యెదుర్కొనవలసి వుంటుందని, ఈ కాలంలో వ్యయాన్ని తగ్గించుకోవడం ద్వారానేమి, ఇతరదేశాలనుంచి సహాయం పొందడంద్వారానేమి, ఈ గడ్డు పరిస్థితిని ఎదుర్కొనేందుకు అవసరమైన నిధులను సమకూర్చుకొనగలమని ప్రణాళికలు చెప్పినట్లు ఈ వివరాలను ఈ పత్రిక ఉటంకించింది.

అమెరికా నుండిగాని లేదా మరే ఇతర దేశంనుండిగాని పాకిస్థాన్ ఆర్థిక సహాయం యాచించదని, షరతులు లేని ఆర్థిక సహాయాన్నే స్వీకరిస్తుందని 'డాన్' నొక్కి చెప్పింది.

అండమాన్లలో విదేశీ స్థావరాలు

భారత విదేశాంగశాఖ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

అండమాన్ దీవులలో విదేశీ స్థావరాలకు భారతదేశం అనుమతించినట్లు వచ్చిన మాట శుద్ధ అబద్ధమని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

నికోషియాలో జరుగుతున్న ఆఫ్రో-ఆసియా సౌహార్ద్ర కార్యనిర్వాహకవర్గ సమావేశంలో సింహళ ప్రతినిధి ఈ ఆరోపణను చేశారు.

భూగర్భంలో గాస్ గొట్టాలు

సోవియట్‌లో 1500 మైళ్ళ పొడుగున నిర్మాణం

మాస్కో, సెప్టెంబరు 18

ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులోవున్న ఒక ఎడారి ప్రాంతపుగనుల నుండి సోవియట్ రష్యాకు యూరల్స్ దక్షిణానవున్న ఓర్స్క్‌కు 15 వందల మైళ్ళ పొడుగున భూగర్భంలో పైప్ లైన్ వేస్తోందని టాస్ ప్రకటిస్తూంది. బొఖారా (ఉజ్బెకిస్థాన్) నుంచి ప్రారంభమైన ఈ గొట్టాలు ఇప్పుడు చెల్యాబిన్స్క్ వరకూ వేశారు.

దొంగవ్యాపారం చేసే కంపెనీలపై చర్య

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

బ్లాక్‌మార్కెటింగ్ చేశారన్న ఆరోపణ ఆధారంగా ప్రభుత్వం తప్పుచేసిన కంపెనీలపై చర్య తీసుకొని వారి, కోటాలను రద్దుచేసిందని నేడు లోక్‌సభలో శ్రీ భగవా ప్రశ్నకు పరిశ్రమలమంత్రి శ్రీ కానుంగో లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.

పారిశ్రామిక లైసెన్సుల కంట్రోలు చేయబడిన, దిగుమతి చేయబడిన పారిశ్రామిక ముడి సరుకులను దుర్వినియోగం చేసిన కేసులు గత 8 నెలలో 335 వచ్చాయి. ఇవన్నీ విచారణలోనో, విచారణ కావలసి వున్నాయన్నారు.

మిల్లు బట్టల ఎగుమతి

మనదేశంనుండి అమెరికాకు 1961 లో 69.9 లక్షల గజాలు మిలు బట్ట ఎగుమతి అయిందనీ, 1963 జనవరినుండి జూన్‌లోపలనే 2 [illegible] లక్షల గజాలబట్ట ఎగుమతి అయిందని అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయి షా యశపాల్‌సింగ్ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

1962 లో జపాన్, హాంకాంగుల నుంచి వస్త్రాల దిగుమతిపై అమెరికా నిషేధాలు అమలు పరచడంచేత అమెరికాను దిగుమతిదారులు భారతదేశంనుంచి తెప్పించుకొంటున్నారన్నారు. భారతదేశం కోటావస్త్రాలను తయారు చేస్తుండడంచేత జపాను ఆ రకాన్ని ఉత్పత్తి చేయడం మానిందని, అందువల్ల కూడా మన వ్యాపారం పెరిగిందని అన్నారు.

విదేశవ్యవహారాలపై లోక్‌సభలో చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

సెప్టెంబరు 16 వ తేదీ సోమవారం నాడు ప్రధాన మంత్రి అంతర్జాతీయ పరిస్థితుల మీదా, ప్రభుత్వ విదేశాంగ విధానం మీదా లోక్‌సభలో తీర్మానాన్ని ప్రవేశపెడతారు.

ఈ విషయాన్ని నేడు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా లోక్‌సభలో ప్రకటించారు.

లోక్‌సభ సమావేశం సెప్టెంబరు 21 వరకూ జరుగుతుంది.

'క్యూబాపై దాడి అత్యంత ప్రమాదకరం'

అటువంటి చర్య అమెరికా, యూరప్ ప్రజలకు విచారం కల్గించుతుందని కెన్నెడీ

వాషింగ్‌టన్, సెప్టెంబరు 12

క్యూబాపై దాడిచేయుటం అనేది అత్యంత ప్రమాదకరమయిన చర్య అని అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ నేడు పత్రికా గోష్ఠిలో స్పష్టం చేశారు.

అటువంటి చర్య అమెరికా ప్రజలకే గాక యూరప్ కంతటికీ విచారాన్ని మాత్రం తెచ్చిపెట్టగలదని ఆయన అన్నారు. అందువల్ల క్యూబాపై దాడి చేయాలన్న ప్రతిపాదనతో “ఏకీభవించను” అని అన్నారు.

కమ్యూనిజాన్ని ఓడించేందుకు దక్షిణ వియత్నాం చేపట్టే విధానాలను అమెరికా బలపరుస్తుందని చెప్పారు. కొన్ని విధాలుగా వియత్నాం ప్రజలకు మాకు మధ్య అంగీకారంవుంది అన్నారాయన.

దక్షిణ వియత్నాంలో కమ్యూనిజానికి వ్యతిరేకంగా జరిగే యుద్ధంలో 25,000 మంది అమెరికా వారు పాల్గొంటున్నారు. కమ్యూనిజానికి వ్యతిరేకంగా జరిగే పోరాటాన్ని మేము బలపరుస్తామని ఆయన అన్నారు.

ఈ [illegible]లో ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశంలో మాట్లాడేందుకు తాను సన్నద్ధమవుతున్నట్లు కూడా ఆయన తెలియజేశారు. అయితే ఆయన ఐరాసలో ఏ తేదీన ప్రసంగించేది ఖచ్చితంగా తెలియ చేయలేదు.

సోవియట్ విదేశాంగమంత్రి గ్రోమికోతో వాషింగ్‌టన్‌లో తాను సంభాషణలు జరప వచ్చునని అన్నారు. అలాగే ఐ. రా. స. సమావేశానికి వచ్చే వివిధ దేశాల విదేశాంగ మంత్రులతో సమాలోచనలు జరపవచ్చునని తెలియజేశారు.

కమ్యూనిస్టు చైనాతో పాకిస్థాన్ పొత్తు పెట్టుకుంటుందని తాను అనుకోవటం లేదని చెప్పారు.

“భారతదేశం గనుక ఇంకా సైనికంగా బలపడితే తాము చైనాతో పొత్తు పెట్టుకుంటామని అయూబ్ ఖాన్ అన్నట్లున్న వాషింగ్‌టన్ పోస్టు పత్రిక వార్తను కెన్నెడీ దృష్టికి తీసుకురాగా ఆయన పై విధంగా అన్నారు.

పబ్లిక్ రంగంలో ఎరువు ఫ్యాక్టరీలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

ప్రయివేటు రంగంలో ఎరువుల ఫ్యాక్టరీలను స్థాపించడానికి పారిశ్రామికులు వెనుకాడుతున్నందువల్ల ఇప్పుడు ప్రభుత్వం ఎరువుల ఉత్పత్తి యావత్తూ ప్రభుత్వ రంగంలో ఉండేట్లు చూడవలసి ఉంటుందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం లోక్‌సభలో తెలియజేశారు.

తృతీయ ప్రణాళికా కాలంలో ఎరువుల ఉత్పత్తి లక్ష్యం పూర్తిగా సాధ్యం కాకపోవచ్చునని అన్నారు.

సింహళంలో సాహిత్య దినోత్సవాలకు భారత ప్రతినిధులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18

సింహళ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ‘సాహిత్య దినం’ ఉత్సవాలలో భారతదేశం తరఫున ముగ్గురు ప్రఖ్యాత సాహితీవేత్తలు పాల్గొనబోతున్నారు.

రెండు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలు రేపు ప్రారంభమౌతాయి.

ఆ ముగ్గురు సాహితీవేత్తల పేర్లు ఇవి:

శ్రీ జైనేంద్రకుమార్ (హిందీ)
శ్రీ వి. [illegible]కర్ (మరాఠీ) శ్రీ జగన్నాథన్ [illegible]

సింహళ ప్రభుత్వ ఆహ్వానంపై కేంద్ర ప్రభుత్వ శాస్త్రీయ పరిశోధన, సంస్కృతి వ్యవహారాల మంత్రిత్వశాఖ ఈ ముగ్గురిని పంపుతున్నది.

కేరళ బస్సు రేట్లు తగ్గింపు సమస్య

శాసనసభలో కమ్యూనిస్టు తీర్మానం

తిరువనంతపురం, సెప్టెంబరు 18

హెచ్చించిన బస్సు రేట్లను తగ్గించవలసిందిగా కోరుతూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. రవీంద్రన్ ప్రతిపాదించిన అనధికార తీర్మానాన్ని కేరళ శాసనసభ నేడు నిరాకరించింది.

రవాణాశాఖ మంత్రి శ్రీ కె. టి. అచ్యుతన్ తీర్మానంపై జరిగిన చర్చకు జవాబిస్తూ బస్సు రేట్లను పెంచడానికిగల కారణాలను వివరించారు, రాష్ట్రంలో రవాణా సర్వీసులకు సంబంధించిన అన్ని విషయాలను పరిశీలించడానికి ముగ్గురు సభ్యులతో కూడిన ఒక కమిటీని నియమించామని, ఆ కమిటీ నివేదిక వెలువడే వరకూ వేచి వుండవలసిందిగా సభ్యులను కోరారు.

రవాణా కార్మికుల పరిస్థితులను మెరుగుపరచేందుకు కొన్ని చర్యలను తీసుకొన్నామని, అందువలనకూడా బస్సు రేట్లను పెంచవలసి వచ్చిందని మంత్రి సమర్థించుకున్నారు.

ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే ఈ రాష్ట్రంలోని బస్సురేట్లు అంత హెచ్చు కావని కూడా మంత్రి చెప్పారు.

నాగపూర్ డిటెన్యూల హెబియస్ పిటిషన్ త్రోసివేత

నాగపూర్, సెప్టెంబరు 18

తమను డిటెయిన్ చేస్తూ జారీచేయబడిన ఆర్డరు చట్టవిరుద్ధమని సవాలు చేస్తూ ఆరుగురు కమ్యూనిస్టు డిటెన్యూలు దాఖలు చేసుకున్న హెబియస్ పిటిషన్‌ను నాగపూర్‌లోని బొంబాయి హైకోర్టు డివిజన్ బెంచి డిస్‌మిస్ చేసింది.

ఆ ఆరుగురు డిటెన్యూల పేర్లు: ఎ. బి. బర్ధన్, యస్. కె. సన్యాల్, బి. పి. కాశ్యప్, యస్. టి. మసుర్కార్, యస్. చావర, భయ్యాలాల్ సముద్రే.

డివిజన్ బెంచి తీర్పుపై సుప్రీమ్‌కోర్టుకు అప్పీలు చేసుకోవడానికి అనుమతిని కూడా నిరాకరించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పునరుజ్జీవన చర్యలు

సబ్‌కమిటీ నివేదికకు పి.సి.సి. కార్యవర్గం ఆమోదం

హైదరాబాద్, సెప్టెంబరు 18

రాష్ట్రంలో కాంగ్రెసుసంస్థ పునరుజ్జీవనానికి, సంస్థ వ్యవస్థను పునర్నిర్మాణము చేయడం, సంస్థ కార్యకలాపాలను వివిధ స్థాయిలలో విస్తరింపడం, శాసనసభా పార్టీశాఖ, నిర్మాణశాఖల మధ్య పరస్పర అవగాహన, గౌరవం పెంపొందడం, సంస్థను పునర్జీవనం చేయడం కోసం సభ్యులకు రాజకీయ పరిజ్ఞానం కలిగించడానికి శిక్షణ ఇవ్వడం మున్నగు కార్యక్రమాలు చేపట్టవలసి వుంటుందని నేడిక్కడ సమావేశమైన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గం నిర్ణయించింది.

కాంగ్రెసు సంస్థ పునరుజ్జీవనంకోసం ఎ. ఐ. సి. సి. జారీచేసిన సర్క్యులర్ ప్రాతిపదికపై, రాష్ట్ర కాంగ్రెసు నియమించిన సబ్‌కమిటీ రూపొందించిన నివేదికను కార్యవర్గం ఆమోదించింది.

యాక్టివ్ సభ్యులకు కనీస విద్యా ప్రమాణం ఉండాలని ఈ నివేదిక సూచించింది.

ధరల స్థిరీకరణకు పార్లమెంటు కమిషన్

రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుని తీర్మానంపై చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

అత్యవసర వస్తువుల ధరలు పెరిగి పోవటంపట్ల నేడు రాజ్యసభలో ప్రసంగించిన సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తపరిచారు.

ధరలను నిలకడగా అట్టే పెట్టడానికి తగిన సూచనలు చేయటానికి పార్లమెంటరీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రవేశపెట్టిన అనధికార తీర్మానంపై జరుగుతున్న చర్చ సందర్భంలో సభ్యులు యీ విషయాన్ని వ్యక్తంచేశారు.

శ్రీ అర్జున్ అరోరా (కాం) యీ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

ఆర్థికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీమతి తారకేశ్వరి సిన్హా చర్చలో జోక్యం కల్గించుకొని, ధరల పరిస్థితిని ప్రభుత్వం కనిపెట్టి ఉంచుతోందని, నికరంగా ధరలు పెరిగినప్పుడు సరియైన చర్యలు తీసుకుంటోందని తెలియజేశారు. అయితే యీ సమస్య చాలా క్లిష్టమైందని, దీనికి తాత్కాలికంగానూ, శాశ్వతంగానూ ఉండేవి, ప్రాంతీయంగా ఉండేవి, ప్రాంతీయ భాగాల్నిబట్టి ధరవరలు ఉంటూ వున్న, అందువల్ల విడివిడిగా వీటిని పరిష్కరించడానికి పూనుకోవాలని తెలియజేశారు. ధరల విధానాన్ని, ఆర్థిక విధానాలను కలిపి ఆలోచించాలన్నారు.

ఉన్నతాధికార కమిటీ చేస్తున్న పనిని ప్రస్తావించి, సరఫరాపై కంట్రోలు విధానాన్ని, చౌకదుకాణాలు ఎక్కువ చేసే విషయాన్ని గురించి, దొంగ నిల్వల అరికట్టే విషయం, సాంఘిక వ్యతిరేక విధానాలు అరికట్టే విషయం పరిశీలిస్తున్నదని తెలియజేశారు.

ఈ సందర్భంలో శ్రీ అరోరా ప్రసంగిస్తూ, అశోక్ మెహతా కమిటీ ఆహార పదార్థాల హోల్‌సేల్ వ్యాపారాన్ని సంఘపరం చేయాలని చేసిన సూచనను ప్రభుత్వం అమలు జరపనందుకు తమ విచారాన్ని తెలియజేశారు.

శ్రీ రోహిత్ దావే మొదలైనవారు మాట్లాడుతూ, చౌకదుకాణాలు ఎక్కువ చేయాలనీ, పప్పుధాన్యాలను, ఇతర అత్యవసర వస్తువులు తగినంతగా వాటికి సరఫరా అయ్యేట్లు చూడాలని కోరారు.

శ్రీమతి సిన్హా ప్రసంగిస్తూ అమలు జరపటానికి ఉన్నత స్థాయి యంత్రాంగం కావాల్సిన హోల్‌సేల్ కంట్రోల్ల విధానం కంటే, వ్యాపారాన్ని సహకార రంగంలో అభివృద్ధి చేయటం ఎక్కువ లాభదాయకమని ప్రభుత్వం భావిస్తోందన్నారు. [illegible] సహకార సంఘాలను నడపటానికి ప్రజాసంస్థలు ముందుకువస్తే ప్రభుత్వం పూర్తి [illegible] ఇస్తుందని హామీ ఇచ్చారు. దేశం మొత్తంమీద [illegible] చౌకదుకాణాలు తెరిచామని, కావాల్సినన్ని చౌకదుకాణాలు తెరవటం రాష్ట్ర ప్రభుత్వాలను కోరామని చెప్పారు.

కేంద్రం సలహా ప్రకారం రాష్ట్రప్రభుత్వాలు, వ్యవసాయ వస్తువుల ధరల నిర్ణయంలోను, సేకరణలోను, ఒకే రకమైన, సమానమైన విధానాలను అనుసరించాలన్నారు.

బియ్యం, టీ, వెన్న, పంచదార మొదలైనవాటి ధరలు పెరిగాయని అంగీకరిస్తూ, ఇందుకు ఉత్పత్తి తగ్గుదలే కారణమన్నారు. మిల్లు బట్టల ధరలు నికరంగా ఉన్నాయన్నారు. అన్ని రాష్ట్రాలలోనూ ధరలు ఒకేరకంగా లేదని, కొన్ని కేంద్రాలలో రవాణా ఖర్చుల ప్రభావం ధరలపై ఉందని తెలియజేశారు. కొన్ని రంగాలలో ధరల పెరుగుదలను తగ్గించటం సాధ్యం కాదని, అభివృద్ధికర ఆర్థికవిధానంలో యిది అనివార్యమని తెలియజేశారు.

బ్యాంకుల అప్పులివ్వటం వలన, లోటు ఆర్థిక విధానంవలన ధరలు పెరుగుతున్నాయని వచ్చిన విమర్శను ప్రస్తావించి, 1962-63 సంవత్సరంలో 120 కోట్లరూపాయలు బ్యాంకుల తిరిగి వసూలు చేశాయని, అందువలన ఈ పరిస్థితికి బ్యాంకుల కారణమనటం సరికాదన్నారు.

సాంఘిక వ్యతిరేకశక్తులను అణచటం ప్రధానంగా ప్రభుత్వ బాధ్యత అయినప్పటికీ, [illegible] ప్రజాభిప్రాయం కూడా వీటిని అరికట్టడానికి కావాలన్నారు. పార్లమెంటరీ కమిషన్‌ను వేయటానికి ప్రభుత్వం అంగీకరించదన్నారు.

శ్రీ నిరేన్ ఘోష్ (కమ్యూ) ప్రసంగిస్తూ, తీర్మానాన్ని బలపర్చారు. పెద్ద బడావారు స్వేచ్ఛగా వ్యవహరించటానికి ప్రభుత్వం అవకాశం యిస్తోందని విమర్శించారు.

ఎ ఐ సి.సి. మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ బల్వంతరాయ్ మెహతా గుజరాత్ వ్యవహారాల [illegible] వెళ్లారు.

ఆంధ్రలో మహావిజ్ఞాపన సభలు ఊరేగింపులు

(1 వ పేజీ తరువాయి)

8½ గంటలనుండి 9 గంటలవరకు పట్టణంలోని ప్రధాన వీధులగుండా సాగింది. ఆ తరువాత శ్రీ దూళిపాళ రాఘవయ్యగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. సభకు 8 వేలమంది హాజరయ్యారు. రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ చండ్ర రాజేశ్వరరావు, పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ అట్లూరి సీతారామయ్యగారు, శాసన సభ్యులు శ్రీ గంజి రామారావు గారు మహావిజ్ఞాపనోద్యమం గురించి మాట్లాడారు. ఊరేగింపులోనూ, బహిరంగ సభలోను తాలూకాలోని అన్ని గ్రామాల నుండి వచ్చిన రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

ఏలూరులో

మహావిజ్ఞాపనోద్యమం సందర్భంలో నేటి సాయంత్రం 7 గంటలకు కళా[illegible]లో బహిరంగసభ జరిగింది. పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఆచంట సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. శాసనసభ్యులు శ్రీ అత్తలూరి సర్వేశ్వరరావుగారు మహావిజ్ఞాపన పత్రంలోని అంశాలను వివరిస్తూ ప్రజాశాంతి, దేశ రక్షణకు ఈ కార్యక్రమం ఎంతో అవసరమని అన్నారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నెక్కలపూడి రామారావుగారు మాట్లాడుతూ ప్రజలకోర్కెలను ప్రతిబింబించడమే మహావిజ్ఞాపన ప్రధాన ప్రథమ ఉద్దేశ్యమన్నారు. ఇది ప్రథమ చర్య మాత్రమేనని, ఈ కోర్కెల సాధనకు ఇంకా ఉద్యమం సాగాలని అన్నారు. తమ కోర్కెలను నెరవేర్చకపోతే సమ్మెలకు దిగుతామని బొంబాయి కార్మికవర్గం అప్పుడే హెచ్చరించిందని దీనిని ప్రభుత్వం గమనించాలని అన్నారు. అత్యవసర పరిస్థితిని తొలగించాలని, పౌర హక్కులను పునరుద్ధరించాలని, జైళ్లలోని రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని కోరారు. సామ్రాజ్యవాదులతో కలిసి ఏర్పడిన [illegible]ని, వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని కోరారు.

ఉపన్యాసాల తర్వాత డాక్టర్ రాజారావు, శ్రీ సుబ్బారావు, శ్రీ అల్లూరి, శ్రీ నోరి నారాయణమూర్తిగార్ల మృతికి సంతాపం వెలిబుచ్చుతూ వారి సంస్మృతికి రెండు నిమిషాలు మౌనంగా నిలబడ్డారు.

జాతీయ అత్యవసర పరిస్థితిని రద్దు చేయాలనీ, డిటెన్యూలను విడుదల చేయాలని కోరుతూ తీర్మానాలు చేశారు.

ఒంగోలులో

ఈ నెల సాయంత్రం 5 గంటలకు బ్యాండు వాయిద్యాలతో 400 మంది నినాదాలు యిస్తూ కలెక్టరు ఆఫీసు దగ్గరకు మహావిజ్ఞాపన పత్రంతో రాయబారం వెళ్లారు.

స్థానిక శాసనసభ్యులు శ్రీ వి. వి. సుబ్బనారాయణ, కల్లూరి అంకయ్య, షేక్ ఇలా సాహెబ్ గార్లు 40 గ్రామాలనుండి 15 వేల సంతకాలు కల మహావిజ్ఞాపన పత్రాలను కలెక్టరుకు సమర్పించారు.

ప్రతినిధులు చెప్పినదాని కలెక్టరు సావధానంగా విని, పత్రాలను ప్రభుత్వానికి పంపుతానని వాగ్దానం చేశారు.

రాత్రి 9 గంటలకు జరిగిన సభలో శ్రీ బి. వి. యస్. నారాయణ, తదితరులు మహావిజ్ఞాపనపత్ర ప్రాశస్త్యాన్ని వివరించారు.

సభకు శ్రీ సాంబయ్యగారు అధ్యక్షత వహించారు.

రేపల్లెలో బంజరు నార్ల మెమోరాండం

రేపల్లె, సెప్టెంబరు 13

రేపల్లె తాలూకాలోని వివిధ గ్రామాలకు చెందిన 500 మంది ప్రతినిధులతో బంజరు సాగుదార్ల సమావేశం జరిగింది. సమావేశం అనంతరం తహసీల్దార్ వద్దకు ఊరేగింపుగా రాయబారం వెళ్ళి బంజరు భూములకు సాగుదార్లకు పంచాలనీ, పేదల ఇండ్లస్థలాలకు పట్టాలివ్వాలనీ కోరారు. అలాగే మహావిజ్ఞాపన పత్రాన్ని కూడా తహసీల్దారుకు అందజేశారు.

అంతకుముందు జరిగిన ప్రతినిధుల సభలో శ్రీ [illegible] పిచ్చయ్య, కొరటాల సత్యనారాయణ, శ్రీ రాములు గార్లు మాట్లాడారు.

ప్రతినిధులు చెప్పినదానిని తహసీల్దారు సావధానంగా విని తగు చర్యలు తీసుకుంటానని వాగ్దానం చేశారు. (వి. వి.)

గుంటూరు రెవిన్యూ అధికారులకు 25 వేల సంతకాల సమర్పణ

గుంటూరు, సెప్టెంబరు 18

పెదకాకాని బ్లాకులో 19 గ్రామాలలోను, గుంటూరు పట్టణంలోను 25 వేల మంది సంతకాలు చేసిన మహావిజ్ఞాపన పత్రాలను నేడు శాసనసభ్యులు శ్రీ కనపర్తి నాగయ్య, పెదకాకాని బ్లాకు కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ [illegible], తదితరులు రెవెన్యూ అధికారులకు సమర్పించారు.

పెదకాకాని, వెనిగండ్ల గ్రామంలో 25 మందితో ఒక దళం మహావిజ్ఞాపన కోర్కెలను ప్రచారం చేశారు. దళానికి శ్రీ [illegible] నాగభూషణం నాయకత్వం వహించారు. రాత్రి అదే గ్రామంలో సభ జరిగింది. బ్లాక్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కొమ్మాల శివారెడ్డి మాట్లాడారు.

బహిరంగసభకు శ్రీ కనపర్తి నాగయ్యగారు అధ్యక్షత వహించారు. విశాఖజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎమ్. వి. భద్రం, పెదకాకాని బ్లాకు శాసనసభ్యులు శ్రీ పంగులూరి కోటేశ్వరరావు, మంగళగిరి శాసనసభ్యులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ, తూ. గోదావరి జిల్లా ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ జి. ఎస్. బాలాజీదాస్, పత్తిపల్లి నియోజకవర్గ సభ్యులు శ్రీ వాదిలాల గోపాలకృష్ణయ్యగార్లు మాట్లాడారు.

ఉయ్యూరులో ఊరేగింపు

మహావిజ్ఞాపన పత్రాలు పార్లమెంటుకు సమర్పించబడిన సందర్భంలో కృష్ణాజిల్లా ఉయ్యూరులో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన ఊరేగింపు, బహిరంగ సభ జరిగాయి.

ఈ ఊరేగింపులో చుట్టుపట్ల 30 గ్రామాలనుండి అయిదువందలమంది పాల్గొన్నారు. “నిర్బంధపొదుపు పథకాన్ని రద్దు చేయాలని, బ్యాంకులను, విదేశీ వ్యాపారాన్ని జాతీయం చేయాలని” మొదలైన నినాదాలతో ఊరేగింపు సాగింది. తరువాత జరిగిన బహిరంగ సభకు [illegible] పంచాయతీ అధ్యక్షులు శ్రీ బండి వెంకటకృష్ణయ్యగారు అధ్యక్షత వహించారు. రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ కడియాల గోపాలరావు గారు మహావిజ్ఞాపన ప్రాముఖ్యాన్ని వివరించారు.

అగతవరప్పాడు గ్రామంలో సభ

మహావిజ్ఞాపన పత్రం సమర్పణ సందర్భంలో పెదకాకాని బ్లాక్ అగతవరప్పాడు గ్రామంలో పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కోటారు సూర్యనారాయణ అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ కొమ్మాల శివారెడ్డి మొదలగువారు మహావిజ్ఞాపనోద్యమం ప్రాముఖ్యతనుగురించి ప్రసంగించారు.

విజయవాడలో సభ

మూడు వేల మందితో కొత్తపేటలోని కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం నుండి ఊరేగింపు సాయంత్రం ఆరుగంటలకు బయలుదేరి, “అధిక పన్నులు రద్దు చేయాలి” “అధిక ధరలను తగ్గించాలి” “నిర్బంధ పొదుపు పథకం రద్దు చేయాలి” “బ్యాంకులను, విదేశీ వ్యాపారాన్ని జాతీయం చేయాలి.” “బంగారు కంట్రోలు చట్టం రద్దు చేయాలి” అనే నినాదాలతో, బ్యానర్లతో అరుణపతాకాలతో పట్టణంలోని ముఖ్య వీధులలో ఊరేగింపు జరిపారు.

విజయవాడ పట్టణంలోనూ, పరిసర ప్రాంతాలలోనూ “బంజరుభూములకు పట్టాలివ్వాలి” “అధిక పన్నులను రద్దుచేయాలి” అని కోరుతూ లక్షా రెండువేల సంతకాలు చేయించిన పత్రాలను ఊరేగింపుగా తీసుకువెళ్ళి విజయవాడ సబ్ కలెక్టరుకు సమర్పించారు. దీనికి పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ టి. వెంకటేశ్వరరావు, శ్రీ ఉప్పలపాటి రామచంద్రరాజు, శ్రీ బూరాడ సీతారామయ్య, జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పాటిబండ్ల కోదండరామయ్య, విశాలాంధ్ర విజ్ఞాన సమితి జనరల్ మేనేజరు శ్రీ చలసాని వాసుదేవరావు గార్లు నాయకత్వం వహించారు.

ఊరేగింపు అనంతరం గవర్నరుపేటలో [illegible]లో ఆంధ్ర సిమెంటు కంపెనీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ యస్. వి. సుబ్బరాజుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

శ్రీ బూరాడ సీతారామయ్యగారు ప్రదర్శన ఉద్దేశాలను వివరించారు.

శ్రీయుతులు రామచంద్రరాజు, కోదండరామయ్య, వెంకటేశ్వరరావు గార్లు మహావిజ్ఞాపనపత్ర ప్రాముఖ్యాన్ని వివరించి, ఈ ఉద్యమంద్వారా ఇప్పటికే కొన్ని మంచి ఫలితాలు సాధించామని, అయితే వీటితో తృప్తి పడక, మహావిజ్ఞాపన పత్రంలోని అంశాలను పూర్తిగా సాధించేవరకు తీవ్ర ఆందోళన చేయాలని, ఈ ఉద్యమానికి ప్రజాస్వామిక శక్తులు కూడా అండగా నిలబడాలని, ప్రభుత్వం కనుక యీ ప్రజా కోర్కెలను మన్నించకపోతే, మరింత పట్టుదలతో యీ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలని కోరారు.

తర్వాత మహావిజ్ఞాపన పత్రంలోని అంశాలను బలపరుస్తూ తీర్మానించారు.

ప్రసిద్ధ నటుడు, దర్శకుడు డాక్టర్ రాజారావు గారి అకాలమరణానికి సంతాపం తెలియజేస్తూ మరొక తీర్మానం ఆమోదించారు. (వి. వి.)

కరీంనగర్‌లో

అధిక ధరలు తగ్గాలని, బంజరు భూములకు పట్టాలివ్వాలని, నిర్బంధ పొదుపు పథకాన్ని రద్దు చేయాలని కోరుతూ 100 మంది రైతులు కరీంనగర్ జిల్లా కలెక్టరుకు మహావిజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

తరువాత జరిగిన బహిరంగసభలో బద్దం ఎల్లారెడ్డి, డా॥ వెంకటేశ్వరరావు గార్లు మాట్లాడారు.

నిబంధనల ప్రభావం

(1 వ పేజీ తరువాయి)

కార్డును తప్పనిసరిచేసే సూచనలు కనపడుతున్నాయి. 14 కారట్లకంటే ఎక్కువ వన్నెగల బంగారు నగలను చేసేటందుకు స్వర్ణకారులకు అనుమతి యిచ్చే అవకాశాలు కూడా వున్నాయి.

బంగారు కంట్రోలు బోర్డు అధ్యక్షుడు శ్రీ జి. బి. కోటక్ పరిస్థితిని గురించి ఒక సభ్యుడు ప్రశ్నించగా ఆయన ఒక లేఖలో రాజీనామా ఇస్తానని మరొక లేఖలో పదవిలోనే వుంటానని తెలియజేశారని ఆర్థికశాఖా మంత్రి అన్నారు.

స్వర్ణకారుల [illegible] మద్రాసు రాష్ట్రానికి తగినన్ని నిధులు ఇవ్వలేదని ఒక సభ్యుడు అన్నట్లు తెలుస్తున్నది. జీవిత భీమాసంస్థ తన నిధులను ఏదో ఒక ప్రాంతంలో మాత్రమే పెట్టుబడి పెట్టరాదని ఆయన అభిప్రాయపడ్డారు.

ధరలవిధానాన్ని గురించి సమావేశంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేయబడ్డాయి. దేశంలో నోట్లచలామణీ వలన ధరలు పెరిగినట్లు ఒక సభ్యుడు వాదించగా మరొకరు ప్రతిసంవత్సరం విధిస్తున్న పరోక్ష పన్నుల వలన ధరలు పెరుగుతున్నాయని అన్నారు. ఇందుకు సమాధానంగా ఆర్థికశాఖామంత్రి ఉత్పత్తిని పెంపొందించడమే ఉత్తమ పరిష్కారమని అన్నారు. ఉత్పత్తి పెరగనప్పుడు వినియోగంపై కంట్రోళ్లు విధించవలసి వస్తుంది.

ప్రజా కళాకారుడు రాజారావు

(5వ పేజీ తరువాయి)

...[illegible]హించారు. మేమంతా ఆ కార్యక్రమాలలోనైనా ఆయనే మానాయకుడు. ఆయనతో పాటూ, సహాయకారు శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావుగారు.

ఆయన నిర్వహించిన కళారూపాలు

విశాలాంధ్ర ప్రథమంగా ప్రవేశ పెట్టబడిన కార్యక్రమం ప్రాచీన కళారూపాలను పునరుద్ధరించడం వాటన్నిటినీ దేశభక్తి కార్యక్రమానికి వినియోగించడం. ఆవిధంగా బుర్రకథ, [illegible], పిచ్చుకుంటులకథ, జముకుల కథ దప్పులు, కోలాటం, చెక్క భజన, డప్పులనృత్యం, సమష్టి నృత్యాలు, సమష్టి గేయాలు, గొలసుద్దులు, ఫకీరు, [illegible], జంతి పెట్టె మొదలైన విచిత్ర వేషాలు, హరికథ, నాటకం, నాటిక మొదలైన ఆంధ్ర ప్రాచీన కళారూపాలన్నిటినీ పునరుద్ధరించి కళారూపం పొందించారు, సాహిత్యాన్ని ప్రస్తుత పరిస్థితులకు తగినట్లు అన్వయింపజేసి, ఆ కళారూపాల స్థాయిని, వాటి [illegible] తీర్చిదిద్దే వారు. అందుకే ఆ ప్రాచీన కళారూపాలు గాని, ఆ కళాకారులుగాని ఏ ప్రాంతంలో వున్నా అక్కడకు నాట్యమండలి సభ్యుల్ని పంపించి ఆ కళారూపాల ప్రాశస్త్యాన్ని తెప్పించేవారు.

మంచి నర్తకుడు

రాజారావుగారు మంచి నర్తకుడు. ఆనాటి ప్రదర్శనాలలో ఆయన ఎర్రసైనికుని నృత్యంచేస్తే ఆ ప్రదర్శనాకే అందం. హిట్లరు పతనం వీధి నాటకంలో కర్రి కత్తి తీసుకుని హిట్లరును అంతం చేసే దృశ్యంలో పాతిమార్చేటప్పుడు ఆయన ఎర్రసైనికుడుగా ప్రళయ తాండవ నృత్యంలో నటరాజనృత్యం చేసినట్లుండేది.

ప్రెస్‌వర్కర్ నాటకంలో నాటక ప్రారంభంలోనే నిక్కరేసుకుని ప్రెస్‌వర్కర్ గా డ్యాన్సుచేస్తూ రంగస్థలంలో ఈ ప్రక్కనుండి ఆ ప్రక్కవరకు నృత్యంచేస్తూ, అక్షరాలను కంపోజు చేస్తూ, తరువాత ప్రెస్ మీద ఎక్కించడం, ప్రెడిల్ త్రొక్కడం, ఒక చేతితో అచ్చయిన కాగితాలను తీయడం, తెల్ల కాగితాలను మెషిన్‌కు అందించడం మానసా వుండే ప్రెస్‌వర్కర్ జీవితం కండకట్టినట్లుండేది. అలాగే పాము కాటుతిన్న పాములవాడుగా అద్భుతంగా నృత్యం చేసేవాడు. ఆయన నృత్యం లాలిత్యంతో నిండుకొనివుండేది కాదు. ప్రకటనాన్ని - ఉద్రేకాన్ని కలిగించేదిగా వుండేది.

ప్రజా వైద్యుడు

ఆయన డాక్టరుగా ఎన్ని లక్షల మందికి చికిత్స చేశారు. ఆయనకు వృత్తి వైద్యం చేయడం ఆనందకరమైన వ్యసనం. ఆయన జీవితంలో ఇంతవరకు ఎవ్వరికీ ఎప్పుడూ, ఈ కేసుకు, ఈ జబ్బుకు, ఈ ఆపరేషన్‌కు, ఈ సలహాకు ఇంతడబ్బివ్వాలని కోరని డాక్టరు. ఇవ్వని వారిని ఇవ్వమనేదన్నా చూసేవాడూ కాదు. ఫీజు ఇవ్వకపోయినా మరోసారి చికిత్సకు వచ్చినా మందహాసంతో మందులిచ్చి పంపించే మంచి డాక్టరు. డబ్బుకోసం జబ్బును సాగదీసే డాక్టరు కాదు. డాక్టరుగా కాక, రోగికి సన్నిహితమైన స్నేహితుడుగా వుండేవాడు. ఆయన రోగనిర్ణయం మానసిక సమస్యలను అనుసరించి వుండేది. ముఖ్యంగా ఆయన రోగ నిర్ణయమంతా రోగి మానసిక పరిస్థితులను అనుసరించి వుండేది. ఆయన పేదలపాలిటి పెన్నిధి. వైద్యంలో ఉత్తమ సాంప్రదాయాలను నెలకొల్పిన ప్రజా వైద్యుడు. ఆ వృత్తిని వైద్యాన్ని గురించి ఎన్ని పేజీలైనా వ్రాయవచ్చును. ఆయన వైద్యాన్ని దేశభక్తికి, ప్రజాసేవకు వినియోగించాడు. డాక్టర్లు అది ఒక వృత్తిగా స్వీకరిస్తే చాలామంది నటులు కూడా అదొక ప్రొఫెషన్‌గా వ్యవహరిస్తారు. కాని రాజారావుగారు ఈ రెంటినీ సద్వినియోగం చేశారు. అందుకు నిదర్శనం: ఆయన కుటుంబం నిరాధారంగా నిలబడడమే, ఆయన నిస్వార్థతకు అదే నిదర్శనం.

రాజా ప్రొడక్షన్

ఆయన రాజాప్రొడక్షన్సు స్థాపించి పుట్టిల్లు చిత్రాన్ని నిర్మించారు. ఎంతో ఆశతో ఈ నిర్మాణాన్ని సాగించారు. అనేకమంది మిత్రులు ఈ కార్యక్రమంలో ఆయనకు అండగా నిలిచారు. కాని చిత్రం విజయవంతం కాలేదు. చిత్రం చివరిదశలో డబ్బులేక అవసరపడే సమయంలో ఉన్న డబ్బుతో పొట్టి శ్రీరాములుగారి అంతిమ యాత్రను డాక్యుమెంటరీగా చిత్రీకరించి ఆంధ్ర దేశమంతటా ప్రదర్శింపచేసిన అనేక దేశభక్తుడు. పుట్టిల్లు చిత్రం విజయవంతం కాకపోయినా, అందులో ఈనాడు పేరు ప్రఖ్యాతులు సంపాదించిన వారికి అదే మొదటి చిత్రం. సంగీత దర్శకులు, మోహనదాసు - చలపతిరావుగార్లకు అదే తొలిచిత్రం. ప్రసిద్ధ నటీమణులు కుమారి జమున - జీవితలకు అదే ప్రథమ చిత్రం. డాన్సు డైరక్టరు, వేణుగోపాల్ కూ, పబ్లిసిటీ ఆర్టిస్టు కేతాకు, ఆచిత్రంలోనే ప్రథమ అవకాశం; నాజరు, రామకోటి, లక్ష్మీనరసమ్మ బుర్రకథ బృందం బుర్రకథతో తెరకెక్కింది ఈ చిత్రంలోనే. ఈవిధంగా ఆయన కొన్ని అద్భుతమైన పనులు చేశాడు. ఎంతోమందిని మేకప్ కుమార్ ను రూపశిల్పిగా తీర్చిదిద్ది పైకి తీసుకు వచ్చారు. ప్రసిద్ధమానో [illegible] వాస్తవ్యను, వేణు హాఫ్ ను [illegible] నిలబెట్టాడు. ప్రసిద్ధ నర్తకుడైన కోరాడకు [illegible]గా నిలిచి, ప్రోత్సాహాన్నిచ్చి ముందుకు నడిపించింది రాజారావుగారే.

ఆయన నిర్వహించిన సంస్థలు

ఆయన ఇండియన్ పీపుల్సు థియేటర్ కేంద్రసంఘానికి కార్యవర్గసభ్యులు; ఆంధ్ర ప్రజానాట్యమండలి [illegible]; దక్షిణ భారతదేశాని పీపుల్సు థియేటరు ఆర్గనైజరు; రాజాప్రొడక్షన్సు, నాట్యభారతి ప్రొడక్షన్సు నిర్మాత; [illegible] రాజమండ్రి [illegible] కళాసమితి నిర్మాత; పుట్టిల్లు నిర్మాణసమయంలో అభ్యుదయ కళాసమితిని స్థాపించి, ప్రతివారము కళలపై శాస్త్రీయ విషయాలను ఉపన్యాసాలు ఇప్పించేవారు. మద్రాసులో స్త్రీల ప్రజానాట్యమండలిని స్థాపించా. రాజమండ్రిలో థియేటర్సు ఫెడరేషన్ సంస్థను స్థాపించి, నాటకరంగ ప్రయోగ శిక్షణాలయాన్ని నడిపారు. కొంతకాలం ఆల్ ఇండియా డాక్టర్ల సంఘ కార్యనిర్వాహకుడుగా వున్నారు, రాయలసీమ విశాఖపట్టణం, బెంగాల్‌లో కరువు వచ్చినప్పుడు కరువు బాధితులైన రోగ పీడితుల వైద్యసేవ చేయడానికి డాక్టరు రామచంద్రారెడ్డి, డాక్టరు రామదాసు మొదలైన వారితో డాక్టర్ల సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఇండియన్ మెడికల్ కో-ఆపరేటివ్ డ్రగ్సుస్టోర్సు స్థాపకులలో ఒకరు. ఆ సంస్థకు అనేక సంవత్సరాలు డైరక్టరుగావుండి పనిచేశారు. 1948 నిర్బంధ కాలంలో దేశభక్తులైన అనేకమంది అజ్ఞాతయోధులకు అమూల్యమైన సేవ చేశారు. (మరణించే నాటికి మద్రాసులో [illegible] ఆర్ట్స్ అకాడమీని స్థాపించారు. ఆయన స్వంతక్లినిక్‌ను నాగార్జున నగర్‌లో ఏర్పాటుచేసి దానికి నాగార్జున క్లినిక్ అని పేరుపెట్టారు.

ఆయన పర్యవేక్షణలో ప్రఖ్యాతి వహించిన నాటకాలు ప్రాయశ్చిత్తం, పరివర్తన, మాభూమి, ఈనాడు, భయం, గుడ్డిదీపం, అల్లూరి సీతారామరాజు, [illegible], [illegible] మొదలైనవి.

ఆయన ఆశయాలు

కళ ప్రజలకు ఉపయోగపడాలనీ, ప్రజా సమస్యలను ప్రతిబింబించని కళ నిరర్థకమన్నాడాయన.

నాటక ప్రదర్శనాలు ధనార్జనకు కాక, ప్రజా ప్రబోధానికి ఉపయోగించాలన్నాడు.

ప్రతిపట్టణంలోనూ విశాలమైన ఆదర్శ బహిరంగ నాటకరంగస్థలాలు నిర్మించాలన్నాడు.

నటనకు సంబంధించినంతవరకూ ప్రత్యేకంగా ఏ నటుని అనుసరించక, ఎవరి కున్న పరిజ్ఞానంతో వారిని ఆలోచింప చేశాడు.

నాటకాలలో స్త్రీలే స్త్రీ పాత్రలు ధరించాలని ఎలుగెత్తాడు.

నటీనటులు, నటనా శిక్షణాలయం నడపాలనేది ఆయన కడపటికోర్కె.

ఆయన రచయిత. నాటికలను, నాటకాలను, కొన్ని ప్రబోధగేయాలను, చిన్న కథలను రచించాడు. అనేక పత్రికలకు నాటక ప్రయోగం మీద వ్యాసాలు వ్రాశాడు. అనేక సంస్థల సభాసాలనందు ఉన్నాడు. అనేక గోష్ఠులలో కళల మీద ఉపన్యాసాలిచ్చాడు. అనేక పరిషత్తుల నాటక పోటీలలో ఉత్తమన్యాయనిర్ణేతగా వ్యవహరించాడు.

రాజారావు దయార్ద్ర హృదయుడు. మందస్మిత వదనంతో ఎప్పుడూ చిరునవ్వులు కురిపిస్తూ వుండేవాడు. పేరు ప్రతిష్టలకు ప్రాకులాడని నిరాడంబర జీవి. అకుంఠిత దేశభక్తుడు నిజమైన నిస్వార్థ ప్రజాసేవకుడు. అట్టడుగున శిథిలమై చిక్కిపోయిన తెలుగు జాతి సంస్కృతిని వెలుగులోకి తేవాలని తహతహలాడిన సహృదయ కళాకారుడు. జీవితాంతం నాటకకళకు తన జీవితాన్ని అంకితం చేసిన నిస్వార్థ కళాప్రపూర్ణుడు కళాతపస్వి. ఆంధ్ర నాటక కళా చరిత్రలో నాటక కళోద్ధరణలో, సమాజాల నిర్మాణంలో ఆయన కళోద్ధారక నిర్మాత. నాటక చరిత్రలో చిరస్మరణీయమైనది ఆయన జీవితం.

నాటకరంగంలో పరిచయమున్న ప్రతి కళాకారుణ్ణీ ఆయన మరణవార్త [illegible].

నిరంతర కృషి, పట్టుదల ఆయన నుంచి మనం నేర్చుకోవాలి. వారిలో ఒక నక్షత్రం రాలిపోయింది.

ఆంధ్ర నాటకరంగంలో ఒక ఉజ్వల నటుడు అస్తమించాడు.

ప్రాచ్య పాశ్చాత్య నాటకరంగం ఒక ఉత్తమ నటుణ్ణి - ఉత్తమ దర్శకుణ్ణి - ఉత్తమ నిర్మాతనూ, ఉత్తమ స్నేహితుణ్ణి కోల్పోయింది. ఆంధ్ర నాటకరంగ చరిత్రలో రాజారావు కళాసేవ సువర్ణాక్షరాలతో లిఖింపబడుతుంది.

ప్రజల నటుడికి ప్రజల వైద్యుడికి ఇవే నా జోహారులు.

సోవియట్ సహాయం

(8వ పేజీ తరువాయి)

ప్రభుత్వం మూడు వందల మంది శాస్త్రజ్ఞులనూ, ఇంజనీర్లనూ, సాంకేతిక నిపుణులనూ పంపింది.

చైనాలో సోవియట్ నిపుణుల కృషి ప్రత్యేక ప్రాముఖ్యం కలదనీ, ముఖ్యంగా సోవియట్ నిపుణులు చైనా మిత్రులకు తమ అనుభవాన్ని అందచేశారనీ, ప్రధాని చౌ-ఎన్-లై అనేక సార్లు నాతో అన్నారు.

హోయంగ్ హోనుపై, శాన్ మెన్ సియూ లియూ, కియాన్ సియూ, చన్ టుంగ్ సియూ వంటి పెద్ద జలవిద్యుత్కేంద్రాలూ, అనేక యితర విద్యుత్కేంద్రాలూ సోవియట్ సహాయంతో నిర్మింపబడ్డాయి. వాటిల్లో చాల భాగం మూడు లక్షల కిలోవాట్ల శక్తిగలవి. సోవియట్ నిపుణులు నమూనాలను తయారు చేశారు. వాటిని నిర్మించుటకు తోడ్పడ్డారు, జల విద్యుత్ యంత్ర పరికరాలను బిగించడానికి తోడ్పడ్డారు; ఆ విద్యుత్కేంద్రాన్ని నడపడంలో తోడ్పడ్డారు. ఆ సమయంలో చైనా కార్మికులు అనుభవాన్ని పొందారు. అదేవిధంగా పెకింగ్, షాంగ్ హై, ఇంకా యితర పట్టణాలలోనూ సోవియట్ సహాయంతో నిర్మించిన విద్యుత్కేంద్రాలు ముఖ్యమైనవి. మొత్తం 80 జల, విద్యుత్కేంద్రాలను నిర్మించారు దేశంలో సాగుభూమి రక్షింపబడుతోంది. 6 కోట్ల 10 లక్షల హెక్టార్ల భూమి సాగుకు తయారైంది.

ఈ ఆర్థికాభివృద్ధికి చైనా కార్మికులతో పాటు మేమూ సంతోషించాం. మేము మొదటి చైనా కార్లనూ, ట్రాక్టర్లనూ, విమానాలనూ, టర్బైన్లనూ చూశాం.

ఈ నిర్మాణాలు పూర్తియైన సందర్భంగా అనేక సభలు జరిగాయి. చైనా ఆర్థికాభివృద్ధికి సోవియట్ సహాయము ప్రాముఖ్యతను గురించి ఆనాడు వారు [illegible] పూర్తిగా ఆ సభల్లో చెప్పేవారు. దాన్నంతటినీ ఈనాడు వారు విస్మరించ [illegible] మాస్కో ఎవరికి [illegible] ఆశ్చర్యం వేస్తుంది.

1959 చివర అర్ధభాగంలో, సోవియట్ నిపుణులూ, సలహాదారుల పట్ల చైనా నాయకుల వైఖరిలో మార్పు వచ్చింది. అనేక సమయంలో సోవియట్ నిపుణులందరి పట్లా అమిత్ర భావం వ్యక్తమైంది. ఇది పైనుండి వచ్చిన ఒక తిరిగి ఫలితమేననేది స్పష్టం. అయినప్పటికీ సోవియట్ నిపుణులపట్ల చైనా ప్రజలు అత్యున్నత గౌరవాన్ని చూపారు. ఈ ప్రజల వైఖరి ఇప్పటికీ మారలేదనుకుంటాను.

◆ ◆ ◆ ◆

[illegible] మంది సోవియట్ భూగర్భ శాస్త్రజ్ఞులూ, భూమి సర్వే చేసే శాస్త్రజ్ఞులలో చైనాలో పనిచేసిన వారిలో ఒకరైన తన అనుభవాలను చెబుతూ, సోవియట్ సహాయం లేకుండా చైనా శిథిలాలనుండి బయటపడి ఆర్థికాభివృద్ధిని సాధించడం కష్టమై ఉండేదని చైనా కార్మికులు ఎప్పుడూ అంటూండేవారన్నారు. సోవియట్ శాస్త్రజ్ఞులు ఎన్నో అవస్థలుపడి ఎంతో [illegible] భూమి సర్వే కార్యక్రమంలో పాల్గొనవలసి వచ్చేది. సోవియట్ సహాయాన్ని ప్రశంసిస్తూ చైనా ప్రముఖ శాస్త్రజ్ఞుల వద్దనుంచి తమకు లేఖలు వచ్చాయనీ, ప్రధాని చౌ-ఎన్-లై తనకు గౌరవపత్రం ఇచ్చారనీ చెప్పారు. చైనా ప్రభుత్వం సోవియట్ - చైనామైత్రి చిహ్నంగా ఒక పతకాన్ని రూపొందించి, వందలాది పారిశ్రామిక సంస్థలవద్ద పనిచేసిన వేలాది సోవియట్ నిపుణులకు బహూకరించింది. సోవియట్ యూనియన్ చేసిన ప్రతి మంచిపనిని తుడిచివేసేందుకు చైనా నాయకులు ప్రయత్నించినా దాన్ని [illegible] చేసుకోలేకపోతున్నారు, అన్నారు.

సోవియట్ యూనియన్ చైనాకు ఎప్పుడూ అత్యంత అమూల్యమైన, కొన్ని సందర్భాలలో అపురూప పరికరాలను ఇచ్చింది. సోవియట్ యూనియన్‌లో రూపొందించిన రెండు [illegible] ఆర బెట్టె యంత్రం నమూనా ఒకటుంది. దానిని కూడా సోవియట్ యూనియన్ చైనాకు ఇచ్చింది. సోవియట్ యూనియన్‌లో ఉన్న వాటికన్నా శక్తివంతమైన [illegible] ఫ్యాక్టరి సోవియట్ సహాయంతో నిర్మింపబడింది.

రాగి గనులలో సోవియట్ నిపుణులు సాగించిన కృషి చైనా మిత్రులెంతగానో ప్రశంసించారు, ఈ కృషిని ఒక చిత్రంగా రూపొందించారు. అనేకమంది చైనా నిపుణులు శిక్షణ పొందారు.

సోవియట్ ఇంజనీరు గన్నాడీబోర్తును పెకింగ్ హోటల్లో కార్మికులు మరిచిపోలేరు. అదే విధంగా, ఇంజనీరు సోనిన్ కృషిని వారు మరచిపోలేరు. వుహాన్ వంతెన నిర్మాణంలో ఇంజనీరు సిలిన్ అద్భుత సహాయం అందించారు. ఈ సహాయం చేసినందులకు తామేమీ విచారపడడం లేదన్నారు.

(—మాస్కో న్యూస్ పత్రిక నుండి)

ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి.బి. గుప్త నేను యిప్పుడు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, శ్రీ కామరాజ్ గారిని కలుసుకొని, తన తరువాత రాబోయే ముఖ్య మంత్రి ఎన్నిక విషయం చర్చించినట్లు తెలుస్తోంది. శ్రీ గుప్త ఈ రోజే లక్నో నుండి యిక్కడకు వచ్చారు సెప్టెంబరు 16 వ తేదీ తిరిగి లక్నోకు చేరుకొంటారు.

ప్రపంచ పార్లమెంటరీ మహాసభ

మాస్కో ఒప్పందాన్ని ఎజెండాలో చేర్చడానికి నిర్ణయం

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 12

మాస్కోలో మూడు అగ్రరాజ్యాల మధ్య జరిగిన అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడికను ప్రపంచ పార్లమెంటరీ మహాసభ చర్చనీయాంశాలలో చేర్చవలసిందిగా యూనియన్ పరిపాలక వర్గ సమావేశంలో పోలెండ్ ప్రతినిధి చేసిన ప్రతిపాదనను భారత ప్రతినిధి శ్రీ గోవిందమీనన్ బలపరిచారు. 42 దేశాలు పాల్గొన్న ప్రపంచ పార్లమెంటరీ మహాసభ నేడిక్కడ ప్రారంభమయింది పరిపాలక వర్గ కమిటీలో శ్రీ గోవిందమీనన్ మాట్లాడుతూ ఇంతి గొప్ప ప్రాధాన్యతగల విషయాన్ని గుర్తించకపోతే మనం అవాస్తవిక ప్రపంచంలో నివసించిన ట్లేనని అన్నారు.

పోలెండ్ ప్రతిపాదన [illegible] సమావేశం వారు అంగీకరిం[illegible]

బడా పత్రికల్లో అడ్వర్టయిజ్‌మెంట్లు

హెచ్చుస్థలం వినియోగం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

కొన్ని బడా వార్తా పత్రికల్లో వార్తలకు ఉపయోగించుచున్న స్థలం కంటే అడ్వర్టయిజ్‌మెంట్లకు వినియోగించుచున్న స్థలమే హెచ్చుగా వుంటున్నదని ఇటీవల భారతదేశ వార్తాపత్రికల రిజిస్ట్రారు ప్రకటించిన నివేదికనుబట్టి తెలుస్తోంది.

బొంబాయి నుండి వెలువడే "టైమ్స్ ఆఫ్ ఇండియా" పత్రికలో 57 శాతం స్థలం అడ్వర్టయిజ్‌మెంటుకు ఉపయోగిస్తున్నారు. కలకత్తా నుండి వెలువడే "స్టేట్స్‌మన్" పత్రిక 55 శాతం స్థలాన్ని, మద్రాసు నుండి వెలువడే "హిందూ" పత్రిక 50 శాతం స్థలాన్ని అడ్వర్టయిజ్‌మెంట్లకే వినియోగిస్తున్నాయి.

మద్రాసునుండి వెలువడే కమ్యూనిస్టు దినపత్రిక "జనశక్తి" తన స్థలంలో 68 శాతాన్ని వార్తల ప్రచురణకోసమే ఉపయోగించుచున్నది

డాక్టర్ రాజారావు స్మృతికి సంతాప సభలు

విజయవాడ, సెప్టెంబరు 18

డాక్టర్ రాజారావు మృతి పట్ల సంతాపం తెలియచేస్తూ ఈ క్రిందిసంస్థలు, వ్యక్తులు తీర్మానాలు ప్రకటనలుచేశారు.

పెదన పోలవరపు పేట ప్రజానాట్యమండలి, విజయవాడ [illegible] కళామందిర్, కొల్లూరు శ్రీ ప్రకృతి నాట్యమండలి, పెదన [illegible] రెక్రియేషను, తెనాలి మోడరన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రామా 9 వ తేదీన జరిగినసభ, విజయవాడ వాణీ ఆర్టు థియేటర్సు, తెనాలి కళాకారులు, కళాభిమానుల సమావేశం. శ్రీ వరదా బ్రహ్మానందం (రాజమండ్రి).

నాటకకళాపరిషదధ్యక్షుని సంతాపం

హైదరాబాద్, సెప్టెంబర్ 11

డాక్టర్ జి రాజారావు మరణానికి సంతాపాన్ని ప్రకటించుచూ ఆంధ్ర నాటక కళా పరిషత్తు అధ్యక్షులు శ్రీ బి. రామకృష్ణరాజు నేడు ప్రకటన చేశారు.

రాజారావుగారి గౌరవార్థం ఇక్కడి నాట్య విద్యాలయం 11 వ తేదీన మూసి వేశారు.

భిలాయ్‌లో మరొక కొత్తరికార్డు

కలకత్తా, సెప్టెంబరు 18

భిలాయ్ ఉక్కు కర్మాగారపు బ్లాస్ట్ ఫర్నేసులో సెప్టెంబరు 12 వ తేదీన 4,390 టన్నుల హాట్ మెటల్ ను ఉత్పత్తిచేసి క్రొత్తరికార్డును ఏర్పర్చినట్లు హిందూస్తాన్ స్టీల్ అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

ఈ నెల ప్రారంభమునుండి యిక్కడి ఉత్పత్తి సగటున రోజు ఒకటికి 3 996 టన్నులనీ (కర్మాగారపు ఉత్పాదకశక్తి 131 శాతం) అధికారప్రకటనలో తెలియజేశారు.

[illegible] కొత్త థర్మల్ స్టేషను [illegible] బడుతుందని తెలుస్తోంది.

మల్టి కాంప్లెక్స్

ఆయుర్వేద ఇంజక్షన్

నరముల బలహీనతకు, అనేకరకములైన విటమినుల లోపమువలన కలుగు బాధలకు రామబాణము. 10 మి. లి. వయలు రు. 3-50 పోస్టేజి రు. 1-20

ఇండియన్ మెడిసన్ హౌస్.

విజయవాడ 2

బారాబతిరాఫిల్ - కటక్

(ఒరిస్సా ప్రభుత్వముచే అనుమతించబడినది)

క్లోజింగు తేదీ 18-9-63

టిక్కెట్టు రూ. 1-00

డ్రా తేదీ 20-10-63

18 టిక్కెట్లుగల ఒకఫారం రు 12/- . 4 ఫారములు (72 టిక్కెట్లు) రు. 40/-

ఫస్టు ప్రయిజు రు. 1,10,000 లు

రెండు సెకండు ప్రయిజులు ఒక్కొక్కరికి రూ. 27,500

రెండు థర్డు ప్రయిజులు ఒక్కొక్కరికి రూ. 13,750

రెండు ఫోర్తు ప్రయిజులు ఒక్కొక్కరికి రూ. 5,500

మొత్తం 1001 గ్యారంటీ ప్రయిజులు గలవు.

"డ్రా"లో గెలుపబడిన టిక్కెట్లన్నియు ప్రయిజు లిస్టులో ప్రకటించబడును.

10-2-63 న జరిగిన "డ్రా"లో సెకండు ప్రయిజు రూ 25,000 లు గెలుపొందిన శ్రీమతి నంబూరి అచ్చియ్యమ్మగారు విశాఖపట్నం

ప్రక్కన వున్నవారు ఆమె భర్త శ్రీ యన్. రామమూర్తిగారు

P. C. No: 649 వారలను చీఫ్ డిస్ట్రిబ్యూటర్ శ్రీ పూళ్ల వెంకటేశ్వరరావుగారు సన్మానించుచున్నారు.

కలెక్టర్లకు డిస్ట్రిబ్యూటర్లకు ఆకర్షణీయమైన షరతులు గలవు.

వివరములకు మీ సమీపమునవున్న డిస్ట్రిబ్యూటర్లనుగాని, లేదా ఈ దిగువ వారినిగాని సంప్రదించుడు.

పూళ్ల వెంకటేశ్వర్రావు
చీఫ్ డిస్ట్రిబ్యూటర్,
ప్రొప్రైటర్: దయాల్ అండ్ కో.,
పవర్‌పేట, ఏలూరు, ప॥గో॥జిల్లా.

బి. సి. మహంతి,
గౌరవ కార్యదర్శి,
బారాబతి రాఫిల్ కమిటీ,
బారాబతి స్టేడియం
కటక్ - 5. (ఒరిస్సా).

త్వరలో!
గోకుల్ ప్రొడక్షన్స్
శ్రీ తిరుపతమ్మ కథ
దర్శకత్వం: బి.యస్.నారాయణ నిర్మాత: దోనేపూడి కృష్ణమూర్తి
డిస్ట్రిబ్యూటర్స్ - ఆంధ్ర: శ్రీకృష్ణా పిక్చర్స్ సీడెడ్, నైజాం: పూర్ణా పిక్చర్స్
REVATHI



ఆరోగ్యాభివృద్ధికై తీసుకోవలసిన తక్షణ కర్తవ్యము

ప్రతిరోజు మీరు అలసిపోవటం...[illegible] తగినంత శక్తి పొందలేక పోవటం లేక జబ్బులతో బాధపడటం...లేక ఒకవేళ ఆహారంమీద ఇష్టంలేక పోవటం లేక మీరు తీసుకున్న ఆహారాన్ని సక్రమంగా జీర్ణంచేసుకోలేక పోవటం

ఈపరిస్థితులలో మీరుగనుక రెండు చెంచాల మృతసంజీవనితో నాలుగు చెంచాల మహాద్రాక్షారిష్ట (8 సంవత్సరాల నాటిది) కలిపి సేవించిన యెడల మీ ఆరోగ్యం అతిత్వరితంగా అభివృద్ధి చెందును.

సాధనా ఔషధాలయ ఢక్కా
36 సాధనా ఔషధాలయ రోడ్
సాధనానగర్, కలకత్తా - 48

అధ్యక్ష డా॥ యోగేశ్ చంద్రఘోష్
ఎమ్. ఎ. ఆయుర్వేదశాస్త్రి,
ఎఫ్. సి. యస్ (లండన్)
ఎమ్. సి. యస్ (అమెరికా) భాగల్పూర్ కాలేజీ మాజీ రసాయన శాస్త్రజ్ఞులు.

మృత సంజీవని
మహా ద్రాక్షారిష్ట
(8 సంవత్సరముల నాటిది)

కలకత్తా కేంద్రము : డా॥ నరేశ్ చంద్రఘోష్ ఎం. బి. బి. యస్.(కాలిఫోర్నియా) ఆయుర్వేదాచార్య

సంపాదకవర్గం : కాట్రగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షుడు), ఏటుకూరు బలరామమూర్తి, తుమ్మల వెంకటరామయ్య. విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్, కాట్రగడ్డ రాజగోపాలరావు. స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు. విజయవాడ-4.